సమయం గత వారం నేటి సంచిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

16-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 257, పేజీలు : 10+4 వెల : 6.50

అఫ్ఘాన్‌లో మూడోసారి భూకంపం 5లో

మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్‌కు 35 సీట్లు ఖాయం

# రాష్ట్రంలో 3 ఐటి సిటీలు

## ● విశాఖ, తిరుపతి, బెంగళూరుకు సమీపంలో ఏర్పాటు ● విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ వర్సిటీ ● కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ పార్కుపై దృష్టి: సిఎం జగన్



**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విశాఖపట్టణం, తిరుపతి, బెంగుళూరుకు సమీపంలో ఉండే ప్రాంతంలోను మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం సత్వర చర్యలను ఏర్పాటు చేసింది. ఐటీరంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే లక్ష్యంతో ఈ కాన్సెప్ట్ సిటీల కార్యచరణ చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఈ అంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి అధికార యంత్రాంగంతో కోఆర్డినేషన్ చేస్తున్నారు. ప్రభుత్వ ప్రతిపాదనలను అనుసరించి విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తారు. ఐటి కాన్సెప్ట్ సిటీల వీటి నిర్మాణం యూనిక్‌గా ఉండాలన్నది సిఎం జగన్ ఆకాంక్ష, ఇదే సందర్భంలో ఐటి రంగ అభివృద్ధిలో భాగంగానే మరో మూడేళ్లల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ, కొత్తగా వస్తున్న ఐటీ, ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించేదిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణతో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు. దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్కు ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు, సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్‌తీసుకుని వెళ్లేవిధంగా ఆలోచన చేసి ముందుకు సాగాలన్నారు. గ్రామ పంచాయతీవరకు ఆన్‌లిమిటెడ్ నెట్‌వర్కును తీసుకుని వెళ్లాలన్నారు. వినియోగదారుడు ఏ సామర్థ్యం కనెక్షన్ ఇవ్వాలని అడిగినా అందివ్వాల న్నారు. పంచాయతీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై నిర్దిష్టమైన కార్యచరణను సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో నెట్‌వర్కు పాయింట్ వద్ద ఇంటర్నెట్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు. దీనివల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రం హోమ్ చేయాటానికి అవకాశం ఉంటుందన్నారు. మానవ జీవనవిధానాల్లో ఇప్పుడు ≫2



అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ, యుపి మంత్రి నందగోపాల్ తదితరులు

## శాంతి, సౌభ్రాతృత్వం, రాజనీతిజ్ఞతల కలబోత అగ్రసేన్ మహారాజ్

### గొప్ప పాలనాదక్షుడాయన: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ప్రధాని మోడీ నేతృత్వంలో గొప్ప ఆర్థికశక్తిగా భారత్ : యుపి మంత్రి నందగోపాల్**

**సామాజిక, ఆర్థికాభివృద్ధిలో వైశ్ సమాజానిదే కీలకపాత్ర: డా. గిరీష్ కుమార్ సంఘీ**

**ఘనంగా అగ్రసేన్ మహారాజ్ 5147వ జయంతి వేడుకలు**

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** శాంతి, సౌభ్రాతృత్వంతో సమాజంలోని అన్ని వర్గాల సంతులిత అభివృద్ధే ధ్యేయంగా అగ్రసేన్ మహారాజ్ రాజనీతిజ్ఞతతో పరిపాలన చేశాడని కేంద్ర పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అగ్రసేన్ మహారాజ్ త్యాగనిరతి, సహృదయతకు మారు పేరుగా నిలిచారనీ, సంపద సృష్టికి మానవ వనరులను సిద్ధం చేసిన గొప్ప పాలనాదక్షుడు అగ్రసేన్ మహారాజ్ శ్లాఘించారు. ఆదివారం బంజారాహిల్స్ లోని అగ్రసేన్ మహారాజ్ విగ్రహం వద్ద అఖిల ≫2

## జనసేనతో సమన్వయానికి టిడిపి కమిటీ

**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతవార్త:** జనసేనతో సమన్వయం కోసం తెలుగు దేశం పార్టీ ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది, కమిటీ సభ్యులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయు, సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య ఉన్నారు. టిడిపి-జనసేన కార్యక్రమాలను ఈ కమిటీ సమన్వయం చేయనుంది వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని రెండు పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసేందుకు జెఎస్పీ నాదెండ్ల మనోహర్‌తో ఏర్పాటు చేసుకుని ఉండేందు పవన్ చర్యలు చేపట్టారు. టిడిపి అంతర్గత నిర్మాణాన్ని బట్టి తమ అలెన్‌యన్స్ ఉంటుందని మనోహర్ తెలిపారు. టిడిపి వర్గాల సమాచారాన్ని జనసేనకు ఉభయ గోదావరి జిల్లాల ప్రస్తావన లేకుండా రాజమండ్రిలో కీలక నిర్ణయ తీసుకుంది.

# దసరా ఉత్సవాలు ఆరంభం

## కనకదుర్గమ్మ సేవలో గవర్నర్ దంపతులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15, ప్రభాత'వార్త' :** ఈ ఏడాది దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలా త్రిపుర సుందరిగా అభయ ప్రధానం చేస్తున్న దుర్గమ్మను వేలాదిగా భక్తజనం ఆదివారం మొదటిరోజున దర్శించుకున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి లోటు రాకుండా సులభంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు. అలాగే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు సేవలందించాలని రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు ఆదేశించారు. కనకదుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కె ఎస్ రామారావు, పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**దుర్గమ్మ సేవలో గవర్నర్ దంపతులు :**

దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా పి సంపత్‌కుమార్, ఆలయ ఇఒ, చైర్మన్‌లు గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌దంపతులకు దుర్గమ్మదర్శన ఏర్పాట్లు చేసి, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా దుర్గమ్మను సోమవారం రాష్ట్ర మంత్రులు ఆర్‌కె రోజా, పినిపే విశ్వరూప్, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, నగరసిపి క్రాంతిరాణాటాటా దర్శించుకున్నారు.



దర్శనానంతరం వెలుపలికి వస్తున్న గవర్నర్ దంపతులు

## చంద్రబాబుకు ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వానిదే: పవన్



**విజయవాడ, అక్టోబరు15, ప్రభాతవార్త ప్రతినిధి:** విపక్షాలను అపహాస్యం చేసే నీచమైన రాజకీయాన్ని అధికార పార్టీ నాయకులు మానుకోవాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. విపక్షనేత చంద్రబాబు ఆరోగ్యవిషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ వైఖరి చాలా అమానుషమన్నారు, ఆయన పట్ల జైలులో ఎంతో అవమానవీయంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆయన ఆరోగ్య సమస్యలపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. జనసేన రాష్ట్ర కార్యాలయం ద్వారా విడుదల చేసిన ప్రకటనల్లో అధికార పార్టీ నాయకులు, గౌరవనీయ మంత్రుల స్థానంలో ఉన్నవారు, ≫2

## చంద్రబాబు జైలు గదిలో ఎసి

### ఎసిబి కోర్టు ఆదేశం

**విజయవాడ, అక్టోబరు15, ప్రభాతవార్తప్రతినిధి :** స్కిల్‌స్కామ్‌లో నేరారోపణపై చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నగదికి ఎసి ఏర్పాటు చేయాలని విజయవాడ ఎసిబి కోర్టు ఆదేశించింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌ఖైదీగా చంద్రబాబు ఉంటున్నారు. తగిన గాలి లేనందున, అధిక ఉష్ణోగ్రత వలన ఆయనకుచ చర్మవ్యాదులు వచ్చాయని చంద్రబాబు కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యంపై జైలు అధికారులు, వైద్యుల బృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఆయన ఆరోగ్యపరిస్థితి బాగుందని స్పష్టం చేసారు. అయితే తగిన గాలి అందనందున శరీరంపై ర్యాష్ ఉందన్నారు. చంద్రబాబు రెగ్యులర్‌గా వాడుతున్న మందులు కాక, ఆయన వైద్యులతో సంప్రదించిన మీదటనే మరికొన్ని మందులు అందించామని స్పష్టం చేసారు. జైలు అధికారులు వైద్యుల సూచనను ఎసిబి కోర్టుకు వివరిస్తామని, న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసారు. దీనిపై జైలు అధికారులు, వైద్యులతో ఎసిబి కోర్టు న్యాయమూర్తి చర్చించి, ఆయన గదికి ఎసి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో మీకేమన్నా అభ్యంతరమా అని ఆమె సిఐడి న్యాయవాదిని అడిగారు. న్యాయమూర్తి నిర్ణయాన్ని గౌరవిస్తామని ఆయన స్పష్టం చేసారు. చంద్రబాబుకు ఆరోగ్యపరంగా సదుపాయాలు కల్పించినా కోర్టు తెలియపర్చాలని ఆదేశించారు.



రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్న దృశ్యం

## చేతులకు తాళ్లు కట్టుకుని నారా భువనేశ్వరి నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబరు 15, ప్రభాతవార్త :** టిడిపిఅధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం రాత్రి 7గంటల నుండి 7.05 గంటల వరకు టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లోని క్యాంప్ కార్యాలయం వద్ద నారా భువనేశ్వరి మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. భువనేశ్వరి తన చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. బాబుతో నేను, న్యాయానికి సంకెళ్లు అంటూ మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధర్మం నశించాలి, అన్యాయం నశించాలి అని నినాదాలు చేశారు.

ఈ నిరసనలో మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అధిక సంఖ్యలో మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'చేయి' కలిపిన మండవ!

## ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించిన టిపిసిసి చీఫ్ రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు15:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన నేతలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మండవ వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌లోకి వేళ్లేందుకు సన్నద్ధమయ్యారు. ఈ ఇద్దరూ టిడిపి హయాంలో చక్రం తిప్పిన నేతలే.. ప్రత్యేక రాష్ట్రం రావడం. ఆ తర్వాత తెలంగాణలో టిడిపి హయాంలో చక్రంతిప్పిన నేతలే. ప్రత్యేక రాష్ట్రం రావడం.. ఆ తర్వాత తెలంగాణలో టిడిపి బలగం తగ్గడంతో రేవూరి... బిజెపి తీర్థం పుచ్చుకోగా... మండవకు ఇంటికెళ్లి మరీ కెసిఆర్ గులాబీ కండువా కప్పారు. పార్టీలు అయితే మారారుకానీ.. ఏళ్లు గడుస్తున్నా ఈ ఇద్దరికీ ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదనే ఆరోపణలు మాత్రం అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో అయినా తమను గుర్తించి టిక్కెట్లు ఇవ్వడం లేకుంటే కనీస ప్రాధాన్యత అయినా పార్టీ పెద్దలు ఇస్తారని భావించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో బిజెపి నుంచి బయటకు రావాలని రేవూరి... బిఆర్‌ఎస్ నుంచి బయటకు రావాలని మండవ భావించారని సమాచారం. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే ఒకప్పుడు కలిసి పనిచేసిన తన మిత్రులతో టిపిసిసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టచ్‌లోకి వెళ్లారు. మండవ వెంకటేశ్వరరావు నివాసానికి టిపిసిసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లారు. ఆయనతో పాటు ఖమ్మం జిల్లా కీలకనేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి వెళ్లారు. అదీగాక తుమ్మలకు మండవకు దగ్గరి బంధువు కూడా. మండవను కూడా తుమ్మల కాంగ్రెస్‌లో చేరమని తాజాగా మంతనాలు జరిపారని సమాచారం. అందుకే రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. మండవ వస్తే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ మరింత బలపడుతోందని, ఎన్నికల నేపథ్యంలో మరింత కలిసొస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మండవకు అధిష్ఠానం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కండువా కప్పుకోక మునుపే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని... కాంగ్రెస్ అభ్యర్థిగా హైకమాండ్ ఖరారు చేసిందని తెలుస్తోంది. అక్టోబర్ 18న ములుగులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సభ నిర్వహించ బోతున్నారు. ఈ సభా వేదికగా రేవూరి, మండవ కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నారని తెలుస్తోంది.



## బిసి బిల్లుకోసం భారీ బహిరంగ సభ: ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు15 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ మొదటి వారంలో సికింద్రాబాద్ పేరెడ్‌గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలను మోసం చేస్తున్నాయని పార్లమెంట్‌లో బిల్లు పెడితేనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన బిసి సంక్షేమ సంఘం అనుబంద సంఘాల రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి బిల్లు సాధించడమే ఏకైక లక్ష్యం అన్నారు. భారీ బహిరంగ సభకు సీఎంలు స్టాలిన్, నితిష్‌కుమార్, వైఎస్ జగన్, సిద్దిరామయ్యలను ఆహ్వానించినట్లు చెప్పారు. బిసి బిల్లు పెట్టకపోతే మోది ప్రభుత్వంపై బిసిల తిరుగుబాటు తప్పదన్నారు. మహిళా బిల్లులో సబ్‌కోటా విదించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఈ రెండు బిల్లులకు పూర్తి మద్దతు తెలుపాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని బీఆర్‌ఎస్ పార్టీ కూడ పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డా. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి అగ్రకులాల పార్టీగా మారిందని, బండిసంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షపదవిలో కూర్చోబెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బిసిల వ్యతిరేకి అని పొన్నాల లక్ష్మయ్యను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు బిసి నేతలు ఆర్‌కృష్ణయ్య సారధ్యంలో పార్టీ పెట్టి 119 నియోజకవర్గాల్లో పోటీచేయాలని కోరారు. వారికి ఆర్‌కృష్ణయ్య నచ్చజెప్పారు.

## టిటిడి వెబ్‌సైట్ పేరు మార్పు 3లో

## తిరుమలలో వైభవంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు 3లో



అగ్రసేన్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో మాంగ్యారామ్ థాయల్, తన్మయ్ అగర్వాల్, నిశికా అగర్వాల్, ఆశీష్ నరెడి, ముసద్దీలాల్ అగర్వాల్‌కు వైశ్యరత్న అవార్డులు అందజేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ, యుపి మంత్రి నందగోపాల్ తదితరులు

# కలబోత అగ్రసేన్ మహరాజ్

భారతీయ వైశ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 5147వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ ఆ రోజుల్లోనే నిజమైన సోషలిస్టు భావజాలంతో ప్రతీ ఒక్కరూ దేశం కోసం కష్టించాలనే తత్వాన్ని ఆచరించాడనీ, అటువంటి గొప్ప పాలకుడు భావి తరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. వైశ్ సమాజం వ్యాపారరంగంలో నిజాయితీతో ఏ విధంగా అభివృద్ధి చెందాలో ఆచరణాత్మకంగా చూపిన గొప్ప వ్యక్తి అగ్రసేన్ మహారాజ్ అని కొనియాడారు. ప్రజల అభివృద్ధి, వికాసానికి అగ్రసేన్ మహారాజ్ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల ఆర్థిక స్వావలంబనకు ఇతోధికంగా తోడ్పడ్డారనీ, కానీ నేడు ప్రస్తుత ప్రభుత్వాలు ఉచితాలతో ప్రజల శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు లబ్ది కోసం ఉచిత పథకాలతో ప్రజలను మభ్యపెడితే శ్రీలంక, పాకిస్తాన్ దేశాల మాదిరిగా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై అగ్రసేన్ మహారాజ్ ప్రాధాన్యత ఇచ్చారనీ, ఇదే స్ఫూర్తితో అగ్రసేన్ వారసులు ఉచితాలకు మద్దతు ఇవ్వొద్దని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అగ్రసేన్ మహారాజ్ విధానాలను ఆచరిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వగురువుగా పునః స్థాపితం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. అగ్రసేన్ మహారాజ్ స్ఫూర్తితో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వచ్ఛ పరిపాలన, ఉద్యోగ కల్పన, పారిశ్రామిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధిని సాధిస్తున్నదని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషితో భారత దేశం ప్రస్తుతం ప్రపంచ దేశాలలో అత్యంత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో నాలుగో స్థానంలో నిలచిందని చెప్పారు. అలాగే, ఎంతగా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తే దేశం అంతగా అభివృద్ధి చెందుతుందనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.లక్షా 20 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జాతీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టామనీ, త్వరలోనే మొత్తంగా 125 విమానాశ్రయాల నిర్మాణం పూర్తవుతాయని చెప్పారు. ఉత్తరప్రదేశ్ పరిశ్రమలు, పెట్టుబడులు, ఎన్ఆర్ఐ శాఖ మంత్రి నందగోపాల్ గుప్త మాట్లాడుతూ 2014నరేంద్ర మోడీ ప్రధాని పదవికి ముందు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, వారణాసి, ఇలా దేశంలో ఏదో ఒక ప్రాంతం బాంబుల మోతతో దద్దరిల్లేదనీ, ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రధాని పదవిని చేపట్టిన తరువాత తీసుకున్న చర్యల కారణంగా ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పారు. గతంలో అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలపై దాడి జరిగితే ఆ దేశాలు వెంటనే తిరిగి శత్రు దేశాలపై ప్రతీకారం తీర్చుకునేవనీ, ఇటీవల పుల్వామా ఘటనలో పాకిస్తాన్ భారత దేశ సైనికులపై దాడికి పాల్పడితే వెంటనే భారత సైనికులు ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రమూకలను హతమార్చి ప్రతీకారం తీర్చుకుందని చెప్పారు. భారత ప్రధాని మద్దతు ఇస్తే తమ దేశంలో ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని ప్రపంచ దేశాలు విశ్వసించే స్థాయికి ప్రస్తుతం భారత్ చేరుకోవడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. అభివృద్ధిలో ఉత్తర ప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, రాష్ట్రంలోని వివిధ రంగాలలో రూ.3 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి త్వరలోనే పారిశ్రామికవేత్తలకు భూమి కేటాయింపులతో పాటు మిగతా అన్ని మౌలిక వసతులు కల్పించే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అభివృద్ధితో దేశ స్వరూపాన్ని పూర్తిగా మార్చి వేశారని, దీంతో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఏ సమస్యను కూడా సమస్య మాదిరిగా చూడకుండా చాలెంజ్‌గా తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు.

అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా.గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ క్షత్రియుడు అయినప్పటికీ నరబలి, హింసా వాదాన్ని వ్యతిరేకించి వైశ్యుడుగా మారాడని పేర్కొన్నారు. దేశంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిలో వైశ్ సమాజ సంఘాలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ఈ విషయాన్ని పాలకులు గుర్తించా లని సూచించారు. ప్రతీ ఇంట్లో ఉద్యోగంతో పాటు ప్రతీ గ్రామం ఎగుమతి కేంద్రంగా మారాలనీ, సంపద పంపిణీ, సామాజిక న్యాయంతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో అవినీతిని తగ్గిస్తే త్వరలోనే దేశం అభివృద్ధిలో చైనాను మించిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీహార్‌లో మాదిరిగా కుల గణన కాకుండా చాతుర్వర్ణ ప్రాతిపదికన జనాభా గణన చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తి కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలనీ, వ్యాపార, ఉద్యోగ రంగం ఏది ఎంచుకున్నా సమస్యలు వచ్చినప్పుడు ఛాలెంజ్‌గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య అంశాలపై తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. యూపీ మంత్రి నందగోపాల్ స్వశక్తితో ఎదిగారనీ, ఆయనపై ఆర్డీఎక్స్‌తో దాడి జరిగినా, దేవుడు ఆయనను రక్షించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. కాగా, ఈ కార్యక్రమం సందర్భంగా పలు రంగాలలో విశేషప్రతిభ కనబరచిన ముసద్దీలాల్ అగర్వాల్ (ప్రముఖవ్యాపారి), మాగేరాం తాయల్ (భాగ్యనగర్ కావాడ్ సేవా సంగ్), ఆశిష్ నరేడి (అకాడిమిసియన్), నిష్కా అగర్వాల్(ఇంటర్నేషనల్ అథ్లెటిక్), తన్మయ్ అగర్వాల్(క్రికెట్ ప్లేయర్)లకు వైశ్‌రత్న అవార్డులుఅందజేశారు. ఈ సందర్భంగా వారిని. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సన్మానించారు. అఖిల భారతీయ వైశ్ ఫెడరేషన్ జాతీయ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ బద్రి విశాల్ బన్సల్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్ మోర్ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి సురేశ్ అగర్వాల్ ఢిల్లీవాల,కార్యక్రమ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్, అగ్రవాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత సమాజ హితం, మానవ పరివర్తన కోసం మహారాజ శ్రీ అగ్రసేన్ చేసిన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకత్వమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. 5147 సంవత్సరాలుగా అగ్రసేన్ అగర్వాల్ జయంతోత్సవాలు నిర్వహించడం అద్భుతమన్నారు. తాను ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గిరీష్ కుమార్ సంఘీ పట్టుదల, సంకల్పంతో మహారాజ శ్రీ అగ్రసేన్ విగ్రహం ఏర్పాటు జరిగిందని, ఈ ప్రాంతాన్ని మహారాజ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. అగ్రసేన్‌జీ కోరుకున్న కుల, మత రహిత సమాజం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. అగ్రసేన్ జీ ఆశీస్సులు తీసుకున్న వారెవరికైనా అంతా మంచే జరుగుతుందని, ఇది తన స్వీయ అనుభవమని వివరించారు. అంతకు ముందు మహారాజ శ్రీ అగ్రసేన్ 5147వ జయంతి ఉత్సవాలను, జ్యోతి ప్రజ్వలనంతో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, యూపీ మంత్రి నందగోపాల్, ఏఐవైఎఫ్ చైర్మన్ గిరీష్ సంఘీ అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్ సరైవాల, తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరదవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శారద తదితరులు పాల్గొనగా, మనీష్ కుమార్ అగర్వాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# భారీ హామీలిచ్చిన బిఆర్ఎస్

## ఆసరా పింఛన్లు రూ. 5 వేలకు పెంపు

## పేదలకోసం కెసిఆర్ బీమా

## ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామన్న టిఎస్ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 15:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించింది. బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల హామీలను మీడియాకు వెల్లడించారు. తమ పార్టీయే మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన కెసిఆర్.... అనేక ప్రజాకర్షక హామీలను ప్రకటించారు. తాము మూడోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త హామీలను ఆరు నెలల్లోనే అమలు చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల పరిగణలోకి తీసుకున్నామన్న సిఎం... రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం.. దాన్ని పేదలకు పంచడమనే విధానంతోనే తొలి నుంచి తమ ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత తమదేనన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వమే ఎన్నికవుతుందని బలంగా విశ్వసిస్తున్నామని, మేం ఇచ్చే ఆ హామీలను మళ్లీ అధికారంలోకి వచ్చిన ఆరు,ఏడు నెలల్లో అమలు చేస్తామన్నారు.

**సిఎం కెసిఆర్ ప్రకటించిన కీలక హామీలివే...**

కెసిఆర్ బీమా–ప్రతి ఇంటికి ధీమా: తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసి ద్వారా రూ.5లక్షల జీవిత బీమా. దీని ద్వారా దాదాపు 93లక్షల కుటుంబాలకు లబ్ది. ఆసరా పింఛను రూ.5,016కి పెంపు: ప్రస్తుతం రూ.2,016 ఇస్తుండగా... తొలి సంవత్సరంలో రూ.3,016కు పెంచుతారు. ఎటా రూ.500ల చొప్పున ఐదేళ్లలో రూ.5,016 ఇస్తారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలకు పెంపు: దివ్యాంగుల పింఛను తొలి ఏడాది రూ.5వేలకు పెంపు. ఏటా రూ.300ల చొప్పున పెంచుతాం. కెసిఆర్ ఆరోగ్య రక్షా: ఇప్పుడున్న రూ.10లక్షల ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలకు పెంపు, ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కెసిఆర్ ఆరోగ్య రక్ష పేరుతో రూ.15లక్షల వరకు ఆరోగ్య భీమా.సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3వేల చొప్పున భృతి చెల్లిస్తాం. అర్హులైన పేదలతో పాటు అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్.. రైతుబంధు సాయం మొత్తాన్ని రూ.16వేలకు దశలవారీగా పెంచుతాం. తొలి ఏడాది సాయాన్ని రూ.12వేల వరకు పెంపు. పవర్ పాలసీ,అగ్రికల్చర్ పాలసీ తదితర పాలసీలన్నింటినీ యథాతథంగా కొనసాగిస్తాం. ఇంకా అవసరమైన ఉద్దీపనలు ఏయే రంగాల్లో అవసరమో వాటిని కూడా చేసుకుంటూ ముందుకు సాగుతాం. తెలంగాణ అన్నపూర్ణ పథకం: ఈ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం అందజేస్తాం. దళితబంధు, రైతు బీమా కొనసాగింపు. గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం కొనసాగింపు. భవిష్యత్తులో గిరిజనులకు మరిన్ని పథకాలు తెస్తాం. లంబాడీ తండాలు,గోండు గూడేలను పంచాయతీలను చేస్తాం. అగ్రవర్ణాలలోని పేదల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ గురుకులం ఏర్పాటు. రెసిడెన్షియల్ పాఠశాలన్నీ డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తాం. మహిళా సంఘాల కోసం ప్రతి గ్రామంలో స్వశక్తి భవనాలు. రాష్ట్రంలో అనాథల కోసం ప్రత్యేక పాలసీ. ప్రభుత్వ ఉద్యోగుల ఓపిఎస్ కోసం కమిటీ ఏర్పాటు.

వచ్చేదిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభి వృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయ న్నారు. అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నా మన్నారు.నూతన పరిశ్రమలో 75శాతం అవకాశాలు స్థానికలకు కల్పిస్తున్నారు. కేంద్రం పారిశ్రామికరణ దిశలో మనం చేస్తున్న కృషిని అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తున్నట్లు తెలిపారు.కేవలం 18నెలల వ్యవధిలో మనం అనేక రంగాల్లో జాతీయ స్థాయిలో కీలక గుర్తింపును పొందామన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలోను మంచి ఫలితాలను సాధించే దిశలో మనం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. కొపర్తి ఎలక్ట్రానిక్ పార్కును వేగవంతంగా అభివృద్ధి చేసే దిశలో కార్యచరణ ఉండాలని అధికారులకు సూచించారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:15/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 391745
2nd Prize Rs.7000/- 12875
3rd Prize Rs.3500/-
27741 28105 29429 38070 43142
48603 51916 54603 54938 69497
4th Prize Rs.200/-
0293 0655 1327 2147 3238 3856 4030
5792 5978 8036
5th Prize Rs.100/-
1059 3331 3448 6350 6406 6663 7033
8260 8765 8926
6th Prize Rs.50/-
0279 1543 3050 4756 5763 7593 9466
0365 1717 3136 4780 5881 7694 9471
0510 1777 3242 4785 5952 7700 9515
0594 1972 3277 4791 5957 7860 9665
0617 1982 3384 4824 6390 7947 9753
0686 2115 3484 4874 6434 8042 9892
0705 2401 3527 5020 6607 8177 9941
0707 2421 3562 5109 6800 8239 9945
0745 2428 3615 5127 6823 8350 9965
0762 2635 4144 5229 6877 8355 9991
0840 2675 4188 5381 7106 8707
0995 2907 4388 5462 7170 8802
1295 2934 4410 5467 7354 8840
1313 2958 4489 5484 7566 8965
1542 3012 4613 5662 7571 9100

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 687432
2nd Prize Rs.7000/- 58164
3rd Prize Rs.3500/-
11615 12600 16124 34096 46167
52963 79640 80608 80663 89539
4th Prize Rs.200/-
1680 3277 3923 4442 4623 5267 5485
5997 7232 9313
5th Prize Rs.100/-
0147 0442 0480 1142 2044 3863 7437
8404 8530 9483
6th Prize Rs.50/-
0200 1557 2861 5118 5898 7281 9001
0312 1559 3376 5194 6105 7288 9056
0325 1838 3587 5203 6120 7546 9153
0448 1846 3634 5226 6158 7669 9230
0584 2112 3653 5231 6332 7709 9373
0759 2122 3668 5292 6401 7774 9405
0880 2171 3885 5360 6462 7880 9514
0923 2276 4034 5392 6597 7983 9542
0937 2325 4104 5401 6764 8147 9736
1210 2396 4162 5578 6781 8311 9973
1212 2435 4168 5603 6788 8356
1220 2467 4264 5615 7106 8418
1293 2542 4299 5632 7110 8609
1438 2591 4732 5740 7251 8751
1555 2654 4814 5803 7252 8853

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:15/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 761696
2nd Prize Rs.7000/- 94146
3rd Prize Rs.3500/-
09671 24111 38146 38257 50952
62767 67399 68164 73989 95049
4th Prize Rs.200/-
0095 1452 1762 1950 2397 3324 3879
6643 8972 9680
5th Prize Rs.100/-
0261 1270 3331 4163 4354 4445 4489
5167 8481 8692
6th Prize Rs.50/-
0074 1070 3179 3878 5494 6830 8832
0078 1288 3227 3937 5541 6921 8895
0180 1290 3268 4241 5643 6946 8929
0201 1724 3344 4324 5738 7068 8931
0232 1820 3397 4526 5888 7239 9077
0270 2158 3472 4567 6064 7330 9561
0363 2164 3528 4596 6127 7507 9720
0384 2450 3543 4672 6161 7890 9729
0496 2476 3639 5009 6281 8064 9748
0511 2496 3670 5045 6303 8142 9920
0624 2694 3700 5176 6328 8430
0644 2712 3770 5302 6430 8665
0713 2768 3840 5350 6474 8674
1024 2777 3851 5424 6564 8736
1060 2819 3860 5476 6686 8811

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 886123
2nd Prize Rs.7000/- 32292
3rd Prize Rs.3500/-
03945 07993 12858 38202 42352
53276 57938 63437 74519 86961
4th Prize Rs.200/-
0039 0842 1150 2230 3144 4406 4709
6026 6908 7638
5th Prize Rs.100/-
1704 2091 3201 3306 4663 4902 7215
7428 8568 8593
6th Prize Rs.50/-
0377 1537 2828 4676 5625 7759 9290
0450 1597 3110 4687 5775 7907 9350
0472 1733 3722 4718 5876 7962 9383
0722 1874 3723 4789 5942 7970 9540
0740 1884 3761 4813 6127 8025 9607
0760 1955 3967 4978 6277 8188 9645
0848 2028 4167 5037 6345 8224 9705
0902 2175 4199 5094 6378 8253 9720
1149 2181 4252 5206 6482 8308 9800
1197 2232 4293 5264 6602 8320 9973
1217 2235 4351 5297 7087 8442
1408 2581 4361 5371 7118 8465
1438 2682 4425 5530 7235 8565
1439 2716 4592 5586 7647 8658
1528 2818 4671 5593 7670 9102

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:15/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 287501
2nd Prize Rs.7000/- 91962
3rd Prize Rs.3500/-
27942 29821 32992 43230 46401
50714 79710 83106 85215 99985
4th Prize Rs.200/-
1936 2552 2960 3869 5762 6132 6355
7737 9319 9631
5th Prize Rs.100/-
0147 0386 1464 3637 4495 6728 7328
7963 9149 9908
6th Prize Rs.50/-
0066 2023 4025 5347 6981 8028 9137
0119 2093 4360 5458 7173 8097 9288
0122 2231 4395 5883 7284 8216 9384
0559 2417 4417 5935 7354 8374 9424
0563 2666 4489 6153 7495 8378 9445
0791 2697 4562 6229 7507 8515 9571
0819 2699 4709 6252 7553 8527 9600
0898 2997 4754 6409 7570 8611 9659
0958 3016 4825 6493 7582 8695 9807
1348 3152 4838 6520 7658 8814 9896
1499 3442 4847 6625 7693 8831
1625 3465 4887 6632 7738 8866
1687 3693 4908 6785 7769 8943
1868 3696 4954 6842 7787 9033
2017 3846 5049 6927 7973 9099

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 276149
2nd Prize Rs.7000/- 36166
3rd Prize Rs.3500/-
10764 12366 14292 21941 23071
57796 71583 71700 82101 91162
4th Prize Rs.200/-
1138 2430 3387 4168 4481 5143 6506
7268 8846 9018
5th Prize Rs.100/-
1197 1487 2745 3903 4903 5708 6242
6585 7650 7707
6th Prize Rs.50/-
0070 1323 2895 4400 6311 7395 8866
0139 1454 3066 4415 6456 7424 9031
0205 1617 3075 4529 6525 7665 9069
0229 1642 3096 4634 6829 7794 9320
0307 1779 3193 4716 6830 8009 9522
0420 1828 3478 4833 6907 8155 9755
0436 1841 3648 4851 6968 8206 9772
0518 1926 3752 4860 6976 8268 9856
0795 1935 3988 5172 7012 8529 9974
0805 1958 4117 5340 7034 8554 9981
1076 2412 4181 5448 7163 8563
1106 2460 4264 5464 7170 8566
1188 2630 4275 5468 7197 8615
1205 2709 4337 5714 7198 8736
1241 2759 4339 6006 7293 8844

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:15/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 143206
2nd Prize Rs.7000/- 66042
3rd Prize Rs.3500/-
00171 20431 34344 43528 45600
48216 63502 73763 85935 88650
4th Prize Rs.200/-
0078 2891 3191 3331 3624 4253 4669
7175 8397 8882
5th Prize Rs.100/-
1692 1809 2528 3087 4818 6412 6503
7055 8225 8817
6th Prize Rs.50/-
0130 1980 3420 4315 5713 7519 9150
0184 2126 3448 4342 5939 7804 9160
0463 2394 3532 4497 5952 7847 9279
0482 2435 3534 4523 6336 8043 9298
0535 2551 3580 4524 6416 8179 9462
0886 2591 3767 4533 6704 8212 9665
0958 2625 3963 4573 6724 8295 9695
1071 2696 4125 4740 6732 8307 9769
1147 2768 4143 5214 6987 8444 9958
1437 2785 4158 5319 7237 8720 9965
1470 2796 4160 5331 7251 8844
1653 2982 4197 5360 7390 8951
1771 3230 4221 5396 7473 9004
1921 3241 4249 5487 7504 9136
1958 3274 4254 5507 7507 9146

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 379711
2nd Prize Rs.7000/- 56681
3rd Prize Rs.3500/-
00158 17597 24936 25397 29194
37375 53831 56453 59402 69873
4th Prize Rs.200/-
0582 0705 1493 2073 3482 5094 5941
7393 9380 9696
5th Prize Rs.100/-
0379 0661 3359 3515 3654 4699 6974
8173 8620 8705
6th Prize Rs.50/-
0044 1765 2988 4478 5681 7329 8892
0083 1803 2993 4538 5701 7407 9111
0099 1875 3024 4556 5878 7658 9184
0519 1903 3176 4560 6021 7692 9215
0650 1958 3205 4569 6071 7761 9414
0667 2095 3267 4573 6136 8010 9530
0816 2172 3446 4725 6152 8018 9918
0851 2182 3729 4802 6542 8150 9929
1013 2440 3975 5183 6581 8317 9973
1145 2558 4086 5204 6788 8441 9990
1223 2566 4193 5310 6925 8558
1278 2657 4227 5462 6980 8568
1424 2684 4245 5620 7118 8683
1691 2781 4276 5636 7126 8761
1704 2924 4377 5651 7168 8817

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:15/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 126920
2nd Prize Rs.7000/- 49600
3rd Prize Rs.3500/-
03240 12754 32918 35501 42743
50113 50736 72376 76688 95917
4th Prize Rs.200/-
1737 3477 4271 4944 6388 6528 7269
8906 9620 9824
5th Prize Rs.100/-
1097 1357 1449 1982 5397 5895 8119
8346 8995 9784
6th Prize Rs.50/-
0073 1526 2742 4394 5660 7069 9250
0135 1537 2842 4544 6038 7108 9349
0240 1729 2867 4593 6045 7112 9383
0350 1970 3266 4658 6260 7224 9473
0359 2099 3363 4705 6292 7410 9516
0388 2110 3438 4762 6335 7506 9609
0666 2148 3799 4815 6403 7738 9797
0679 2163 3951 5100 6414 7794 9946
0704 2182 4038 5168 6577 7807 9952
0818 2387 4066 5236 6625 8072 9956
1065 2394 4118 5257 6888 8645
1323 2533 4186 5374 6910 8665
1336 2543 4187 5393 7013 8893
1397 2613 4237 5421 7045 8991
1432 2646 4262 5648 7049 9208

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 838602
2nd Prize Rs.7000/- 56696
3rd Prize Rs.3500/-
13056 14088 24586 30460 40766
50303 60580 67240 68728 84627
4th Prize Rs.200/-
1480 1937 2875 3167 4575 5314 5942
7329 8989 9209
5th Prize Rs.100/-
1094 1178 1635 2107 2917 2952 3260
4611 7053 9293
6th Prize Rs.50/-
0033 1852 3406 5269 6681 7770 9010
0155 1869 3512 5297 6770 7892 9084
0670 2270 3515 5356 6965 8018 9155
0764 2310 3608 5601 6981 8060 9331
0801 2311 3682 5712 6992 8090 9472
1010 2479 3827 5930 7022 8130 9542
1032 2480 4070 5972 7122 8191 9590
1228 2523 4369 6054 7125 8206 9655
1261 2693 4407 6089 7132 8299 9850
1492 2708 4873 6152 7160 8320 9872
1576 2838 4929 6187 7232 8460
1611 2844 5052 6492 7288 8736
1638 3037 5128 6591 7349 8815
1704 3153 5130 6660 7675 8822
1742 3233 5217 6676 7687 8845

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:15/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 735437
2nd Prize Rs.7000/- 68715
3rd Prize Rs.3500/-
13376 13926 35820 46689 57328
57870 79786 81261 92237 92717
4th Prize Rs.200/-
0846 1529 1533 1591 1715 3078 3261
5859 7679 8557
5th Prize Rs.100/-
0492 1526 1692 3055 3334 5477 6266
7559 7666 9359
6th Prize Rs.50/-
0151 1567 3340 5531 6437 7827 9029
0185 1605 3616 5570 6448 7960 9215
0224 1700 3636 5684 6488 8070 9391
0333 1759 3820 5747 6657 8106 9453
0859 1884 3875 5773 6736 8294 9539
0965 1956 3919 5863 6758 8323 9639
1073 2433 4070 5882 6855 8344 9658
1093 2722 4330 5887 7082 8582 9738
1214 2800 4338 5909 7174 8625 9873
1234 2809 4382 5910 7186 8713 9973
1339 2831 4690 6101 7306 8753
1404 2882 4738 6283 7323 8783
1519 3093 4857 6287 7344 8798
1538 3225 5136 6336 7632 8976
1562 3253 5262 6364 7716 9003

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 967116
2nd Prize Rs.7000/- 34528
3rd Prize Rs.3500/-
12477 23562 45642 56489 56889
67703 78717 89423 91352 91844
4th Prize Rs.200/-
0792 1846 2002 3797 3830 4197 4946
5041 5046 8051
5th Prize Rs.100/-
1138 1895 2799 2838 3338 3370 4620
7629 8283 9381
6th Prize Rs.50/-
0108 0841 2638 4417 5733 7517 9022
0153 0942 2658 4477 6148 7627 9035
0192 1089 2825 4503 6230 7677 9167
0239 1190 3022 4569 6236 7869 9197
0267 1294 3337 4770 6244 7929 9356
0298 1295 3483 4886 6311 8007 9426
0325 1429 3536 4948 6589 8161 9453
0444 1563 3624 4949 6813 8259 9691
0467 1693 3671 5047 6926 8341 9865
0505 1702 3798 5156 6983 8445 9869
0516 1939 3873 5199 7051 8469
0587 2057 4011 5284 7195 8504
0638 2294 4023 5291 7217 8601
0675 2503 4067 5470 7393 8851
0729 2566 4226 5539 7476 9004



అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం న్యూఢిల్లీలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# బాధ్యత ప్రభుత్వానిదే: పవన్

కనీసం ప్రజాప్రతినిధులు కాని ఉచిత సలహాదారులు చంద్రబాబు ఆరోగ్యం పట్ల చులకనగా,దిగజారి మాట్లాడుతున్నారన్నారు.ఇదెంత సైకో తనమో ఆలోచించాలన్నారు.ఆయన ఆరోగ్యం విషయంలో రాజకీయ కక్ష దోరణి సరికాదన్నారు, వైద్యులు నివేదికలను పట్టించుకోక పోవడం సరికాదన్నారు. జైళ్ల శాఖ అధికారులు వ్యాఖ్యలు ప్రభుత్వ వైఖరిని సూచిస్తున్నాయన్నారు, చంద్రబాబు ఆరోగ్యం విషయంలోప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. చంద్రబాబు విషయంలో ధర్మం గెలుస్తోందన్నారు,ఆయనపై మళ్లీ,మళ్లీ కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్య విషయంలో పూర్తి భద్రత బాధ్యతను ప్రభుత్వం వహించాలన్నారు. త్వరలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామన్నారు.జగన్ అరాచకాలకు కాలం చెల్లిందన్నారు.

# రాష్ట్రంలో 3 ఐటి సిటీలు

అత్యంత అవశ్యకంశమైనందున ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధింత వ్యవస్థ ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయ రంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు. మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు,దీని వలన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించి అత్యంత అవగాహన రైతుల్లో కలుగుతుందన్నారు.దీనివలన మార్కెట్ డిమాండ్‌పై రైతులకు మంచి అవగాహన వస్తోందన్నారు. తదనుగుణంగా రైతు ఏ పంటసాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి,సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు. కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్,ల్యాబ్స్, సీవోఈఎస్, ఐటీ,ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు,స్టేట్ డేటా సెంటర్,ఐటీ టవర్సు ఇవన్ని కూడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్కు లోనే ఉంటాయన్నారు.విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్,బ్లాక్ చైన్ టెక్నాలాజీస్,డేటా అనలిటిక్స్ సైన్సెస్.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు.దేశంలోని ప్రఖ్యాత ఐటీ సహ వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికా రులు ఈ సమావేశంలో సిఎం జగన్‌కు వివరిం చారు. సిఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. నిర్మాణంలో ఆర్కి టెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబందించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్ధికి సహాయ పడాలన్నారు. అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు. కోవిడ్‌లాంటి మహ్మమారి బాగా విస్తృతిలోకి వచ్చిందనుకున్న తరుణంలో వర్క్ ఫ్రం హోమ్ పెరిగిందన్నారు,దీనిని కుడా పరిగణలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి,సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని

## వారం - వర్జ్యం

తేది : 16-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.1.13, స్వాతి రా.7.35,
వ.రా.1.24-3.03,
దు.మ.12.16-1.03,
2) మ.2.37-3.24, చిత్త కార్తె
శుభసమయం ఉ.9.15-9.40
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. వస్తు లాభం.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. స్వల్ప ధనలాభం.

**మిథునం :** అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహన యోగం.

**కర్కాటకం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**సింహం :** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కారం. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. అరుదైన ఆహ్వానాలు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మకరం :** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు

**కుంభం :** విందు, వినోదాలు. సంతానం నుండి శుభవార్తలు అందుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కెం, హైదరాబాద్



## 2024 జనవరినెల సేవాటిక్కెట్లు
# 18న విడుదల
### 23న అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్‌లైన్‌లో

**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న నూతన ఏడాది జనవరి 2024నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జనవరికి సంబంధించి ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాల, అర్చన,అష్టదళపాదపద్మారాధన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లక్కీడిప్ కోసం 18వతేదీ బుధవారం ఉదయం 10గంటల నుండి 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవాలి. లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు రుసుం చెల్లించి వాటిని ఖరారుచేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవల టిక్కెట్లను ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టిక్కెట్లను 21వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు, అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శనం, గదుల కోటాను 23వ తేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగులు దర్శనటోకెన్లను 23న సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తారు. ఇక 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లను 24వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండగా, అదేనెలకు సంబంధించి తిరుమల, తిరుపతిలో వసతికోసం గదులు బుక్‌చేసుకునేందుకు 25వతేదీ ఉదయం 10గంటలకు కోటా విడుదల చేస్తారు. ఇక 2023 డిసెంబర్ నెలకు సంబంధించి ఈనెల 27వతేదీ ఉదయం 11గంటలకు శ్రీవారి సేవకోటాను, ఉదయం 12గంటలకు నవనీతసేవ కోటాను, మధ్యాహ్నం 3గంటలకు పరకామణి సేవకోటాను టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. భక్తులు "తిరుపతిబాలాజీ. ఎపి.జిఓవి. ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

## నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో 14రాష్ట్రాల కళాకారులు
### - జెఇఒ సదాభార్గవి



**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలముందు ప్రదర్శనలకు 14రాష్ట్రాల నుండి కళాకారులు వచ్చారని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. కళాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మరింతగా భక్తులకు ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉంటాయన్నారు. కళాబృందాల ప్రదర్శనల వీడియోను ముందుగానే తెప్పించుకుని పరిశీలించి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఆదివారం సాయంత్రం కళాబృందాల వివరాలను అన్నమయ్య భవనంలో మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా,మహారాష్ట్ర, అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్,రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుండి కళాబృందాలు వస్తున్నట్లు జెఇఒ తెలిపారు. గరుడసేవరోజు అన్ని రాష్ట్రాల కళాబృందాలు తమ ప్రదర్శనలిస్తారన్నారు. తిరుపతిలోనూ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
### టిడిపి వినూత్న నిరసన



**తిరుపతి,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీ అరాచకపాలనకు నిదర్శనంగా టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిందని, ఇప్పటివరకు కేసుల్లో ఆధారాలు చూపెట్టలేకపోతున్నా జైల్లోపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని టిడిపి తిరుపతి నేతలు దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, న్యాయం గెలవాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చేతులకు నల్లరిబ్బన్లు, గొలుసులు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఆదివారం రాత్రి తిరుపతిలో టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఇంటివద్ద పార్టీశ్రేణులు సూరాసుధాకర్‌రెడ్డి, పులిగోరు మురళి, రామ్మూర్తిరాయల్, ఆర్‌సి మునికృష్ణ, సదాశివం, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ, దంపూరి భాస్కర్‌యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య, మహిళా నేతలు చేతలకు నల్లరిబ్బన్లు కట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు.

## కరోనాతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబసభ్యులు 1488 మందికి
# కారుణ్యనియామకాలు: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** కరోనాతో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగాన్ని కల్పించే దిశలో అన్ని చర్యలను తీసుకున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కోవిడ్-19తో మృతి చెందిన కుటుంబాల పట్ల ప్రభుత్వం కారుణ్య చూపుతుందన్నారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితుల్లో ప్రాణాలకు సైతం తెగించి ప్రభుత్వ ఉద్యోగులు సేవ చర్యలు నిర్వహించారు. వైద్యులు, పోలీసు సిబ్బంది. ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ఇంటింటికి తిరిగి, ఆస్పత్రుల్లో కరోనా బాధితులకు సేవలు అందించారు. ఈ క్రమంలో అనేక మంది ఉద్యోగులు కరోనా భారిన పడి మృతి చెందారు, వారందరికి అండగా ఉంటామని సిఎం జగన్ ప్రకటించారు. వారికి ప్రభుత్వం ఆర్థికంగాను, ఉద్యోగ అవకాశాల కల్పనాపరంగా అండదండగా ఉంటుందన్నారు. కోవిడ్‌తో మృతి చెందిన 2,917 మంది ప్రభుత్వ ఉద్యోగులు మరణించారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం భారీ ఆర్థిక సహాయంతో పాటు, ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ దిశలో 1,488 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించింది. పెండింగ్‌లో ఉన దరఖాస్తుదారులకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో కారుణ్య నియామకల కింద ఉద్యోగాలు కల్పించాలని, సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మృతి చెందిన ఉద్యోగికి మైనర్ పిల్లలు ఉంటే, వయస్సు విద్యార్హతలు ఆధారంగా జీవిత భాగస్వామికి ఉద్యోగం ఇవ్వడానికి విద్యార్హతలు, సాంకేతిక అర్హతలు ఆధారంగా కారుణ్య నియమకాలను భర్తీ చేయాలని ఆదేశించారు.

ఈ ఆదేశాల నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో కారుణ్య నియమకాల కింద ఉద్యోగాల కోసం 330 దరఖాస్తు అందాయి, వాటిలో 241 దరఖాస్తులు అర్హమైనవి గుర్తించారు. వీటిలో ఇప్పటి వరకు జిల్లాల వారిగా 164 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను జారీ చేసారు. మిగతా 77 మంది అర్హత గల కుటుంబాల్లోని వారికి వెంటనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని సిఎం జగన్ ఆదేశించారు., ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని కారుణ్య నియామకాలు త్వరతగతిన నిర్వహించాలని స్పష్టం చేసారు.

# సనాతన హైందవ ధర్మ సిద్ధాంతాలు అనుసరణీయం
### మానవీయ విలువలతో సుసంపన్న జీవితానికి వేదవిజ్ఞానం అవశ్యం: టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి



**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు ఏ ఒకవర్గానికి మాత్రమే పరిమితం కావని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మానవీయ విలువలతో సుసంపన్నమైన జీవితాన్ని గడపడానికి అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సనాతన హైందవ ధర్మంలో బోధించిన సిద్ధాంతాలను అనుసరించినపుడే నైతిక విలువలతో కూడిన జీవితం అలవడుతుందని అన్నారు. భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల నుండి వేదవిజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేద ప్రామాణికంగా నడుచుకోవాలన్నారు. ఏడుకొండల వేంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాల ఆరంభసూచకంగా ఆదివారం ఉదయం తిరుమలలోని నాదనీరాజన వేదికపై ఎస్వీ ఉన్నత వేదఅధ్యయన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస వేదవిద్వత్ సదస్సు ప్రారంభోత్సవానికి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడానికి బోధించే పవిత్ర గ్రంథాలు వేదాలు అన్నారు. వేదాలు బోధించే "పంచాదశ సంస్కారాల"ప్రాముఖ్యతను గురించి ఉపన్యసిస్తూ ,వేదం అజ్ఞానంలో ఉండే మానవుడ్ని విజ్ఞానం వైపు నడిపించడంతో బాటు సంస్కారం అందించి సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితుడు బ్రహ్మశ్రీ చిర్రావూరి శ్రీరామశర్మ, ఎస్వీవిబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఎస్వీఉన్నత వేదఅధ్యయన సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ విభీషణశర్మ ,పండితులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపు రద్దీ



**శ్రీకాళహస్తి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం వారాంతపు రద్దీ చోటు చేసుకుంది. రెండు రోజులుగా ఆలయానికి రద్దీ చోటు చేసుకుంది. శనివారం వచ్చిన భక్తులు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆదివారం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆదివారం ఉదయం నుంచి ఎటు చూసినా భక్తుల సందడి చోటు చేసుకుంది. ఆలయంలో వెలసిన ముక్కంటీశుని దర్శించుకొని శాంతి సౌఖ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్న భక్తులు, సమీపంలోని అభయ వెంకటేశ్వరుని సంపద కోసం వేడుకుంటున్నారు. మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రద్దీ రోజుల్లో కనీసం 3వేలకు మించి భక్తులు హాజరౌతున్నారు.

**ఎటు చూసినా భక్త జనమే..**

ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది. సన్నిధివీధి అంతా జన మయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిటకిట లాడింది. అయితే భక్తుల కోసం నిర్మించిన జ్ఞాన ప్రసూనంబ సదన్‌లోని 27 గదులను ప్రోటోకాల్‌పేరుతో కొన్ని అధికారుల పేర్లతో కొన్ని పంచుకోవటంతో వచ్చిన సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఆదివారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 20 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 3వేలు దాటాయి.. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది. అలాగే వివిపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 597 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్టులో 1533 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 1866 మంది, రూ.750టిక్కెట్లతో 641, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 181 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 158 మంది, రూ.5వేల టిక్కెట్లు 36 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 64 శనీశ్వరాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 23 శనీశ్వరాభిషేకాలు 10జరిగినట్లు సమాచారం అందించారు. శనివారం మహాళయ అమావాస్య సందర్భంగా భక్తులు కిట కిట లాడగా ఆదివారం పాడ్యమి కావటంతో రద్దీ తక్కువగా ఉందని అలయ నిర్వాహకులు తెలిపారు. దాంతో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శించుకున్నారు.

## దక్షిణ కైలాసంలో అంగరంగ వైభవంగా
# దసరా మహోత్సవాలు



కనకాచలంపై తొలిరోజు పూజల్లో పాల్గొన్న ఆలయ ఛైర్మన్, అమ్మవారికి అభిషేకాలు దృశ్యం

### కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 15 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. వివిధ అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడుగంగమ్మల అమ్మవారు బుధవారం చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. అలంకారాల్లో ఒక ఆలయంమించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.

**శక్తి ఆలయాల్లో దసరా మహోత్సవాలు:**

శ్రీకాళహస్తిలోని ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో తొమ్మిదిరోజులు నిర్వహించే ఉత్సవాలకు దేవస్థానం భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అమ్మవారికి సారెను ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో సమర్పించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు సారథ్యంలో అంకుర్పారణ కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కలశ స్థాపన గావించి పూజలు జరిపారు. తరువాత అమ్మవారికిషోఢశాభిషేకాలు నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో పులికిస్తూ దుర్గమ్మ అమ్మవారి నామసర్మణ గావించారు. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అమ్మవారి మాలధారణగా ఎర్రటిదుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో పూజలు జరుపుతున్నారు. ఆలయాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులుబుల్లెట్ జయశ్యాం రాయల్, కొండూరు సునిత ఉభయ కర్తలు కాసరం బాలాజి దేవస్థానం ఎఇఒ లోకేష్‌రెడ్డి, దామోదరం, దుర్గాప్రసాద్, ఆలయ ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, అలయ అర్చకులు తులసీ శర్మ తదితరులు హాజరయ్యారు.

**వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ఆలయానికి సమీపంలో వెలసిన శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆలయం నుంచి ఆర్యవైశ్యసంఘానికి చెందిన ప్రముఖులు, మహిళలు, యువకులు వెంటరాగా ఉభయదారులు అమ్మవారి ఉత్సవమూర్తితో నాలుగుమాడావీధుల్లో భారీ ఎత్తున ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో సంఘాధ్యక్షుడు జూలుగంటి మురళి సారథ్యంలో ఉత్సవం నిర్వహించారు. ఉభయదారులు పొట్టి భాస్కర్, పొట్టి హరీష్‌లు వెంటరాగా సంఘ ప్రముకులు జూలుగంటి రాజేష్, ఉపాధ్యక్షుడు మోహన్, గౌరవాధ్యక్షుడు సురేంద్ర, బాలాజి, సత్య, మధు, ఊటుకూరు రమేష్, రాజశేఖర్ నాగరాజు, కె.హరితదితరులు పాల్గొన్నారు.

**కనకాచలంపై ప్రత్యేకాకర్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందించారు. గతం కన్నా భిన్నంగా ఈ ఏడాది ఉత్సవాల నిర్వహణకు రూపకల్పన చేసారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు. ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు




నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో తొలిగా బంగారుతిరుచ్చిపై మలయప్ప

## నేత్రపర్వంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు
### బంగారు తిరుచ్చిపై మలయప్ప కటాక్షం

**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో అర్చనామూర్తిగా వెలసిన శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా ఆదివారం ఉదయం మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాలకు శుభసూచకంగా శనివారంరాత్రి అంకురార్పణ కార్యక్రమం జరిగింది. ఆదివారం ఉదయం ఆలయంలో నిత్యకైంకర్యాలు ముగించుకున్న శ్రీదేవిభూదేవిమలయప్పస్వామివారు ఆలయం నుండి వెలుపలకు బంగారు తిరుచ్చిపై వేంచేపు చేశారు. అక్కడ ఆలయ అర్చకుల కర్పూర నీరాజనాలు అందుకున్న ఉత్సవమూర్తులు ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవ శోభ ఉట్టిపడేలా విద్యుత్‌దీపాలంకరణలు, పుష్పాలంకరణలు టిటిడి చేపట్టింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యుడు సుబ్బరాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహాకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దశేషునిపై పురుషోత్తముడు కటాక్షం



**తిరుమల,అక్టోబరు 15 ప్రభాతవార్తప్రతినిధి:** సత్యయుగంలో వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగా... కలియుగంలో అనేక అవతారాలలో పండరిపురంలో శ్రీపాండురంగ స్వామిగా పూజలందుకుంటున్నాడు. కలియుగ వైకుంఠం తిరుమలలో మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు ఆదివారం రాత్రి మలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు.

రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద పెద్దశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని, అక్కడనుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాలు, డ్రమ్స్ వాయిద్యాలు, ఇతర కళాప్రదర్శనల నడుమ స్వామివారివాహనసేవ అత్యంత రమణీయంగా సాగింది. ఈ వాహనసేవలోపెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహాకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతిలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం

**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక... ధార్మికక్షేత్రం తిరుపతి నగరంలో మరింత పవిత్రత, భక్తిభావం ఉట్టిపడేలా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిరోజూ నిర్వహించ తలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం ప్రజలందరికీ దోహదపడుతుందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం తిరుపతి అలిపిరివద్దఉన్న సప్త గోప్రదక్షిణ మందిరం ప్రాంతంలో ఈ విశేష యజ్ఞం నిర్వహించేందుకు స్థలాన్ని ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించుకునేలా టిటిడి ధర్మకర్తలమండలి ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా టిటిడి చెన్నై స్థానిక సలహామండలి ఛైర్మన్ శేఖర్‌రెడ్డితో కలసి టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఆదివారం ఉదయం స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ నిరంతరాయంగా, నిర్విరామంగా ఈ విశేష యజ్ఞం నిర్వహించనూన్నారు.

## భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి కొండ్రు, మాజీ ఎమ్మెల్యే బండారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబరు 15, ప్రభాతవార్త :** రాజమండ్రిలో లోకేష్ క్యాంపు ఆఫీస్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని మాజీ మంత్రి కొండ్రు మురళీ మోహన్, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు కలిసి తమ సంఘీభావం తెలిపారు.

చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైలుకు పంపడం దారుణమని, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెల్సుకున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో జరుగుతున్న బాబుతో నేను కార ్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి చంద్రబాబు గురించి ప్రతీ ఒక్కరికీ వివరిస్తున్నామని భువనేశ్వరికి సత్యానందరావు తెలిపారు.

# టిటిడి వెబ్‌సైట్ పేరు మార్పు
### టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ అందుబాటులో




**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిచెందిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇప్పటివరకు నిర్వహిస్తున్న అధికారిక వెబ్‌సైట్ పేరు మరోసారి మార్పుచేసింది. భక్తులు ఆన్‌లైన్ బుకింగ్‌కు ఈ వెబ్‌సైట్‌పై ఆధారపడేవారు. ఇప్పటివరకు "తిరుపతి బాలాజి,ఎపి.జిఒవి.ఇన్"గా భక్తులకు అన్ని రకాల సేవలకు అందుబాటులో ఉన్న ఈ వెబ్‌సైట్‌కూడా కొందరు సైబర్‌నేరగాళ్లు మార్ఫింగ్‌చేసి నకిలీవి సృష్టించడంతో ముందుగానే టిటిడి ఐటి విభాగం అప్రమత్తమైంది. సైబర్‌నేరగాళ్ల నకిలీ వెబ్‌సైట్, నకిలీ యాప్ రూపొందించకుండా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ,ఐటి విభాగం జిఎం సందీప్‌రెడ్డి చర్చించి టిటిడి అధికారిక వెబ్‌సైట్ మార్పుచేయాలని నిర్ణయించారు. ఇకనుండి దేశవిదేశాల్లో ఉన్న భక్తులకు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"అని మార్చింది. తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుమల ఆలయానికి సంబంధించిన దర్శనాలు, వసతి సౌకర్యం, డొనేషన్లు, ఇతరత్రా అవసరమైన సమాచారంతోబాటు టిటిడి అనుబంధంగా ఉన్న ఆలయాల సేవలు, విశేషాలు ఈ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. భక్తులు దీన్ని గమనించి ఇకపై తమకు అవసరమైన టిటిడి సేవలను దర్శన టిక్కెట్లు బుకింగ్, గదులు, డొనేషన్లు ,విరాళాలు ఇవ్వడం వంటివి ఈ టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌ద్వారానే బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది. ఒన్ వెబ్‌సైట్, ఒన్ యాప్ అంశంలో భాగంగా అధికారిక వెబ్‌సైట్ పేరుమార్పుచేసినట్లు టిటిడి వర్గాల సమాచారం.

వార్త

యువ హృదయం తొందరగా స్పందిస్తుంది. కాని దాని నిర్ణయాలు బలహీనంగా ఉంటాయి.

-హారిస్

# కాటేస్తున్న 'కాల్‌నాగు'లు


కుల,మత, వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు తలొగ్గో, దక్షిణకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటిరాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడు గట్టిన నేరస్తులు ప్రజలను వంచించి పీల్చిపిప్పిచేస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. అందుకే నేరాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. నేరగాళ్లు బరితెగించిపోతున్నారు. ప్రధానంగా ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా వైట్‌కాలర్ నేరాలు అదుపుతప్పిపోతున్నాయి. కాల్‌మనీ వ్యవహారం పరిశీలిస్తే ఎంతటి ఘోరాలకు, దారుణాలకు దారిస్తున్నదో బోధన పడుతున్నది. కొన్ని సందర్భాల్లో పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్న విషయాలను పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కలుగుతుంది. సకాలంలో డబ్బులు చెల్లించని మహిళలను బెదిరించి లైంగిక దాడులకు పాల్పడుతున్నారనే వార్తలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. డబ్బులు వసూలు చేస్తున్న విధానాలు, వారు ప్రవర్తిస్తున్న తీరు, వేస్తున్న వడ్డీలు విస్తుగొలుపుతున్నాయి. అవసరానికి డబ్బు కావలసిన వారు ఈ కాల్‌నాగుల ఫోన్‌నెంబర్‌కు కాల్ చేస్తే ఆగమేఘాలపై ఫోన్ చేసిన వారి ఇంటిముందు వాలిపోతారు. అవసరమైన ప్రామిసరీ నోట్‌లు, కాగితాలు తదితర సామాగ్రితో వచ్చి డబ్బులిచ్చి అవసరమైన చోట్ల సంతకాలు పెట్టించుకొని ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకొని డబ్బు అందచేస్తారు. పరిస్థితిని, అవసరాన్ని బట్టి నెలకు ఆరు రూపాయల నుండి పది, పదిహేను రూపాయల వరకు వడ్డీ రాసుకుంటారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేసే విధానాన్ని అవలంబిస్తారు. అప్పు తీసుకున్నవారు అంత తొందరగా రుణసహాయం లభించినందుకు తాత్కాలికంగా సంతృప్తి చెందుతారు. అవసరం అలాంటిది. ఆతర్వాత మొదల వుతుంది. అందుకే అప్పు ఆనందంతో మొదలై విషాదం తో ముగుస్తుందంటారు. తీసుకున్న లక్ష రూపాయలకు తొమ్మిది లక్షలు చెల్లించినా అప్పు తీరలేదంటే వడ్డీలు, కిస్తీల విషయం అర్థం చేసుకోవచ్చు. వడ్డీలకే కాదు వారు డబ్బు వసూళ్లకు వచ్చిపోయేందుకు అయిన ఖర్చును కూడా ఇందులో కలుపుతారు. ఇక సెల్‌ఫోన్‌లలో, వాట్సాప్‌లలో బెదిరించే కార్యక్రమాలు అన్నీఇన్నీ కావు. అప్పు తీసుకున్నవారి బంధుమిత్రుల సెల్‌ఫోన్ నెంబర్లు సేకరించి రాయరాని భాషలో మెసేజ్‌లు పంపుతున్నారు. ఈ అవమానాలు భరించలేక ఇప్పటికే ఎందరో ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. గతంలో చిత్తూరు జిల్లాలో శంకర్ అనే వ్యక్తి తన భార్యాఇద్దరు పిల్లలతోసహా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణలో ఒక వ్యవసాయాధికారిణి అవసరం కోసం అప్పు తీసుకొని వడ్డీలపై వడ్డీలు చెల్లించలేక వారు మాటలతో పెట్టే చిత్రహింసలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటలెన్నో జరిగాయి, జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ కాల్‌నాగులతోపాటు కేరాఫ్ అడ్రస్ లేని గుర్తింపు పొందని ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు అన్నీఇన్నీ కావు. పట్టణాల్లోనే కాదు మండల కేంద్రాల్లో చివరకు గ్రామాల్లో శివారు ప్రాంతాలకు కూడా విస్తరించాయి. కోట్లాది రూపాయలు వసూలు చేసుకొని బోర్డు తిప్పేస్తున్న కంపెనీల గూర్చి చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే గత ఐదేళ్లలో పది, పదిహేనువేల కోట్ల రూపాయల వరకు ప్రజలను ముంచిన కంపెనీలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కాల్‌మనీ వ్యాపారుల కిరాతకానికి ఎన్నో కుటుంబాలు ఛిద్రమైపోయాయి. అయితే చాలా సంఘటనలు పోలీసుల దృష్టికి రావడం లేదు. ఫిర్యాదులు చేయడానికి బాధితులు అంతగా ధైర్యం చేయడం లేదు. ఫిర్యాదు చేయడం వల్ల ఒరిగేదేదీ ఉండదనే నమ్మకమే వారిని ఆవైపు అడుగులు వేయనీయడం లేదు. ఎన్నో వేధింపులు, అవమానాలు తట్టుకోలేక ఎందరో మహిళలు బలవంతంగా తనువులు చాలించడానికైనా సిద్ధపడుతున్నారే తప్ప పోలీసు స్టేషన్ మెట్టెక్కడానికి ఇష్టపడడం లేదు. పోనీ ధైర్యం చేసి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లితే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎందుకు ఫిర్యాదు చేయడానికి వచ్చామని బాధపడుతున్నవారు కూడా లేకపోలేదు. మమ్మల్ని అడిగి డబ్బులు తీసుకున్నారా? తీసుకున్నప్పుడు డాక్యుమెంట్లు ఇస్తున్నప్పుడు తెలియదా? నీ అవసరానికి తీసుకున్నావు కదా! అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఇవన్నీ దాటుకొని న్యాయస్థానాల ముందుకు వెళ్లినా నేరాలకు ఎంత వరకు రుజువు అవుతాయో చెప్పలేని పరిస్థితి. న్యాయస్థానాలకు సాక్ష్యాలే కీలకం. కేసులకు సంబంధించిన సాక్ష్యాలను పకడ్బందీగా సేకరించి న్యాయస్థానం ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. నేరస్తుల్లో అంతకంతకు ధైర్యం పెరిగిపోతున్నది. భోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ అరాచకాలను కూకటివేళ్లతో పెకిలించి వేయాల్సిన సమయమిది. అవసరమైతే చట్టాన్ని కూడా సవరించాలి.

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారతారు.



ఎడ్మండ్ బర్క్

## ప్రజావాక్కు



### పంటల బీమా అమలు చేయాలి

**భారతదేశంలో** ప్రస్తుతం వ్యవసాయరంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నకిలీ విత్తనాలు, నాసిరకం, ఎరువులు, ముఖ్యంగా అతివృష్టి, అనావృష్టివంటి వాటితో రైతులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడక పలు చోట్ల కరవు సంభవించింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం ఏర్పడినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలను ఆదుకోవడం వారి బాధ్యత. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2.20 కోట్ల ఎకరాల సాగుభూమి ఉందని ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. రైతులు పండిస్తున్న పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో తప్ప మిగితా అన్ని రాష్ట్రాల్లో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల ఇక్కడి కర్షకులు అందరూ ఈ పథకానికి అనర్హులుగా మిగిలి నష్టపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకాలన్నీ రాష్ట్రంలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆర్థిక బకాయిలు చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థికపరమైన బకాయిలు ఆర్జితసెలవు బకాయిలు, జీవిత బీమా బకాయిలు, పిఎఫ్ బకాయిలు, డిఎ బకాయిలు, 11వ పిఆర్సీ బకాయిలు గత రెండుసంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో అనేక పర్యాయాలు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం దృష్టికితేవడం జరిగింది. అయినప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించి ఆర్థికబకాయిలు చెల్లింపులు జరగలేదు. ఉపాధ్యాయులు వారి కుటుంబ అవసరాల కోసం పిల్లల చదువుల కోసం, పిల్లల వివాహాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలు తక్షణం మంజూరు చేయాలి. పలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాటపడుతున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### బెల్టు షాపులు?

**రాష్ట్రంలో** ప్రతి గ్రామంలో మరీ ముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్యరోజురోజుకు పెరుగుతుంది. బెల్ట్ షాపులవలన వైన్స్ షాపుల గిరాకీ తగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షణచేసి రద్దు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### సిపిలు, కలెక్టర్‌లపై ఎన్నికల వేటు

**కేంద్ర** ఎన్నికల సంఘం చారిత్రాత్మక నిర్ణయంతో తెలంగాణలో చాలామంది జిల్లాపోలీసు అధికారులను, కలెక్టర్లను, కొంత మంది రాష్ట్ర అధికారులను బదిలీ చేసి వారికి ఎలాంటి ఎన్నికల బాధ్యతలు ఇవ్వవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం ఎన్నికల చరిత్రలో ఒక కలకలం. వారి విధులలో చాలా నిర్లక్ష్యం వహించి ప్రతిపక్షాలను చాలా ఇబ్బందిపెట్టడం, హింసించడం, అధికార పక్షం వారి మాటలు వినటంతో ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. చాలా వరకు జిల్లా పోలీసు అధికారులుగా కింది నుండి ప్రొమోషన్‌పై వచ్చిన వారిని నియమించడం జరిగింది. తాజా ఐపిఎస్ అధికారులు ఉన్నా వీరికే రాజకీయపరంగా ప్రాధాన్యం దొరికింది. తాజా ఐపిఎస్ అధికారులు కూడా సంతోషంగా లేరు. నాన్ క్యాడర్ వారు అధికార పార్టీ వారుచెప్పినట్లు చేస్తారు. కాబట్టి వారికి జిల్లా పోస్టింగులు వచ్చాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలోనిర్వహించాలనే ఆలోచనతో పోలీసు, ఇతర అధికారులను ఎన్నికల విధుల నుండి తప్పించింది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు

**తెలంగాణ** రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఎన్నికలకు గాను ప్రాంతీయపార్టీలు, జాతీయపార్టీలు 119 అభ్యర్థుల ఎంపికల కోసం నిమగ్నమై ఉన్నారు. రాజకీయ పార్టీలతోపాటుగా వాటి అనుబంధ సంఘాలకు బాధ్యతలను అప్పచెప్పడంలో డైనమిక్, సీనియర్ లీడర్, మాట్లాడేవారిని, జన ఆకర్షణ ప్రజలతో మమేకమైన కార్యకర్తలు, అభిమానులు నాయకుల వేటలో రాజకీయ పార్టీలు ఓట్లురాబట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అనుబంధ సంఘాలలో ముఖ్యంగా విద్యార్థిసంఘాలు, యువజన సంఘాలు, కులసంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, రైతుసంఘాలు మహిళా సంఘాలు, కార్మిక సంఘాల నేతలు తమపార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సేవలను వినియోగించుకోవడం కోసం రాజకీయపార్టీల అన్వేషణ చేస్తున్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

**ఎపి ఆదర్శ** పాఠశాలల సిబ్బందికి ఆరోగ్య స్కీమ్ వర్తింపచేయాలి. అత్యవసరం పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డులు జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ఆదర్శపాఠశాల సిబ్బందికి అన్ని వసతులతో కూడిన ఆరోగ్యస్కీమ్‌ను అమలు చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# హ్యాట్రికా.. గెలుపా..సంకీర్ణమా!

*తెలంగాణ ఎన్నికలు ఒక రాజకీయ రణ క్షేత్రాన్ని తప్పించుకోతున్నాయి.అయితే అధికార ప్రాంతీయ పార్టీకి రెండు జాతీయ పార్టీలకుమధ్య జరిగేపోరు ఆసక్తిని కలిగించేది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, మొదటిసారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ త్రిముఖపోరులో సంకీర్ణప్రభుత్వఏర్పాటులో కీలకం కావాలని బిజెపి ప్రయత్నాలకి తెలంగాణ రాష్ట్రప్రజలు ఏవిధంగా స్పందిస్తా రు, ఎవరికి పట్టం కట్టబోతున్నారు నవంబర్ 30నజరిగే ఎన్నికలే తేల్చబోతున్నాయి.అయితే ఈసారి ఎన్నికల ఫలితాలలో అనూహ్య పరిణామాలే చోటు చేసుకోబోతున్నాయి అని అనేక జాతీయ, స్థానిక సర్వే సంస్థలు తమ సర్వేలను వెల్లడి చేస్తున్నాయి.*



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నగారామోగింది. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన శాసనసభ ఎన్నికలకి భిన్నంగా మొదటిసారి రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2014లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖి పోరు జరిగితే 2018 శాసనసభ ఎన్నికలలో మాత్రం టిఆర్ఎస్‌కి కాంగ్రెస్ నాయకత్వంలోని ఐదు పార్టీల మహాకూటమికి మధ్యనే పోటీ జరిగింది. కానీ మూడోసారి జరగబోతున్న శాసనసభ ఎన్నికలలో మూడవ పక్షంగా బిజెపికూడా పోటీ పడుతుండడంతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కినాయి. దక్షిణ భారతంలో కేరళలో రెండు కూటముల మధ్య, తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల మధ్య, కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ నెలకొని ఉంటే తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా రెండు జాతీయ పార్టీలు అధికార ప్రాంతీయ పార్టీని ఎన్నికలలో ఎదుర్కోబోతున్నాయి. తెలంగాణతోపాటు మిజోరాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి తెలంగాణ ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకోవడమే కాదు గెలుపు మూడుప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారిపోయింది. ముఖ్యంగా బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికలలో గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంటేనే దేశ రాజకీయాలలో విస్తరించాలనే తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ తన విజయపరంపరను కర్ణాటక నుండి తెలంగాణ వరకు కొనసాగించగలిగితే దక్షిణాదిలో తన బలాన్ని పెంచుకొని 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి మరింత బలపడే అవకాశం కాంగ్రెస్‌కి ఉంటుంది. ఈసారి ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి లోక్‌సభ స్థానాలు తగ్గుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఎదురైన అపజయం తర్వాత తెలంగాణలో కూడా ఓటమి ఎదురైతే ఆ ప్రభావం బిజెపిని దక్షిణాదిలో బలహీనపరుస్తుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారి త్రిముఖ పోరు జరగబోతుంది. గెలుపుపై మూడు పార్టీలు బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపిలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. 95 నుండి 105 స్థానాలలో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని బిఆర్ఎస్ చెప్తుంటే 70 నుండి 75 స్థానాలలో గెలిచి విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఇక ఈ రెండు పార్టీలకు భిన్నంగా బిజెపి నాయకత్వంలో తెలంగాణలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలనాటికి (ఐదు నెలల కాలంలో) రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీల బలాబాలాలలో చెప్పుకోదగిన మార్పులే వచ్చాయి. 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ 12 శాతం ఓట్లు కోల్పోతే కాంగ్రెస్‌పార్టీ కేవలం తన ఓటు బ్యాంకుని ఒక్క శాతం మాత్రమే పెంచుకోగలిగింది. కానీ బిజెపి మాత్రం తన ఓట్లశాతాన్నిదరిదాపు 13 శాతం పెంచుకోగలిగింది. అలాగే నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ బిజెపిలు తమ ఓటు బ్యాం



కుని ఓట్ల శాతాన్ని పెంచుకోగలుగుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అదే జరిగితే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మెజార్టీని అందుకోలేని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతారు? ఏ రెండు పార్టీల మధ్యఅవగాహన ఏర్పడుతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతుంది. మూడు ప్రధాన రాజకీయ పార్టీలు తమ రాజకీయ వ్యూహాలు ఎత్తుగడలతో పాటు ఓటర్లను ఆకర్షించడానికి తమవైపుకి తిప్పుకోటానికి మేనిఫెస్టోలు సిద్ధం చేస్తున్నాయి. అధికార బిఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలోకి తీసుకోవడం విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లాంటి చర్యలతోపాటు గృహలక్ష్మి, బిసిలకు మైనార్టీలకు లక్ష రూపాయల రుణం లాంటి కొత్త పథకాలతో దరిదాపు 93 లక్షల మంది కొత్త ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తూ మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా హామీలు ఇవ్వబోతుంది. కర్ణాటక ఎన్నికలలో ఐదు గ్యారెంటీలతో విజయాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లతోపాటు గ్యారెంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి గెలుపు సాధించాలని భావిస్తుంది. భారతీయ జనతాపార్టీ కూడా మహిళా బిల్లు, పసుపు బోర్డు ప్రకటన, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు లాంటి నిర్ణయాలతోపాటు మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలు, హామీలతో ఓటర్లను ఆకర్షించి గెలుపు సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్లబోతుంది. సంక్షేమ పథకాలు అధికార బిఆర్ఎస్ గెలుపులో కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాబట్టి అధికార పార్టీకి దీటుగా సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి గెలవాలని విపక్షాలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ముందు తెలంగాణలో రాజకీయ పరిస్థితులు టిఆర్ఎస్ వర్సెస్ బిజెపిగా కొనసాగాయి. కానీ కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు మారిపోయినాయి. కర్ణాటకలో భారతీయజనతా పార్టీ ఓటమి బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకోవడం లాంటి పరిణామాలతో బిజెపికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు గ్యారంటీలతో కాంగ్రెస్ బలం పుంజుకోవడం వలన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు రాజకీయాలు బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారిపోయినాయి. ఎంత కాదనుకున్నా ఎన్ని విశ్లేషణలు చేసినా కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపించాయి. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి కొంత రాజకీయ సానుకూల వాతావరణాన్ని కల్పించాయి. తెలంగాణ రాజకీయ సమరాంగణంలో బిజెపి కొంత వెనుకబడినట్లు కనిపించింది కానీ ప్రధానమంత్రి తెలంగాణలో రెండురోజులు పర్యటించిన తరువాత చేసిన రాజకీయ విమర్శలు, ఇచ్చిన హామీలు మళ్లీ బిజెపిలో కొత్త ఉత్సాహాన్ని నింపాయనే చెప్పాలి. తెలంగాణ ఎన్నికలలో తన బలాన్ని పెంచుకోవడానికి ప్రధాన రాజకీయ శక్తిగా ఎదగడానికి బిజెపి కూడా సర్వశక్తులు వడ్డబోతున్నట్లుగానే కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ వరుసగా రెండుసార్లు అధికాంలోకి వచ్చింది. తన 9సంవత్సరాల పాలనా కాలంలో ప్రభుత్వంపై ప్రజలలో సహజంగానే కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది. అయితే ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, బీజేపీల మధ్యన చీలిపోతే మరొకసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామనే ధీమాతో అధికార పార్టీ ఉంది. కాంగ్రెస్ కూడా ఇదే ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లనుచీల్చడం ద్వారా బిజెపి, బిఆర్ఎస్‌కి లబ్ధి చేకూర్చాలని చూస్తుందనే ఆరోపణలు చేస్తుంది. కర్ణాటకలో జేడిఎస్ మూడోపక్షంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లను చీల్చినా కాంగ్రెస్ భారీ మెజార్టీతోనే విజయం సాధించగలిగింది. కానీ గుజరాత్‌లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్‌పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడం వలన భారతీయ జనతాపార్టీ విజయాన్ని సాధించగలిగింది. ప్రజలకి ప్రభుత్వాలపై వ్యతిరేకత వచ్చినప్పుడు, ప్రభుత్వాలను మార్చాలని అనుకున్నప్పు డు గెలిచే పార్టీకి తమ ఓట్లనుప్రజల బదలాయిస్తారనే విషయాన్ని అనేకఎన్నికలు రుజువు చేశాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లను చీల్చినా కాంగ్రెస్ భారీ మెజార్టీతోనే విజయం సాధించగలిగింది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచే పార్టీకి రాజకీయంగా కలిసివచ్చే అంశమే కాబట్టి గెలుపుకోసంమూడురాజకీయ పార్టీలుసర్వశక్తులు వడ్డబోతున్నాయి. కాబట్టి తెలంగాణ ఎన్నికలు ఒక రాజకీయ రణ క్షేత్రాన్ని తప్పించుకోతున్నాయి. అయితే అధికార ప్రాంతీయ పార్టీకి రెండు జాతీయ పార్టీలకుమధ్య జరిగేపోరు ఆసక్తిని కలిగించేది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, మొదటిసారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ త్రిముఖపోరులో సంకీర్ణప్రభుత్వఏర్పాటులో కీలకం కావాలని బిజెపి ప్రయత్నాలకి తెలంగాణ రాష్ట్రప్రజలు ఏవిధంగా స్పందిస్తారు, ఎవరికి పట్టం కట్టబోతున్నారు నవంబర్ 30నజరిగే ఎన్నికలే తేల్చబోతున్నాయి. అయితే ఈసారి ఎన్నికల ఫలితాలలో అనూహ్య పరిణామాలే చోటు చేసుకోబోతున్నాయి అని అనేక జాతీయ, స్థానిక సర్వే సంస్థలు తమ సర్వేలను వెల్లడి చేస్తున్నాయి. ●

# నగదు బదలీలపై నిఘాతో అక్రమాలకు అడ్డుకట్ట!

నేదునూరి కనకయ్య

తెలంగాణ రాష్ట్రంలో, అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుంది. ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం మూడు రోజులు కసరత్తు ప్రారంభించింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో జరిగే నగదు బదిలీలపై నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన వారిమీద కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యే అధికార్లపై నిఘా వుంటుందని ఎన్నికల్లో పనిచేసిన అధికార్లు ప్రత్యేక నిఘావ్యవస్థ (రాడర్) పరిధిలో ఉంటారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొనడం అభినందనీయం. డబ్బు లావాదేవీలపై తక్షణమే అప్రమత్తం చేసే వ్యవస్థను బలోపేతం చేయడం ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడి వినియోగానికి అడ్డుకట్ట వేస్తామని ప్రకటించడం, ఎన్నికల్లో ధనప్రవాహాన్ని అడ్డుకునే చర్య ఆన్‌లైన్ నగదు బదిలీ వివరాలను తెలుసుకునేందుకు బ్యాంకులు (ఏ.ఐ) కృత్రిమ మేధా సాంకేతికతను వినియోగిస్తామని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎ.న్పి.సి.ఐ)నురంగంలోకి దింపడం హర్షణీయం. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లకు నగదు, మద్యం బహుమతులు, లాప్‌టాప్‌లు, సైకిల్స్, చీరలు, దోతులు ఎరగా చూపడం ఓటుకు నోటు ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమే అని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఓటర్లకు డబ్బు, మద్యం బహుమతుల పంపిణీ చేసే వారిని కట్టడి చేయడం పరోక్షంగా ఎన్నికల అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడం ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య అనుసంధానం కోసం సి.వి.జి.ట్ యాప్‌ను ఏర్పాటు చేయటం వల్ల ఎన్నికల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ' ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో నగదుడబ్బు కేసులు ఎక్కువ నమోదైనాయి. రాష్ట్రంలో ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 998 మంది మహిళా ఓటర్లు నమోదు కావడం లింగ నిష్పత్తిలో మెరుగుదల హర్షణీయం. ఎన్నికల కమిషన్ కె.వై.సీ అంటే నో యువర్ క్యాండిడేట్ ద్వారా అభ్యర్థుల క్రిమినల్ గతచరిత్ర చెక్‌చేసుకునే అవకాశం కల్పించడం స్వాగతించదగిన అంశం. 80 ఏళ్ల వృద్ధులకు ఇంటి నుండే ఓటు వేసే సౌకర్యం కల్పించడం వల్ల పోలింగ్ శాతం పెరుగుతుంది. ఎన్నికల కమిషన్ ఒకరికి బదులు మరొకరు ఓటు వేయకుండా కఠినచర్యలు తీసుకోవాలి. ఫ్యామిలీ సభ్యులు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటువేసే సౌకర్యం కల్పించాలి. ఎన్నికల కమిషన్ అభ్యర్థులు తమ నేరచరిత్రను పత్రికా ప్రకటనల్లో బహిరంగ పరచాలని స్పష్టం చేసింది. అంతే కాకుండా అభ్యర్థిని ఎందుకు ఎంపికచేశారనే కారణాలను రాజకీయ పార్టీలు వివరించాలని పేర్కొవడంవల్ల చట్టసభల్లోకి నేరచరితుల ప్రవేశాన్ని అడ్డుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు నామినేషన్ సమయంలో తప్పుడు అఫిడవిట్లు, తప్పుడు కులధృవీకరణ సర్టిఫికెట్ దాఖలు చేసిన వారిపై గెలిచిన తర్వాత హైకోర్టు' సుప్రీంకోర్టులో కేసులు వేయడం పదవీకాలం ముగిసే సమయానికి గెలిచిన అభ్యర్థి ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీచేయడానికి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల నేరచరిత్ర వారిమీద రిజిస్టర్ అయిన కేసులు స్థానికపోలీస్ స్టేషన్ లేదా జిల్లాస్థాయి క్రైంబ్యూరో డిజిటల్‌సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎన్నికల కమిషన్ ఒకవారం రోజుల్లో అభ్యర్థుల నేర చరిత్ర, వారి ఆస్తులు అప్పులకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి చెక్ చేయాలి. సమాచారంలో తేడా తేలితే అభ్యర్థి నామినేషన్ తిరస్కరించాలి. ●

# కులమతాలకు అతీతంగా ఓటుహక్కు వాడాలి

డాక్టర్ తాతా సేవకుమార్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రోజురోజుకీ కేంద్ర ప్రభుత్వంలోనూ, అభివృద్ధిలోనూ ఉనికిని కోల్పోతుంది. అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. అందుకు కారణాలు అనేకం. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకి ఎపిలో ఉనికి లేకపోవడం, అధికారంలోకి స్వయంగా వచ్చే అవకాశాలు లేకపోవడం, ప్రత్యేక హోదా విషయంలో మాటతప్పడం వంటివి కొన్ని కారణాలు. రాష్ట్రంలోని ఒక పార్టీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే ఆ పార్టీ రాష్ట్రంలో ఓడిపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆలోచనలు, బహిరంగ పొత్తు లేకుండా ఏదో ఒకపార్టీతో లోపాయికారీ పొత్తు పెట్టుకుంటే పరిస్థితులు ఎలా ఉంటాయి అన్న ఆలోచనలు బిజెపి పెద్దల బుర్రలు తొలిచేస్తున్నాయి అన్నది వినిపిస్తున్నవార్త. కమ్యూనిస్టు, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, జాతీయ పార్టీలు ఉన్నా అవి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవు. ఆ పార్టీలతో పొత్తులు ఎవరికీ ఇష్టం ఉండదు. అలాంటి పొత్తుల గురించి మాట్లాడుకోవడం అంటేనే ఏదో తెలియని ఇబ్బంది కనపడుతుంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో మిగిలింది మూడు పార్టీలే. అందులో జనసేన ఒంటరిగా పోటీ చేసే సాహసమే చేయదు. బిజెపితో పొత్తులో ఉండి కూడా టిడిపితో బహిరంగ పొత్తునుప్రకటించింది. జనసేన, బిజెపితో ఇప్పుడు కలిపి లేదని అటు వాళ్లు చెప్పడం లేదు. ఇటు బిజెపి నుండి జనసేన బయటకు వచ్చిందని వీళ్లు బహిరంగంగా చెప్పడం లేదు. అంతేకాక బిజెపిని కూడా టిడిపి, జనసేన కూటమిలోకి తీసుకువచ్చి వైసీపీకి బుద్ధిచెప్తామని జనసేన నాయకుడు ఇంకా అక్కడక్కడ అంటూనే ఉన్నారు. ఇంకో విషయం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో బలంగా ఉన్న టిడిపి, వైసిపిలు, ఎన్డీయే కూటమిలో గాని, ఇండియా కూటమిలో గాని బహిరంగంగా లేవు. ఏ కూటమితోనైనా లోపాయికారీ ఒప్పందం ఏమైనా ఉందేమో తెలియదు. అయితే రాష్ట్రంలోని జనసేన, టిడిపి, వైసీపీలు బిజెపితో పొత్తుకు సిద్ధంగా ఉన్నాయని ఆ పార్టీల అదినాయకుల మాటలను బట్టి తరచూ ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దలను కలుసుకోవడం చూస్తే అనిపిస్తుంది. అయితే అందరి మాటలు వింటున్న బిజెపి పెద్దలు ఎవరికి స్పష్టంగా ఏమిచెప్పినట్లు కనపడటం లేదు. గతంలో కేవలం జనసేన మాత్రమే బిజెపితో చేతులు కలిపింది అనుకుంటే ఇప్పుడు టిడిపి పిలక కూడా బిజెపి చేతిలోనే ఉంది. వైసీపీ పిలక మొదటి నుంచి బిజెపి చేతుల్లోనే ఉంది. మూడు పార్టీలు ఏవిధంగా చూసినా బిజెపిపెద్దల దగ్గర పూర్తిగా తలదించుకొని ఎస్ బాస్ అని తల ఊపడంతప్ప రాష్ట్రం గురించి ప్రజల సమస్యలగురించి, ప్రాజెక్టుల గురించి తలెత్తి అడిగే పరిస్థితులు పూర్తిగా మంట కలిసిపోయాయని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో రెండు పార్టీలలో ఏ పార్టీ



అధికారంలోకి వచ్చినా మరోఐదేళ్లు ఇప్పుడున్న పరిస్థితులకుభిన్నంగా పరిస్థితులుండవు అన్నది మాత్రం స్పష్టం. ఆయా పార్టీల అదినాయకులను ముద్దాయిలుగా ముద్రవేసి వాళ్లపికలు చేతిలో పెట్టుకొన్న బిజెపి పెద్దల ముందు మిగిలిన పార్టీల నాయకులు చేయగలిగింది ఏమీ లేదు. కేంద్రానికి అనుకూలమైన మరో ముఖ్య అంశం 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది అన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా లోక్‌సభ సీట్లు తగ్గిపోతాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లుపెరుగుతాయి. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం ఏర్పాటులో ఉనికిని కోల్పోతాయి లేదా ఆ ఉనికి నామమాత్రం అవుతుంది. ఈ పరిస్థితులలో ఇప్పుడు ఐదు కోట్ల ఆంధ్రులు చేయగలిగింది ఏమిటి? ప్రతి ఒక్క ఆంధ్రుడు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. దేశంలో గాని, రాష్ట్రంలో కాని అధికార, ప్రతిపక్షాలు కుర్చీల కోసం పోరాటమే గాని ప్రజాహితపాలన, ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదు. అయితే ఇక్కడ ఒక్క విషయం ప్రతి ఆంధ్రుడు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరంఉంది. ఇప్పుడురాష్ట్రం చాలా క్లిష్టపరిస్థితులలో ఉంది. ఆ దుస్థితి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవడం పూర్తిగా ఓటరుల చేతిలోనే ఉంది. మనం ఓట్లు వేయకుండానే ప్రస్తుత పాలకులు అక్కడ కూర్చున్నారా? మన రాజ్యాంగం ఐదేళ్లకు ఒకసారి మనకు 'ఓటు' అనే వజ్రాయుధాన్ని మన చేతిలో పెట్టింది. దీన్నిదుర్వినియోగం చేస్తున్నాం. పైగా ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరు మంచోళ్లు, అందరూ అంతే అని ఎదురు దాడికి దిగుతున్నాం. ఓటర్లు ఒకటి ఆలోచించాలి. నేడు ఏ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రతి నియోజకవర్గానికి 30 నుంచి 40 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కులం, మతం, పార్టీ, ప్రాతిపదికన రెండు, మూడు పార్టీల అభ్యర్థులను మాత్రమే చూస్తున్నాం తప్ప మిగిలిన వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వారిలో ప్రజాసేవకు జీవితం అంకితం చేసిన వారు ఎందరోఉంటున్నారు. మనం వారిని గుర్తిస్తున్నామా? చదువుకున్న వారు కూడా అదే పరిస్థితి. నేను నా కుటుంబం ఓటేస్తే వాళ్లు గెలుస్తారా? మా ఓట్లు వృధాఅవుతాయి. అని రాజకీయ పార్టీలు ఎలాంటి వారిని నిలబెట్టినా పార్టీలను, కులాలను చూసి ఓటేయడం గత 40 సంవత్సరాలుగా ఒక చెడు అలవాటైపోయింది. అందువల్లనే ప్రజాసేవకులు, నిజాయితీపరులు, నిస్వార్థపరులు అసలు ఎన్నికల్లో పోటీ చేయాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయి. డబ్బు, కండ, బలం గలవారికి టికెట్లు ఇస్తున్నాయి పార్టీలు. పూర్వపు చరిత్ర చూస్తే గతంలో ఎంతో మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొంది, మంచి పాలన అందించారు. ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులు గెలుపుమాట దేవుడెరుగు. అసలు పోటీచేయాలని ఆలోచించేందుకే సాహసం చేయాల్సివస్తుంది. ఎక్కడైనా స్వతంత్ర అభ్యర్థి గెలిస్తే ఆ అభ్యర్థి అంతకుముందు ఒక పార్టీ అభ్యర్థి అయి సీటు రాక రెబల్‌గా పోటీ చేసి గెలిచిన సందర్భాలే తప్ప స్వతంత్రంగా గెలిచిన వారు ఎవరూలేరు. అంటే ఓటర్‌స్థాయి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. అయినా సమాజ అభ్యుదయవాదులు ఎప్పుడూ పోటీ చేస్తూనే ఉంటారు. ఓటర్లు ఇప్పుడు అలాంటి మంచి వారిగురించి, రాష్ట్రం గురించి ఆలోచించాల్సిన సమయం అత్యవసరమైంది. ప్రతిఒక్క ఓటరు ఆలోచించి, ఇతరులను ఆలోచింపచేసి పార్టీలకు కులాలకు, మతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఇతర తాయిలాలకు లొంగకుండా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంచి వారికే ఓటేయ్యాలి. ●

# అఫ్ఘానిస్థాన్‌లో మూడోసారి భూకంపం!

**కాబూల్, అక్టోబరు 15:** పేదరికంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అఫ్ఘానిస్థాన్‌ను వరుస భూకంపాలు భయపెడుతున్నాయి. తాజాగా ఆదివారం మూడోసారి భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత భూకంపలేఃనిపై 6.3గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో ఇది చోటుచేసుకొంది. హెరాత్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో దాదాపు 8 కిలోమీటర్ల ఉపరితలం కింద ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూకంపంలో ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. ఈ నెల 7న హెరాత్ ప్రావిన్స్‌లో వచ్చిన భూకంపానికి ఇప్పటికే 2 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశ చరిత్రలోనే అత్యంత తీవ్రమైన భూకంపాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచింది. ఈ భూకంపంలో ప్రాణా లు కోల్పోయిన వారిలో 90 శాతం మంది పిల్లలు, మహిళలే. ఈ భూకంప కేంద్రం ఉన్న జెండాజెన్ జిల్లాలో 1,200 మందికిపైగా మరణించారు. ఇక 11న తేదీన మరోసారి 6.3 తీవ్రతతో ఇక్కడ భూకంపం వచ్చింది. ఈ దెబ్బకు వందల సంఖ్యలో ఇళ్లు నేల మట్టం అయ్యాయి. పాఠశాలలు, హెల్త్ క్లినిక్‌లు, గ్రామంలోని కీలక కార్యాలయాలు కూడా ఈ భూకంపంలో దెబ్బ తిన్నా యి. ఇక్కడ సహాయక చర్యల్లో కూడా తీవ్రజాప్యం జరుగుతోంది. తొలిసారి భూకంపం సంభించినప్పుడు.. బాధితులను ఆదుకోవడానికి ఎవరూ రాలేదు. స్థానికులే తమ ప్రయత్నాలు చేసి.. క్షతగాత్రులను శిథిలాల కింద నుంచి వెలికితీశారు.



# దేశంలో కరోనా తాజా కేసులు - 27

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 27 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,588కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,211మంది కోలుకోగా 340మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,782కి చేరగా,80,23,146మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,358కి చేరింది.అందులో 68,35,292మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

# త్రిశూల వ్యూహంతో ఇజ్రాయెల్





## హమాస్‌ను తుడిచిపెట్టడమే తొలి లక్ష్యం

## కొనసాగుతున్న ఉగ్రవాదుల మెరుపు దాడులు..

## తిప్పికొడుతున్న ఇజ్రాయెల్ సైనికులు

## సరిహద్దుల్లో భారీగా మొహరించిన ఉభయపక్షాల దళాలు

**జెరూసలెం, అక్టోబరు 15:** ఇజ్రాయెల్ ఆకస్మిక మెరుపు దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు వేల సంఖ్యలో ఇజ్రాయెలియన్లను హతమార్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైతం పాలస్తీనా మెరుపుదాడులకు దిగింది. అయితే ఇజ్రాయెల్ భారీ స్కెచ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. హమాస్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి పూర్తి స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లను తుడిచిపెట్టాలనే లక్ష్యంతో ఇజ్రాయెల్ ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. అదే సమయంలో విపరీతమైన భూతల దాడులతో గాజా నగరాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకురావడానికి చూస్తున్నట్లు తెలుస్తోంది.
మొత్తంగా హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించడం, హమాస్ నాయకత్వాన్ని తుదముట్టించడం, గాజాను స్వాధీనం చేసుకోవడం.. ఇలా త్రిశూల వ్యూహంతో ఇజ్రాయెల్ ముందుకు సాగుతోంది. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే గాజాపై భూ, వాయు, సముద్ర మార్గాల ద్వారా ఏకకాలంలో దాడులు చేసేందుకు సిద్ధం అవుతోంది. 2006 తర్వాత ఇజ్రాయెల్ చేస్తున్న భారీ ఆపరేషన్ ఇదే. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు మూడు మార్గాల్లో దాడికి ఉన్నామని ప్రకటించింది. ఆ దేశ సైన్యం గాజా సరిహద్దు వెంట పెద్ద సంఖ్యలో సైనికులను మోహరించి, చివరి కమాండ్ ఆదేశాల కోసం ఎదురుచూస్తోంది. హమాస్‌ను నాశనం చేయడం, వారి చేతిలో మరణించిన ప్రతి ప్రాణానికి వడ్డీతో సహా తిరిగి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఐడిఎఫ్ ప్రధాన ప్రతినిధి డేనయల్ హగారి స్పష్టం చేశారు. హమాస్‌లకు కంచుకోటగా ఉన్న గాజా తొలుత బాంబులతో దెబ్బతీసి హమాస్ ఉగ్రవాదులను మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా దెబ్బతీసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

### సరిహద్దుల్లో 30 వేల మంది సైన్యం..

ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లోని గాజా సరిహద్దులో 30 వేల మంది సైనికులను మోహరించింది. వారు ముఖ్యమైన గ్రౌండ్ ఆపరేషన్‌కు ప్రణాళిక చేస్తున్నారు. ఇప్పటికే 10 వేల మంది సైనికులు గాజాలో అడుగుపెట్టారు.

### గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కి ఐరోపా సమాఖ్య హెచ్చరిక

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి సంబంధించి హింసాత్మక దృశ్యాలతో యూట్యూబ్ ఉన్న విషయాన్ని ఐరోపా సమాఖ్య గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ దృష్టికి తీసుకెళ్లింది. వీటిని తక్షణం తొలగించాలని కోరింది. నిబంధనలు పాటించని పక్షంలో సంస్థపై జరిమానా విధించాలి వస్తుందని కూడా హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి సంబంధించి హింసాత్మక అసత్య కంటెంట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అనేక అవాస్తవ కథనాల తాలూకు విడియోలు వైరల్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐరోపా సమాఖ్య అప్రమత్తమైంది. వివిధ ఆన్‌లైన్ వేదికలపై దృష్టి సారించింది. వీటి వ్యాప్తికి కారణమవుతున్న ఎక్స్ పై ఇయు ఇప్పటికే దర్యాప్తు మొదలెట్టింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృ సంస్థ మెటాను కూడా హెచ్చరించింది.
ఈ నేపథ్యంలో తాజాగా గూగుల్ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్‌ను కూడా ఇయు హెచ్చరించింది. హింసాత్మక, అవాస్తవ కంటెంట్ యూట్యూబ్‌లో వైరల్ అవుతోందంటూ పేర్కొంది. ఇలాంటి కంటెంట్ వ్యాప్తికి కట్టడి చేసేందుకు ఇయు తెచ్చిన డిజిటల్ చట్టాన్ని గురించి కూడా తన లేఖలో ప్రస్తావించిన ఇయు వీటి కట్టడికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ విషయంలో కంపెనీ అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి కంటెంట్‌ను తొలగించాలని హెచ్చరించింది. కచ్చితంగా ఇయు నిబంధనలకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది.
మైనర్ల గోప్యత, భద్రత దృష్ట్యా ఈ కంటెంట్ వ్యాప్తికి తక్షణం అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి అవసరమైతే ప్రభుత్వ అధికారులు, యూరోపోల్‌ను కూడా సంప్రదించాలని సూచించింది. ఈ విషయాన్ని సుందర్ పిచాయ్‌తోపాటూ యూట్యూబ్ సిఇఒకు కూడా స్పష్టం చేసింది. 'ఇయులో మీ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిచస్తున్న లక్షలాది మంది పిల్లలు, టినేజర్లను రక్షించేందుకు కంటెంట్ విషయంలో మీ కంపెనీ నిర్దుష్ట నిబంధనలు పాటించాలి' అని లేఖ ద్వారా తెలియజేసింది. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే జరిమానా కూడా వేస్తామని హెచ్చరించింది.



ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి వచ్చిన భారతీయులు

## అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్‌కు

# 25-35 స్థానాలు ఖాయం

### ● మిజోరం ముఖ్యమంత్రి జోరంతంగా

**ఐజ్వాల్, అక్టోబరు 15:** మిజోరాం అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ మిజో నేషనల్ ఫ్రంట్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోరంతంగా ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 40 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ 25 నుంచి 35 సీట్లు గెలుచుకుంటుందని చెప్పారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తమ పార్టీ ఊడ్చేసిన రీతిలోనే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ చతికిలపడుతుందని పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జోరంతంగా జోస్యం చెప్పారు.



'అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో మేము చాలా బిజీగా ఉన్నాం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి, తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని గట్టి నమ్మకంతో ఉన్నాం. మా పార్టీ 25 నుంచి 35 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేస్తున్నాను. కాంగ్రెస్‌కు ఒకటి రెండు సీట్లు వచ్చినా అది లక్కీనే. అది కూడా రాకపోవచ్చు. బిజెపికి సైతం రెండు సీట్లు వస్తే రావచ్చు. అది కూడా రాకపోయే అవకాశం ఉంది. ఎన్నికల్లో మాకు జోరం పీపుల్‌స మూమెంట్ (జెపిఎం) ప్రధాన ప్రత్యర్థి. ఆ పార్టీ 10 సీట్లు గెలుచుకుంటే లక్కీనే. ఆ ప్రకారం చూసినప్పుడు మేము ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి' అని జోరంతంగా తెలిపారు. కొవిడ్ సమయంలో కూడా మిజోరం అభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడిందని అన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్నామని, దురదృష్టవశాత్తూ కోవిడన మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికపరమైన ఆటుపోట్లు తలెత్తాయని, ఈ సమయంలో కూడా తాము శక్తివంచన లేకుండా రాష్ట్రంలో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు.

### వరుసగా రెండోసారి..

కాగా, 2023 ఎన్నికల్లో కూడా గెలిచి వరుసగా రెండోసారి అధికారం చేపట్టాలని ఎంఎన్‌ఎఫ్ పట్టుదలగా ఉంది. మిజో శాంతి ఒప్పందంపై అప్పటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ సంతకం చేసిన తర్వాత 1987లో మిజోరం రాష్ట్రం ఆవిర్భవించింది. అప్పటి నుంచి మూడుసార్లు ఎంఎన్‌ఎఫ్ అధికారం చేపట్టింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్ 26 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 5 సీట్లు, బిజెపి ఒక సీటు గెలుచుకుంది. జెపిఎం 8 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది.

## తమిళనాట 11 జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం



**పెరంబూర్ (చెన్నై), అక్టోబరు 15:** దక్షిణ తమిళనాడు ప్రాంతంలో నెలకొన్న ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలోని 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఆ ప్రకారం.. అరియలూరు, పెరంబలూరు, తిరుచ్చి, దిండుగల్, తేని, కారైక్కాల్, కోయంబత్తూరు జిల్లాల్లోని కొండ ప్రాంతాలు, తిరువారూర్, తంజావూర్, పుదుకోట, నాగపట్టణం తదితర జిల్లాల్లో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందన్నారు. రాజధాని నగరం చెన్నైలో ఆకాశం మేఘావృతంగా ఉంటూ, కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

# గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆక్షేపణీయం

## ఆత్మరక్షణ పరిధి దాటి కొనసాగుతున్నాయి : చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ ఆరోపణ



**బీజింగ్, అక్టోబరు 15:** గాజాపై ప్రతిదాడికి దిగిన ఇజ్రాయెల్ చర్యను చైనా తీవ్రంగా తప్పుబట్టింది. ఇజ్రాయెల్ తమ రక్షణకు మించి గాజా పౌరులపై దాడులు కొనసాగిస్తోందని ఆరోపించింది. ఇజ్రాయెల్ తమ ఆత్మరక్షణ పరిధికి మించి దాడులు చేస్తోందని ఆరోపించింది. గాజా పౌరులపై ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలని కోరింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. గాజా-ఇజ్రాయెల్ మధ్య శాంతి నెలకొనడమే తాము కోరుకుంటున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు. గాజాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను ఆయన వ్యతిరేకించారు. 'గాజా పౌరులపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను నిలిపివేయాలి. శాంతియుతంగా చర్చిస్తేనే.. ఈ వివాదానికి సరైన పరిష్కారం లభిస్తుంది. ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో ఇతర దేశాలు సంయమనం పాటించాలి. అలాగే పాలస్తీనా సమస్యలపై ఐక్యరాజ్య సమితి తన వంతు పాత్ర వహించాలి' అని అన్నారు.
ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై సౌదీ అరేబియా మంత్రి ప్రిన్స్ బిన్ ఫర్హాద్‌తో చైనా నేతలు మాట్లాడిన తర్వాత వాంగ్ యీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ పరిస్థితిని మరింత తీవ్రం చేయకుండా.. వీలైనంత త్వరగా శాంతి చర్చలు జరపాలని వాంగ్ యీ సౌదీ అరేబియా నేతకు సూచించినట్లు చైనా విదేశాంగమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో వచ్చే వారం చైనా రాయబారి ఇరాన్, సౌదీ అరేబియాల్లో పర్యటించనున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.
అంతేకాకుండా.. ఇజ్రాయెల్-హమాస్ వివాదం మరింత విస్తరించకుండా నిరోధించేందుకు చైనా సహకారాన్ని అమెరికా కోరినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. పాలస్తీనాకు స్వతంత్రత కల్పించినప్పుడే ఈ పరిస్థితి మారుతుందని చైనా హమాస్ దాడులకు మద్దతుగా మాట్లాడింది. తమ దేశంపై హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడులను బీజింగ్ స్పష్టంగా ఖండించక పోవడంపై చైనాలోని ఇజ్రాయెల్ రాయబారి కార్యాలయం తీవ్ర నిరావ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో 80 లక్షల ఎకరాల్లో సాగు

## సకాలంలో అందుబాటులో విత్తనాలు

## ఎరువులు 18.64 లక్షల టన్నుల అవసరం

## ఒక్క యూరియా 9.8 లక్షల టన్నులు

## వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ప్రస్తుతం వానాకాలం పంటల సాగు సీజను ముగియనుండగా, మరోపక్క యాసంగి సాగు ప్రారంభం కానుంది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ యాసంగి ప్రణాళికను సిద్ధం చేసింది. రానున్న యాసంగి సీజనులో వివిధ సాగు నీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరాను పరిగణలోకి తీసుకుని తెలంగాణ వ్యాప్తంగా 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయాలని లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఉంది. ఇందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. గత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 74 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు పండించారు. దీని కంటే రానున్న యాసంగి సీజనులో అదనంగా మరో 6 లక్షల ఎకరాల్లో మొత్తంగా 80 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను యాసంగి పంటల సాగుకు అవసరమైన విత్తనాలను అందుబాటులోకి ఉంచేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది. యాసంగిలో విత్తనాలను ఉంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది. రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టింది. ఇందుకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా తెలంగాణలో విత్తనాల నిల్వల వివరాల సమాచారాన్ని సేకరిస్తోంది. విత్తనాలకు ఎక్కడా కొరత లేకుండా నాటే సమయానికి అందుబాటులో ఉంచేందుకు సిద్ధమవుతోంది. మరోపక్క ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి.
ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా తప్పనిసరిగా వినియోగిస్తారని కేంద్రానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేయడంతో 9,2 లక్షల టన్నులను కేటాయించింది. కాగా రాష్ట్రంలో వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఇప్పటికే ఒక ప్రతిపాదన చేసింఇత. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని చెబుతోంది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని పేర్కొంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చువుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుందని, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయలు ఖర్చువుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చని తేల్చిచెప్పింది.



ఆదివారం న్యూఢిల్లీ లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# మరో వారం మండే ఎండలే


## 34 నుండి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి నైరుతి రుతు పవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించడంతో సహజంగానే వాతావరణం చల్లగా ఉంటుంది. కానీ చలికాలంలో క్రమంగా తగ్గాల్సిన ఉష్ణోగ్రతలు ఎండా కాలం మాదిరి పెరుగుతుండటంతో ఎండలు మంట పెడుతున్నాయి. సగటున 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో రాష్ట్రంలో వాతావరణం వేసవి సీజన్‌ను తలపిస్తోంది. అయితే మరో వారం రోజులు మండే ఎండలు తప్పవని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో గరిష్టంగా 34 నుండి 37 డిగ్రీల వరకూ, కనిష్టంగా 18 నుండి 21 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని తెలిపింది. అదే గ్రేటర్ హైదరాబాద్‌లో గరిష్టంగా 33 నుండి 35 డిగ్రీలు, కనిష్టంగా 20 నుండి 22 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడిం చింది. కాగా గత 24 గంటల్లో అత్యధికంగా ఆదిలాబాద్‌లో గరిష్టంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 21.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వివిధ ప్రాంతాల్లో నోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే భద్రాచలంలో గరిష్టంగా 34.6 డిగ్రీలు, కనిష్టంగా 25.5 డిగ్రీలు, హకీంపేట్‌లో 32.9 డిగ్రీలు, 21.1 డిగ్రీలు, దుండిగల్‌లో 33.5 డిగ్రీలు, 22.2 డిగ్రీలు, హన్మకొండలో 34.5 డిగ్రీలు, 22.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 32.9 డిగ్రీలు, 22.2 డిగ్రీలు, ఖమ్మంలో 35 డిగ్రీలు, 26.6 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.5 డిగ్రీలు, 24 డిగ్రీలు, మెదక్‌లో 34.6 డిగ్రీలు, 19.8 డిగ్రీలు, నల్లగొండలో 34.4 డిగ్రీలు, 23.2 డిగ్రీలు, నిజామాబాద్‌లో 35.3 డిగ్రీలు, 23.1 డిగ్రీలు, రామగుండంలో గరిష్టంగా 34.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 23.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.



గాజా-ఇజ్రాయెల్‌లో కొనసాగుతోన్న యుద్ధంలో యుద్ధ ట్యాంకు వద్ద సైనికులు

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ): దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అత్తిలి కాలువగట్టున ఉన్న విజయ చాముండేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారిని బాలాత్రిపుర సుందరి దేవిగా అలంకరించారు .కందుల ధర్మశాస్త్రీ , ఈశ్వరి కుసుమకుమారి దంపతులచే చండి హెూమం నిర్వహించారు .అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు జరిపారు .ఆలయ నిర్వాహకుడు కందుల సత్యనారాయణ అర్చకుడు కలగ కృష్ణ వంశీ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.అత్తిలి లోని ఐశ్వర్య దుర్గ , కనక దుర్గ ,సిద్దేశ్వరస్వామి , గోపాలస్వామి , తదితర ఆలయాలలో గల అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. .చలువ పందిళ్లు నిర్మించారు . ప్రతీ రోజు కుంకుమ పూజలతో పాటు , ప్రత్యేకంగా హెూమాలు నిర్వహిస్తారు. బల్లిపాడులో రాజ్యలక్ష్మి అమ్మ వారిని , ఆరవల్లి , మంచిలి గ్రామాలలో గల కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేకంగా అమ్మవారి మంటపాలనుకూడా ఏర్పటుచేసారు .

## యల్లారమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కారుమూరి



అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):మండపాకలో వెలిసిన యల్లారమ్మ అమ్మవారిని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో తణుకు మండల వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ బోడపాటి వీర్రాజు , ఆలయ సిబ్బంది, వేద పండితులు పూర్ణకుంభతో మంత్రికి స్వాగతం పలికారు. ఈరోజు దేవి నవరాత్రుల ప్రారంభం సందర్భంగా మంత్రి కారుమూరి యల్లారమ్మ అమ్మవారి కి విశేష పూజలు చేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా బోడపాటి వీర్రాజు ,ఆలయ సిబ్బంది అమ్మవారి తీర్థ ప్రసాదాలు ,అమ్మవారి పటంను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండపాక గ్రామ పెద్దలు , వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని హనుమాన్ చాలీసా

చాట్రాయి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : చంద్రబాబు నాయుడు ఆరోగ్యం మెరుగుపడాలని, అక్రమ కేసు నుండి వెంటనే బయటపడాలని కోరుకుంటూ చాట్రాయి మండలం మర్లపాలెం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం హనుమాన్ చాలీసా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ చాట్రాయి మండల అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, మర్లపాలెం గ్రామ ఉప సర్పంచ్ వెల్ది రాజారావు, ఓబిళ్ళనేని రామచంద్రరావు, వెల్ది రాంబాబు, వెల్ది అప్పారావు, సీతారామయ్య తదితరుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని ఎటువంటి అనారిక సమస్యలు రాకుండా భగవంతుడు కాపాడాలని కోరుకుంటున్నట్లు చిట్టిబాబు చెప్పారు. మంచి మనిషికి ఆంజనేయ స్వామి అండదండలు ఎప్పటికీ ఉ



ంటాయని చంద్రబాబు నాయుడుకు కూడా ఆయన ఆశీస్సులు అందిస్తారని ఆయన ఆకాంక్షించారు.


# జై జగజ్జనని...............


# దసరా వచ్చిందయ్యా

## ఊరు వాడ అమ్మవారికి పూజలు - తరలి వెళ్లిన ఆపాల గోపాలం




దసరా సందడి మొదలైంది దసరా వేషాలు దసరా మామూలు పెద్దగా కనబడకపోయినా అమ్మవారి నవరాత్రులు మాత్రం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి ప్రతి గ్రామంలోనూ







అన్ని పట్టణాల్లోనూ అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు ఆదివారం 10 గంటలు దాటిన తర్వాత పూజలు పెద్ద ఎత్తున చేశారు. ప్రతి పట్టణంలోనూ వివిధ సంఘాల వారు దసరా వేడుకలను ప్రారంభించి అమ్మవారి విగ్రహాన్ని నిలబెట్టారు. ఇందుకోసం అభిషేకాలు కుంకుమ పూజలు చేస్తున్నారు మార్కెట్లలో అమ్మవారి విగ్రహాన్ని నిలబెట్టి వార్షికంగా వచ్చి వేడుకలను వైభవ్వేత్తంగా జరుపుతున్నారు. దసరా సెలవులు ఇవ్వడంతో ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు కూడా తమ ఇళ్లకు వచ్చి పూజా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ప్రభాత వార్త...







## రాష్ట్రంలో న్యాయానికి సంకెళ్లు






పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి మార్క్ అక్రమాలు కొనసాగుతున్నాయని చంద్రబాబు అరెస్ట్ ఇందులో భాగమని అంతమాత్రాన తెలుగుదేశం పార్టీ బలహీన పడిపోతుంది అనే గుడ్డి నమ్మకంతో జగన్ ఉన్నారని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారుఆదివారం జరిగిన నిరసన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. న్యాయానికి సంకెళ్లు వేసి అన్యాయ పాలన జరుపుతున్నారని ఎద్దేవా చేశారు.

## యూనివర్సిటీ చిత్రాన్ని వీక్షించిన మంత్రి కారుమూరి .

అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):సినీ నటుడు ఆర్ నారాయణ మూర్తి నటించిన యూనివర్సిటీ చిత్రం వాస్తవాలను కళ్ళకు కట్టినట్టు చూపిందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు వెంకటేశ్వర థియేటర్ లో యూనివర్సిటీ సినిమా ప్రారంభ షోను ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల్లోని యూనివర్సిటీల్లో విద్యా విధానంలో అమలవుతున్న లోపాలు, కుట్రలు, ఉద్యోగాల పంపిణీలో చేస్తున్న మోసాలను, పేపర్ లీకేజీల వ్యవహారాన్ని ఉన్నది ఉన్నట్లుగా చిత్రీకరించారని అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి వంటి వాగ్దానాలతో మోసం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుగానే ఈ సమస్యలను గుర్తించి విద్యా విధానంలో మార్పులు చేసి తెలుగుతోపాటు ఇంగ్లీష్ బోధనను అందుబాటులో తీసుకొచ్చారని స్పష్టం చేశారు. ఏపీలో ని పాఠశాలల్లో డిజిటల్ విద్యా విధానాన్ని అందుబాటులో తీసుకురావడంతో పాటు విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్స్ ను అందజేశారని స్పష్టం చేశారు. అంతేకాకుండా సచివాలయం ద్వారా రెండున్నర లక్షల పైగా ఉద్యోగాలు కల్పించాలని అన్నారు.



## 1998 - 10 పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




ద్వారకా తిరుమల ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పెదవేగి లో 1998 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఏలూరులో అంబికా ఫ్లావర్స్ ఫంక్షన్ హాల్లో కలవడం జరిగింది. అలాగే తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆట పాటలతో తమ గతాన్ని నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రిన్సిపాల్ ఎం వి స్ స్ కె సూర్యారావు,ఆదినారాయణ, సత్యమూర్తి,పి శ్రీనివాసరావు,టీ ల్ స్, పూర్వ విద్యార్థులు వైస్సార్సీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వసంతాటి శ్రీనివాస్, గెడ్డం కృష్ణ, గంగాధరరావు,చార్లెస్ తదితరులు పాల్గొన్నారు


## భువనేశ్వరి కలిసిన తిమ్మాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు

ద్వారకా:తిరుమల ప్రభాతవార్త : మండలంలోని తిమ్మాపురం గ్రామ నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు ఆయుఆరోగ్యం తో మచ్చలేని నాయకుడిగా తిరిగి రావాలని చిన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయం లో చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల అవ్వాలని పూజలు నిర్వహించి రాజమండ్రి లో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ,కలసి శ్రీ స్వామి వారి ప్రసాదాలు అందజేసి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తూంపాటి పద్మవరప్రసాద్, షేక్ బాషా, పావులూరి మధుసూదనరావు, పొనుకుమాటి శ్రీ సంధ్య, కొత్తపల్లి సుబ్బారావు, వాసిరెడ్డి సునీల్, ఆచంట నాని,ఆచంట సుధీర్, పార్టీ మహిళా మణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైభవంగా శరన్నవరాత్రులు ప్రారంభం

ఆగిరిపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త. : ఆగిరిపల్లి మండలంలో ఆదివారం శరన్నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. స్థానిక మెట్లకొనేరు వద్ద గల శ్రీ కనకదుర్గ ఆలయంలో, శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ ఆలయంలో, సగర పేటలో ,రజక పేటలో, వడ్ల మాను కనకదుర్గ ఆలయంలో, తోటపల్లి , శోభనాపురం, అడ్డరోడ్డు ఆంజనేయస్వామి ఆలయం వద్ద, కనసనపల్లి మానసా దేవి ఆలయంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారికి అభిషేకం , కుంకుమ అర్చనలు వైభవంగా నిర్వహించారు. మెట్ల కోనేరు వద్ద గల కనకదుర్గాలయంలో చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రక్షిత మంచినీటి పథకం నేడే ప్రారంభం



(చీపురుగూడెం), చాట్రాయి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చీపురుగూడెం లో జల జీవన్ మిషన్ నిధులతో నిర్మాణం చేసిన రక్షిత మంచినీటి పథకం సోమవారం ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ పేరుతో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా చీపురుగూడెం శివారు మంగపేట గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకుతో పాటు పైపులు నిర్మాణానికి 35 లక్షలు నిధులు మంజూరు కావడంతో పనులు పూర్తి చేశారు. దీంతో ఆ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అంటున్నారు. ట్యాంక్ నిర్మాణంతో పాటు పైపులైన్ పనులు కూడా పూర్తి కావడంతో సోమవారం నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు చేతులమీదుగా ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేశారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకుగాను బోరును కూడా వేయి అడుగులు పైగా లోతు వేసి ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. చీపురుగూడెం సర్పంచ్ ఓబిళ్ళనేని సరోజిని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వసంతరావు, చీకటి శ్రీనివాసరావు తమ గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. మెట్ట ప్రాంతమైన చీపురుగూడెం గ్రామంలో తాగునీటి సమస్య నివారణకు ప్రభుత్వం తీసుకున్న చొరవ హర్షనీయమన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని పూజలు

నర్సాపురం రూరల్ ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్ట్ కి నిరసనగా మరియు చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా వుండాలని కోరుతూ నర్సాపురం లో వెంచేసి వున్న చిట్టితల్లి అమ్మవారి ఆలయం లో లలితా సహస్రనామం మరియు హనుమాన్ చాలీసా పారాయణం చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సిరిగినేడి రాజ్యలక్ష్మి.

ఈ కార్యక్రమం లో వలవల సావిత్రి,బండి స్వర్ణలత,రంగినీడి భరణి,పుప్పాల ఉషాకమల్,మల్లంపల్లి పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో దసరా మహెూత్సవాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ, మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం దసరా మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీనూకాలమ్మ వారి ఆలయంలో అమ్మవారు స్వర్ణకవచాలంకృత నూకాంబికగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ నేతృత్వంలో పట్టణ ప్రముఖులు బంగారు సూర్యనారాయణ, శివలక్ష్మి, కారింగుల రామకృష్ణమూర్తి –రామనాగరత్నం దంపతులచే దసరా మహెూత్సవాల కలశ స్థాపన జరిగింది. డాక్టర్ రాజాన సత్యనారాయణతో కూడిన ఆలయ కమిటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పోలవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ కమిటి చైర్మన్ తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తిరుపతి త్రిపుర రమేష్, భోగవిల్లి గణేష్, సాయికుమారి, పోలుపర్తి దుర్గారావు, వీరలక్ష్మి దంపతులు అంతరాలయ పూజల్లో పాల్గొని అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ప్రసాద వితరణకు సహకరించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కేఎల్ఎన్.ధనకుమార్ దసరా ఉత్సవాలను వివరించారు. బుట్టాయగూడెం అభయాంజనేయ భజన సమాజం వారిచే రాత్రి భజన కార్యక్రమం జరిగింది.



## ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

చాట్రాయి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తిరువీధి శ్రీనివాసరావు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందినట్లు చాట్రాయి ఎస్ఐ స్వామి చెప్పారు.

# చదవటం ఇష్టంగా మార్చుకోవాలి

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయం నందు దసరా సెలవులు సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలపై అవగాహన కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా"పుస్తకాలను చదవడం మాకిష్టం" అనే కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు చేత కథలు పుస్తకాలు చదివించడం జరిపారు. తదనంతరం బార్క్ సీనియర్ శాస్త్రవేత్త సుబ్బారావు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య దశలోనే పుస్తకాలను చదవడం అలవాటు చేసుకొనుట ద్వారా ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు ఏర్పడతాయని జ్ఞాన పూర్ణులవుతారని, అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు మేధావులు అవుతారని, శాస్త్రం పరిశోధనలు గురించి కథల రూపంలో వారికి వివరించారు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ ,వేమన పద్యాలు సుమతీ శతకాలు , సాఫ్ట్ లైన్ కంప్యూటర్స్ సుధీర్ మోహన్ "అబుబెన్ ఆడమ్" కథలు పిల్లలకు వివరించారు . డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ



కార్యక్రమంలో కొప్పర్తి విజయ్ కుమార్, జీవన్ కుమార్, సూర్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాలు ఈనెల 24వ తారీఖు వరకు జరుగుతాయని పిల్లలందరూ పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కె.జే.ఎస్.ఎల్ కుమారి తెలిపారు.

## మన చేతిలోనే మన ఆరోగ్యం

# నెగ్గిపూడిలో జిల్లాస్థాయి ప్రపంచ చేతులు పరిశుభ్రత కార్యక్రమం

పెనుమంట్ర, అక్టోబర్–15, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి గ్రామ పంచాయతీలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్–డే వేడుకలు సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్ దొర మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయిలు ఖర్చు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం పేదరికంతో ఏ వ్యక్తి వైద్యం అందక మరణించ కూడదని, అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఉప సర్పంచ్ బాలసాయిరెడ్డి మాట్లాడుతూ భోజనానికి ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.మన ఆరోగ్యం మన చేతులలో ఉందని చేతుల శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పరిశుభ్రంగా చేతులు ఎలా కడుక్కోవాలో శిక్షణ ఇచ్చారు, మానవహారంగా ఏర్పడి పరిసరాలు



పరిశుభ్రతపై, మరుగుదొడ్ల వినియోగంపై పలు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, మహిళా పోలీస్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు కనకదుర్గ, భవాని, ఆయాలు, వాలంటీర్లు, జూనియర్ అసిస్టెంట్ గోవిందరావు, ఆశ వర్కర్లు,పారిశుధ్య సిబ్బంది, పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో విజయ దశమి సంబరాలు

పెనుమంట్ర అక్టోబర్ 15 ప్రభాతవార్త: దసరా పండగ సందర్భముగా మండలంలోని మార్టేరు వివేకానంద స్కూల్ నందు దసరా పండుగ పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మల కొలువు, కోలాటం, నవదుర్గల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్స్ గుడిమెట్ల రామారెడ్డి, కొనాల శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు వి సత్యహరి, బి తులసి, వి . బాల మాణిక్యం, కె రాజేశ్వరి, వి సుందరి, కె యశ్వంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# అబ్దుల్ కలాం జయంతి

అత్తిలి –అక్టోబర్ 15( ప్రభాత వార్త ): శాస్త్రవేత్తగా , రాష్ట్రపతి గా విశేష సేవలు అబ్దుల్ కలాం అందించారని అత్తిలి శాఖాగ్రంధాలయాధికారి డి .కృష్ణారావు అన్నారు .అత్తిలి గ్రంధాలయంలో కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసారు .విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి , నీతి కథలు చెప్పించారు .రాష్ట్ర చిహ్నాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు .రిటైర్డ్ గ్రంధాలయాధికారి గంధం శేషావేంద్రరావు , బండి నాగేశ్వరరావు పి .వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# స్థిరాస్తులు కొనుగోలు చట్ట బద్ధత కలిగి ఉండాలి .

అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):స్థిరాస్తులు కొనుగోలు చట్టబద్రత కలిగి ఉండాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. తణుకు లోని శ్రీశ్రీ విజ్ఞాన కేంద్రంలో ఉచిత న్యాయ సలహాలను ప్రజలకు ఇచ్చినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు లాభాల కోసం ఆస్తులను అమ్ముతూ ఉంటారని అన్నారు. సేరాస్తులను కొనుగోలు చేసేవారు ముందుగా ఆస్తులకు చట్టపరమైన దస్తావేజులు ఉన్నవి లేనిది పరిశీలించాలని లేకపోతే న్యాయవాది సలహాతోను ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని మునిస్వామి తెలిపారు ,రిజిస్టర్ అయిన ఆస్తులన్నీ చట్టబద్రత కలిగి ఉంటాయని అనుకోవడం సరైనది కాదని మునిస్వామి తెలిపారు. స్థిరాస్తి విషయములో అమ్మే వారికి ఆస్తిపై ఎటువంటి హక్కు ఉన్నది అనేదాన్ని ముందుగా తెలుసుకోవాలని మునుస్వామి అన్నారు .చట్టబద్ధత లేని సిరాస్తులను కొంటే భవిష్యత్తులో అనేకమైన ఇబ్బందులు గురవుతామని



తెలిపారు . స్టీరాస్తులు , లిటిగేషన్ ఉన్న ఆస్తులు వలన అనేక సమస్యలను గురి అవుతానని మనశ్శాంతి ఉండదని చట్టబద్ధత కలగదని డబ్బు సమయం వృధా అవుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని అప్పుడే సమస్యలు లేకుండా ఉంటారని మునిస్వామి అన్నారు.

# మంచిలి లో జనసేన కార్యక్రమం


అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):అత్తిలి మండలం మంచిలి గ్రామంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం లో తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు గారు పాల్గొన్నారు. విడివాడ రామచంద్రరావు ప్రతి ఇంటికి వెళ్లి పవన్ కళ్యాణ్ అశయాలు ,సిద్ధాంతాల్ని చేసిన సేవా కార్యక్రమాలు ప్రతి ఇంటికి తెలియజేశారు. మంచిలి గ్రామం నుండి 50 మంది విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. అత్తిలి మండల అధ్యక్షులు దాసం ప్రసాద్, అత్తిలి మండల కమిటీ నాయకులు అత్తిలి టౌన్ కమిటీ జనసేన పార్టీ నాయకులు మంచిలి జనసేన పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు నివాళులర్పించారు. తణుకు పట్టణం జడ్పీహెచ్ బాలురు హై స్కూల్ వద్ద కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ'మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఎపీజే అబ్దుల్ కలాం జన్మదినం రక్షణ రంగానికి చాలా చారిత్రాత్మకమైన్నారు. అబ్దుల్ కలాం దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. దేశాన్ని సమర్థవంతంగా మార్చేందుకు కలాం కృషి చేశారని మంత్రి కొనియాడారు. దేశ ప్రజలకు అబ్దుల్ కలాం స్ఫూర్తిగా నిలుస్తారు అని అన్నారు. భారతదేశాన్ని బలమైన, సంపన్నమైన, సమర్థవంతమైనదిగా మార్చడంలో తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కలాం జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం అని గుర్తు చేసుకున్నారు. స్వయం–ఆధారిత బలమైన దేశాన్ని నిర్మించాలని కలలు కన్న వ్యక్తి అబ్దుల్ కలాం మని అన్నారు. మాతృభూమి సేవ కోసం కలాం తన జీవితమంతా అంకితం చేశారని.. ఆయన సహకారం ఎప్పటికీ మరువలేనిదన్నారు. తమిళనాడులోని రామేశ్వరం నుండి వచ్చిన డాక్టర్ కలాం ఒక ఆదర్శప్రాయమైన వ్యక్తి, ప్రతి తరానికి స్ఫూర్తి , రోల్ మోడల్గా నిలిచిపోయారన్నారు. అతను గొప్ప విజనరీ నాయకుడు.. కలాం ఎల్లప్పుడూ విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపగలిగారిని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మను దర్శించిన ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు, అక్టోబరు 15, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు శివారులో వేంచేసియున్న శ్రీముత్యాలమ్మ వారిని ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మతంలో దసరా ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ఆరాధించడం జరుగుతుందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు భక్తులపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే వాసుబాబు తెలిపారు. అనంతరం ఉంగుటూరులోని భీమేశ్వరస్వామివారి దేవస్థానంలోని శ్రీ పార్వతి దేవీ శరన్నవరాత్ర మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.



# 19న తాడిపత్రిలో పండ్ల తోటల రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి : ఏపీఆర్ఎస్



ప్రభాతవార్త–ఏలూరు :ఈ నెల 19న అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరుగుతున్న పండ్ల తోటల రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక అన్నే భవనంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షలు ఎకరాల్లో మామిడి, అరటి, బత్తాయి, నిమ్మ, బొప్పాయి, జామ, సపోటా, డ్రాగన్, ఖర్జూర, కర్బూజా, దానిమ్మ, పుచ్చకాయ వంటి అనేక రకాల పండ్ల తోటలను రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా అంతు చిక్కని వైరస్ లతో పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండ్ల తోటల రైతులకు పంటల బీమా పథకం అమలు కావడం లేదన్నారు. మరోవైపు మార్కెట్ సౌకర్యం లేక గిట్టుబాటు ధరలు రాక నిల్వ చేసుకునే అవకాశం లేక పండిన పంటలు దెబ్బతిని నష్టపోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా పరిధిలో మామిడి, నిమ్మ వేలాది ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారని కనీస ధరలు రాక తోటలు తొలగించుకోవాల్సి వస్తోందని చెప్పారు. పండ్ల తోటల రైతులకు కనీస మద్దతు ధరలు ప్రకటించి అమలు చేయాలని కోరారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించాలన్నారు. పంటల బీమా వర్తింప చేయాలని కోరారు. పండ్ల తోటల రైతులకు లబ్ధి చేకూరేలా సహకార రంగంలో ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పాలని కోరారు. పండ్ల తోటల రాష్ట్ర సదస్సులో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని కోరారు.

# వైసీపీ పట్టణాధ్యక్షుడు అచ్యుతరామయ్యకు ఘన సన్మానం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం నూతనంగా పట్టణాధ్యక్షుడు నియమింపబడిన చిటికెల అచ్యుతరామయ్యకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు అభినందన, సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎస్.చంద్రరావు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అచ్యుతరామయ్య విశేష కృషి చేయవలసి ఉందన్నారు. పార్టీని బలోపేతం చేయాలని, పార్టీకి నాయకత్వం వహిస్తూ ముందుకు నడిపించాలని సూచించారు. రాగద్వేషాలకు అతీతంగా పార్టీని నడిపించవలసి ఉందన్నారు. ముున్ముందు అచ్చిరాజు పార్టీలో మంచి కీలక పదవులు అదిష్టించాలని కోరుతూ అభినందించారు. సమావేశంలో పామర్రు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మండవల్లి సోంబాబు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీల కన్వీనర్ బీవీఆర్.చౌదరి, సీనియర్ నాయకులు మేడవరపు విద్యాసాగర్, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మున్సిపల్ వైస్ చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు (అంజి), కంచర్ల వాసవీరత్నం, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన చిన్న, వందనపు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు మానవత రమణమూర్తి, ఎల్వీఆర్, ఉగ్గం దుర్గాప్రసాద్, సంకు సురేష్, దొంతు మాధవ్, కంచర్ల గీత, ఏలూరు జిల్లా జేఏసీ



కోఆర్డినేటర్ చింత అనిల్కుమార్ గౌడ్, తడికమళ్ళ మురళీ, వేగవరం సొసైటీ అధ్యక్షుడు రాఘవరాజు ఆదివిష్ణు, గెద్దాడ శ్రీనివాసరావు, కేమిశెట్టి మల్లిబాబు, చిన్న తిరుపతి దేవస్థానం డైరెక్టర్ వాసా రామకృష్ణారావు, బిలాల్ మసీదు కమిటి అధ్యక్షుడు షేక్ జిలానీ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మహంకాళి రంగప్రసాద్, కతారి సీతారాంబాబు, కర్పూరం గుప్తా చిప్పాడ వెంకన్న, రాపోలు భావన రుషి, తల్లాడ సంజయ్, డెకనాల రాంబాబు, నౌడు అశోక్ తదితరులు అచ్చిరాజు సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా నౌడు అశోక్ అచ్చిరాజును అభినందన పత్రాన్ని చదివి ప్రముఖుల సమక్షంలో అందజేశారు. తనకు జరిగిన సన్మానానికి అచ్చిరాజు కృతజ్ఞతలు తెలియపరుస్తూ 2024లో జరిగే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి, తిరిగి సీఎం జగన్ ఎన్నికవుతారని ధీమా వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో అత్యధిక మెజార్టీ పార్టీకి వచ్చే విధంగా అందరూ కృషి చేద్దామన్నారు. తాను పార్టీ పరంగా అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పట్టణాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎస్సై అభ్యర్థుల మౌఖిక రాత పరీక్షలు

## -పరీక్ష కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించిన డిఐజి, ఎస్పీలు

ప్రభాతవార్త–ఏలూరు : గత రెండు రోజులుగా ఏలూరులో జరుగుతున్న ఎస్సై అభ్యర్థుల మౌఖిక రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఈ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి ఎటువంటి ఆవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు ఏలూరు రేంజ్ డీఐజీ జి వి జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి చర్యలు చేపట్టారు. ఏలూరు రేంజ్ పరిధిలో గతంలో జరిగిన ఎస్సై దేహదారుడ్య పరీక్షల్లో ఎంపికైన 4,162 మంది అభ్యర్థులకు కీలకమైన రాత పరీక్షకు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ హాల్ టికెట్లు మంజూరు చేసింది. వీరందరికీ ఈనెల 14,15 తేదీల్లో ఏలూరులోని ఐదు పరీక్ష కేంద్రాల్లో అత్యంత భద్రతా చర్యలు నడుమ రాత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివర రోజైన ఆదివారం జరిగిన రాత పరీక్షలను డీఐజీ అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా, కోనసీమ అంబేద్కర్ జిల్లా ఎస్పీ శ్రీధర్ లు పరీక్ష కేంద్రాల వద్ద దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ డీఐజీ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్, బస్టాండ్ మరియు ఫైర్ స్టేషన్ సెంటర్లలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఏలూరు నగరంలో జరిగే రాత పరీక్ష కేంద్రాలను తెలియచేసే రేఖా చిత్రాల అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షలు జరుగుతున్న సిఆర్ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సిఆర్ఆర్ రెడ్డి మహిళా కళాశాల, సిఆర్ఆర్ రెడ్డి అటానమస్ కాలేజీ నందు, డిగ్రీ కాలేజ్ లో మరియు సెయింట్ థెరిస్సా కాలేజీలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎస్సై ఫైనల్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి వారి బయోమెట్రిక్, ఫోటో గ్రాఫ్ లను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాలలోకి అనుమతించినట్లు వివరించారు. కాగా 14వ తేదీన జరిగిన పేపర్–1పరీక్షకు 4162 మందికి 52 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా 4,110 మంది అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాశారు. మధ్యాహ్నం జరిగిన పేపర్–2 పరీక్షలకు 53 మంది అభ్యర్థులు గైర్హాజరు కావడంతో 4,109 మంది





అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను రాశారు. అదేవిధంగా ఆదివారం జరిగిన పేపర్–3 పరీక్షలకు 55 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా 4,107 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. అలాగే మధ్యాహ్నం నుండి జరిగిన పేపర్–4 పరీక్షలకు 55 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా 4,107 మంది అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాశారు. ఈ పరీక్షలకు ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజెవి.భాస్కరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, ఏలూరు డిఎస్పి శ్రీనివాసులు, డిటిసి డిఎస్పీ కె.ప్రభాకర రావు, డిఎస్పీ గోగుల వేంకటేశ్వర రావు, ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.రాజశేఖర్, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ, సిసిఎస్ సిఐ సిహెచ్ మురళీకృష్ణ, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్, బి.అది ప్రసాద్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ లో ఫస్ట్ లెవల్ చెకింగ్ కోసం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వెంకటేష్, ఎస్పీ ప్రశాంతిలు

**-16వ తేదీ నుంచి నవంబరు 10వ తేదీ వరకు కొనసాగనున్న ఈవిఎంల పరిశీలన**
**-రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహణ**

ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించేందుకు ఈనెల 16వ తేదీ నుంచి 20 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించే తొలి దశ తనిఖీ (ఎఫ్ ఎల్ సి) ప్రక్రియను చేపట్టేందుకు పటిష్టమైన ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్ లో ఈ నెల 16వ తేదీ సోమవారం నుంచి చేపట్టనున్న ఈవిఎంలు, వివిప్యాట్స్ ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీనుంచి నవంబరు 10వ తేదీ వరకు ఓటింగ్ యంత్రాల పనితీరు పరిశీలించేందుకు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఎఫ్ ఎల్ సి పరిశీలనకు డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజును పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు. ఓటింగ్ యంత్రాల పరిశీలన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్ నియమనిబంధనాలు తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని బెల్ కంపెనీ ఇంజనీర్లు, జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎఫ్ ఎల్ సి పరిశీలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే జిల్లాలోని



అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పరిశీలన కార్యక్రమానికి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు గుర్తింపు కార్డుతో ఈవిఎంలు భద్రపరచిన గిడ్డంగికి పరిశీలన ప్రక్రియకు హాజరుకావలసి వుంటుందన్నారు. జిల్లాకు బ్యాలెట్ యూనిట్లు 5560, కంట్రోల్ యూనిట్లు 4340, వివిప్యాట్లు 5210, కేటాయించగా వీటికి తొలిదశ పరిశీలన జరుగుతుందన్నారు. జిల్లాలోని రెవిన్యూ, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి కూడా విధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈవిఎం గోడౌన్ లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, ఇయర్ ప్యాడ్స్ వంటివి అనుమతించబడవని స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ యం.వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి డా. ఆర్.విజయరాజు, డిఎస్పీ కృష్ణంరాజు, కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. రమాదేవి, డిఐఓ నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్నదొర, తదితరులు ఉన్నారు.

# క్షేత్ర దేవతగా విరాజిల్లుతున కుంకుంళ్ళమ్మ



ద్వారక తిరుమల ప్రభాతవార్త : అమ్మవారి ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబవుతుంది ఈనెల 15 నుంచి వచ్చే నెల 23 వరకు జరగనున్న నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని దేవస్థానం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాతుంది ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఈ నెల 15న బాలా త్రిపుర సుందరి దేవి గా 16న గాయత్రీదేవిగా 17న అన్నపూర్ణాదేవిగా 18న లలితా త్రిపుర సుందరీ దేవిగా 19న మహాలక్ష్మిగా 20న సరస్వతి దేవి గా 21న దుర్గాదేవిగా 22న మహిషాసుర మర్ధినిగా 23న రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇస్తారని ఆలయ ప్రధాన పూజారి పుసులూరి భైరవ స్వామి తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# జంగారెడ్డిగూడెంలో అబ్దుల్ కలాం 92వ జయంతి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే.అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండవల్లి సోంబాబు పెట్రోలు బంకు ఎదురుగా అబ్దుల్ కలాం విగ్రహానికి ఫౌండేషన్ చైర్మన్ యర్రా అప్పారావు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి.మల్లేశ్వరరావు, చాటపర్తి పోసిబాబు, బేతా రమేష్, షేక్ పీరూ సాహెబ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డిపార్ట్మెంట్ పేరు మార్చాలనే యోచన పై ఖండన

పెనుమంట్ర, అక్టోబర్–15, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న రెవెన్యూ డిపార్ట్మెంట్ పేరును, భూసాధారణ పరిపాలనగా మార్చాలని గౌరవ చీఫ్ సెక్రటరీ తో మొన్న జరిగిన సమావేశంలో ఏపీఆర్ఎస్ ఏ అధ్యక్షులు బొప్పా రాజు వెంకటేశ్వరరావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి ఎం. అప్పల నాయుడు అన్నారు. బ్రిటిష్ కాలం నుండి రెవెన్యూ డిపార్ట్మెంట్ అంటే ఒక అతి పెద్ద డిపార్ట్మెంట్ గా రెవిన్యూకు మంచి పేరుందన్నారు. రెవిన్యూ అంటేనే చాలామంది గౌరవిస్తారని అన్నారు. అటువంటి డిపార్ట్మెంట్ ను, కేవలం పన్నులు వసూలు చేస్తానికి మాత్రమే రెవిన్యూ డిపార్ట్మెంట్ ఉన్నట్టు బొప్పరాజు మాట్లాడడం చాలా దారుణం అన్నారు. ఈ రాష్ట్రంలో ఎటువంటి పనులైన చేయగల శక్తి ఒక రెవెన్యూ డిపార్ట్మెంట్ కిమాత్రమే ఉందని అన్నారు. అటువంటి డిపార్ట్మెంట్ పేరు మార్చమనడానికి మీకు ఏ అర్హత ఉందన్నారు. ఈ మధ్యకాలంలో గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రెవిన్యూ డిపార్ట్మెంట్ లో కొన్ని మార్పులు వస్తాయి అని చెప్పడంతో ప్రభుత్వం రెవెన్యూ డిపార్ట్మెంట్ పేరు మారుస్తుందని ఊహించుకుని, అది నేను చెబితేనే ప్రభుత్వం మార్చిందని ఏదో గొప్ప చెప్పుకోవడానికి ముందుగానే గౌరవ చీఫ్ సెక్రటరీ తో రెవిన్యూ డిపార్ట్మెంట్ ను భూసాధారణ పరిపాలన డిపార్ట్మెంట్ గా మార్చాలని బొప్పరాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికే రెవిన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ అనేకమంది తీవ్ర పని ఒత్తిడితో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే ఉద్యోగులకు రావలసిన, అనేక రకమైన ఆర్థికపరమైన బకాయిలు, సెప్టెంబర్ నెల లో ప్రభుత్వం చెల్లిస్తానంటే ఇప్పటివరకు ఎందుకు చెల్లించలేదు, అని ఉద్యోగులకు కావలసిన ప్రయోజనాల గురించి మాట్లాడకుండా రెవెన్యూ శాఖ పేరును మార్చమని అడగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

# జంగారెడ్డిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక డాంగే నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని సచివాలయాలు సీఎస్టీఎస్ డిగ్రీ కళాశాల, శ్రీనివాసపురం రోడ్డు, త్రివేణి కాలేజీలో నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ ఆదివారం విలేఖర్లకు తెలిపారు. ఈ నెల 18న డాంగే నగర్ సచివాలయం పరిధి సీఎస్టీఎస్ కళాశాల, 19న అశ్వారావుపేట రోడ్డు నెం.2 సచివాలయం వారికి డిగ్రీ కళాశాల వద్ద, 21న గౌరీశంకరపురం సచివాలయం వారికి త్రివేణి కళాశాలలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## నేడు దేవులపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని దేవులపల్లి పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగనున్నదని, ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి పాల్గొంటున్నారని, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మండలంలో ఘనంగా దసరా మహోత్సవములు



మొగల్తూరు అక్టోబర్ 15 : దసరా శ్రవనవర్రాత్రులు పురష్కరించికోని మండలంలోని మొగల్తూరు,ముత్యాలపల్లి,మోడీ,కోత్తట కాళీపట్నం ,పాతపాడు ,జగన్నాధపురం కొమటి తిప్ప పేరుపాలం సౌత్ పేరుపాలెం నార్త్ కెపిపాలెం సౌత్ కేపిపాలెం నార్త్ రామన్నపాలెం శేరేపాలెం కొత్తూరు శేరేపాలెం పాతూరు గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామాల్లో ఏర్పాట్లు చేసుకున్న పందిరిలల్లో ఆదివారం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టంచి అమ్మవార్లకు భక్తుల ఘనంగా పూజలు నిర్వహించారు ముందుగా భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ పూల్లమాలతో అలంకరణ చేసి భక్తులు సాంప్రదాయం ప్రకారంగా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులు తమతమ ఇష్టమైన పీండి వంటల్లతో అమ్మవారికి నైవేద్యంగా పేట్టి అనంతరం భక్తులకు ప్రసాదంగా పంచ్చి పెట్టారు భక్తులకు ఏటువంటి ఆసౌకర్యం కలకుండా ఉత్సవకమిటి వారు తగిన ఏర్పాట్లు చేశారు

# తాగునీటి సమస్యతో నాగన్నమిల్లి ప్రజలు



నిడమర్రు, అక్టోబరు 15, ప్రభాతవార్త : నాగన్నమిల్లి ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతుండటంతో ఈ విషయాన్ని జనసేన నాయకులు లక్ష్మీనారాయణ ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన ట్యాంకర్ ద్వారా గత రెండవ రోజులుగా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీను, నిమ్మల నాగరాజు, పెద్దిరాజు, దొరబాబు, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పార్టీ నాయకులతో కలిసి అత్తిలి మండలంలో గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్కిల్ డెవలప్మెంట్ లోని నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి 37 రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్ కు పంపి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. నెల రోజులుగా కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్నా ఎటువంటి ఎటువంటి ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లోఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులు పెడుతున్నారని పూర్తిగా డిహైడ్రేడ్ అయిపోయి అన్ని విధాలుగా చంద్రబాబు నాయుడు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని అన్నారు.నాలుగున్నర సంవత్సరాల వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ తప్పనిసరిగా భవిష్యత్తులో చంద్రబాబునాయుడు ని కాపాడుకునే విధంగా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపే రోజులు దగ్గరలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిశెట్టి చంటి ఆనాల ఆదినారాయణ , ఆల్తి సత్యనారాయణ , పోలిశెట్టి రంగారావు , కొరిపల్లి ప్రసాద్ , బోడపాటి సూర్యచంద్రరావు , చేకూరి రవి , పూతినిడి శ్రీనివాస్ , బడేటి సర్వేశ్వరరావు , వర్రి శ్రీనివాసరావు , కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

అత్తిలి – అక్టోబర్ 15( ప్రభాత వార్త ):మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు నివాళులర్పించారు. తణుకు పట్టణం జడ్పీహెచ్ బాలురు హై స్కూల్ వద్ద కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ'మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం రక్షణ రంగానికి చాలా చారిత్రాత్మకమైన్నారు. అబ్దుల్ కలాం దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. దేశాన్ని సమర్థవంతంగా మార్చేందుకు కలాం కృషి చేశారని మంత్రి కొనియాడారు. దేశ ప్రజలకు అబ్దుల్ కలాం స్ఫూర్తిగా నిలుస్తారు అని అన్నారు. భారతదేశాన్ని బలమైన, సంపన్నమైన, సమర్థవంతమైనదిగా మార్చడంలో తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కలాం జీవితం ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం అని గుర్తు చేసుకున్నారు. స్వయం–ఆధారిత బలమైన దేశాన్ని నిర్మించాలని కలలు కన్న వ్యక్తి అబ్దుల్ కలాం మని అన్నారు. మాతృభూమి సేవ కోసం కలాం తన జీవితమంతా అంకితం చేశారని.. ఆయన సహకారం ఎప్పటికీ మరువలేనిదన్నారు. తమిళనాడులోని రామేశ్వరం నుండి వచ్చిన డాక్టర్ కలాం ఒక ఆదర్శప్రాయమైన వ్యక్తి, ప్రతి తరానికి స్ఫూర్తి , రోల్ మోడల్గా నిలిచిపోయారన్నారు. అతను గొప్ప విజనరీ నాయకుడు.. కలాం ఎల్లప్పుడూ విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపగలిగారిని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ను పునరుద్ధరించండి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ను తిరిగి పునరుద్ధరించుకుని సభ్యత్వాలు పెంచుకుని నూతన కమిటిని ఎన్నుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా సూచించారు. స్థానిక ప్రభుత్వ ఆఫీసర్స్ అసోసియేషన్ భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే ఎలీజా సందర్శించారు. ఈ సందర్భంగా కేఆర్.పురం ఏడీఏ బుజ్జిబాబు అసోసియేషన్ భవనాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసింది, ఇంత వరకు పునరుద్ధరణకు చేసిన కార్యక్రమాలను, కల్పించిన సౌకర్యాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ అసోసియేషన్ పేరును మార్చవద్దన్నారు. నిబంధనల ప్రకారం పునరుద్ధరణ చేసి, నూతన గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇండోర్ గేమ్స్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. గవర్నింగ్ బాడీలోని వారు మారితే వారి స్థానంలో కొత్త వారిని ఎన్నుకునే అవకాశాన్ని బైలాలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైసీపీ సీనియర్ నాయకుడు బత్తిన చిన్న, వందనపు వెంకటేశ్వరరావు, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల వ్యవసాయ శాఖాధికారి కేవీఎన్.పోశారావు, మెరుగు మువ్వల రాజాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజాను ఘనంగా సన్మానించారు.

## మార్టేరు గ్రంథాలయంలో చదవడం అంటే మాకిష్టం కార్యక్రమం




జీలుగుమిల్లి, అక్టోబర్–15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయం నందు "దసరాసెలవులు" సందర్భంగా చదవడం అంటే మాకిష్టంటం" కథలు వినడం, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ మెదలగు కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు పిటి శివకుమార్ ఆదివారం విలేకరులకు తెలిపారు. స్థానిక గ్రంథాలయం నందు ఈ నెల 15వ తేదీ 24వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తప్పక పాల్గొనవలసినదిగా కోరారు. ఆదివారం డా. అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య అతిధులుగా విశ్రాంత తాహసీల్దార్ చిర్ల సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు వి.కూమార్,. సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు దసరా సెలవుల్లో పుస్తకాలు చక్కగా ఉపయోగించకోవాలని కోరారు.

## దేశ ప్రగతికి బాటలు వేసిన మహానేత అబ్దుల్ కలాం - మాజీ మంత్రి కామినేని



కైకలూరు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) దేశ ప్రగతికి బాటలు వేసిన మహా మనిషి ప్రఖ్యాత శాస్త్రవేత్త మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని మాజీమంత్రి కామినేని శ్రీనివాస్ ఆదివారం కైకలూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కైకలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జానీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని క్షిపణి పితామహుడిగా దేశంలోని ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా అబ్దుల్ కలాం నిలిచారని ,ఆయన చివరి శ్వాస వరుకు దేశం కోసం ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తిత్వం ఉన్న అబ్దుల్ కలాంని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని వివరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి త్రినాధ్ రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రాజీ, బి కే యం నాని, గంగుల యేసు రాజు, సయ్యద్ బాషీద్, మహమ్మద్ ఉస్మాన్, పి రాధాకృష్ణ, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పడమట వాసు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆచంట వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన పెద్దింట్లమ్మ ఆలయం



కైకలూరు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) : మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానము నందు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవములు ఆదివారం అత్యంత వైభవముగా ప్రారంభమయ్యాయి. పేటేటి పరమేశ్వర శర్మ అద్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అవడం వలన భక్తులు, భవానీలు, అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ గోపాలరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



నిడదవోలు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అభిషేకాలు నిర్వహించారు. సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు పాల్గొని జ్యోతి ప్రజ్వలతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, ఐనీడి వెంకటకృష్ణ, మిద్దె శ్రీను, రేలంగి మారుతి శివ భాస్కరరావు, భువనేపల్లి ఉమాదేవి, వద్ది రెడ్డి మహాలక్ష్మి ప్రధాన అర్చకులు శివకోటి అప్పారావు శర్మ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక కుంకుమ పూజల ద్వారా 33600 దర్శనం ద్వారా 18760 అన్నదానం ద్వారా 14760 ప్రసాదాల అమ్మకం ద్వారా 27,900 టిక్కెట్లు ఫోటోల అమ్మకం ద్వారా 10,500 మొత్తం 1, 05,520/– రూపాయలు ఆదాయంగా లభించినట్లు కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం తెలిపారు.

## హేమకు అభినందనల వెల్లువ



పోడూరు, అక్టోబర్ 15, ప్రభాత వార్త : గతంలో జరిగిన గ్రూపు 4 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, జూనియర్ అసిస్టెంట్ గా ఎంపిక అయిన టీచర్ వడ్లపాటి స్వామి కుమార్తె వడ్లపాటి హేమ ను ఆదివారం తమ స్వగృహం నందు పలువురు ప్రజా ప్రతినిధులు పూలకుచ్ఛంతో ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి అంబేద్కర్ దయవల్ల విద్యారంగంలో రిజర్వేషన్ కలిపించడం ద్వారా బలహీన వర్గాలు ఉన్నత స్థాయిలో ఉండడానికి ఎంతో మేలు చేశారని అన్నారు. ఇలాంటి వినియోగించుకుని ప్రతి విద్యార్థి మరింత జ్ఞానవంతులుగా ఉండి గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.. అలాగే గ్రామంలో ఎంతోమంది చదువుకుని స్థాయిలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విప్పర్తి చిట్టిబాబు, వడ్లపాటి సురేష్, వడ్లపాటి సుధాకర్, చోడగిరి పెద్దిరాజు, వి. మాణిక్యాలరావు,కోరుకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి -ఎమ్మార్పీఎస్ డిమాండ్



పోడూరు, అక్టోబర్ 15, ప్రభాత వార్త : ఎస్సీ వర్గీకరణ బిల్లును నవంబర్ లో జరిగే శితకాల పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. జిన్నూరు గ్రామం లో ఆదివారం చలో హైదరాబాద్ కర పత్రాలను ఇంటింటికి %ం% పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, పశ్చిమ గోదావరి జిల్లా ప్రచార కార్యదర్శి చిన్న బాబు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ డిమాండ్ తో మందకృష్ణ మాదిగ అక్టోబర్ 7న అలంపూర్ నుంచి మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ప్రారంభించారని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతామని హామీ ఇచ్చి తొమ్మిదిన్నర ఏళ్ళు దాటిన నేటికీ ప్రవేశ పెట్టకపోవడం శోచనీయమన్నారు. నవంబర్ 7వ తేదీన జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్.ఎస్.పి నాయకులు ఎన్.జీవరత్నం,టి.రాజు, ఎన్.గాంధీ,ఎన్. వెంకటేశ్వరరావు,ఎస్.నవీన్, ఎ.మురళి. ఎస్.సాయి, ఎస్. జర్జీ బుషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంకెళ్లతో నిరసన



చాట్రాయి,అక్టోబర్15, ప్రభాతవార్త : చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారు అంటూ చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో నల్ల రిబ్బన్లతో సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని చనుబండ గ్రామంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెంటర్లో సంకెళ్లు వేసుకుని నిరసన ప్రదర్శించారు. చంద్రబాబును వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా కావాలని కేసులో బనాయించి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం గ్రామంలోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరిడి చిట్టిబాబు ఆధ్వర్యంలో సంకెళ్లతో నిరసన ప్రదర్శన చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఖరి పై ఆయన విరుచుకుపడ్డారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఇదే విధంగా నిరసనలు తెలియజేశారు.?

# నిడదవోలు లో 3 రోటరీ క్లబ్బుల ఆధ్వర్వం లో మొక్కలు నాటిన రోటరీ సభ్యులు.



నిడదవోలు అక్టోబర్ 15 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో రోటరీ ఇంటర్నేషనల్ సంస్థ కృషి చేస్తున్న పర్యావరణ పరిరక్షణ చర్యలలో భాగంగా నిడదవోలు టౌన్ లోని రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు, రోటరీ క్లబ్ నిడదవోలు సెంట్రల్, రోటరీ క్లబ్ మిడ్ టౌన్ ల ఆధ్వర్యంలో ఒకటో వార్డులో మొక్కలు నాటిన రోటరీ సభ్యులు . పట్టణంలో ఉన్న మూడు రోటరీ క్లబ్బుల కార్యవర్గాలు,కలసి, పేర్లు వేరైనా తమ మాతృసంస్థ రోటరీ ఇంటర్నేషనల్ ఆశయాలు ఆదర్శలు వెంటే తమ పయనం, సంఘ సేవా కార్యక్రమాల నిర్వాహనే ధ్యేయం అని నిరూపిస్తూ పట్టణం లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నిడదవోలు టౌన్ 1వ వార్డు లో ఎంపిక చేసిన స్థలం లో, ఆ వార్డు కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ ఆర్థిక సహకారం తో నిర్వహించిన ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ముఖ్య అతిధి పాల్గొని సుమారు 150 మొక్కలు నాటారు. మునిసిపల్ చైర్మన్ రోటరి సంస్థ సిద్ధంతాల కోసం అన్ని క్లబులు కలసి పనిచేయటం ఆదర్శ వంతం మైన పరిణామం అన్నారు. ముందుముందు ఈ మంచి పద్ధతి కొనసాగించాలని సూచించరు. దీనికి సహకరించిన మూడు రోటరీ విభాగాల సభ్యులను, కార్యవర్గాలను ప్రసంశించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు, బొల్లా శ్రీనివాస్ గౌడ్, గుంపుల వెంకటేశ్వరరావు, కార్యదర్శులు గుంటుపల్లి నాగ వెంకట శివకుమార్ ,చైన్నురాజా, ఆకులరాజీవ్, కోశాధికారులు కాళ్ల రాంబాబు, కొత్తపల్లి మనోజ్, సత్తిరాజు ,మరియు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి

### -జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా పరిశుభ్రత దినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లా వ్యాప్తంగా ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవ వేడుకలు అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా జరిగాయి. మన ఆరోగ్యం మన చేతులలో అనే నినాదంతో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీలు, మానవహారాలు చేసి ప్రజా భాగస్వామ్యంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని సందేశాన్ని బలంగా వినిపించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయం సిబ్బంది వివిధ నినాదాల ద్వారా జగనన్న స్వచ్ సంకల్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరువ చేసారు. ఇందులో భాగంగా దెందులూరు మండలం, గోపన్నపాలెం గ్రామ పంచాయతీలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వేడుకలు కార్యక్రమాన్ని సర్పంచ్ కె.నాగమల్లేశ్వరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దెందులూరు శాసన సభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయిలు ఖర్చు చేస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం పేదరికంతో ఏ వ్యక్తి వైద్యం అందక మరణించ కూడదని అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కెవియస్.ఆర్ రవికుమార్ మాట్లాడుతూ భోజనానికి ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. డిపిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు జిల్లాలో 547 గ్రామ పంచాయతీలలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమాలు జరిగాయాన్ని, దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవన శైలిలో మార్పులు తెచ్చి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాడమేనని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు రానున్న రోజులలో సామాజిక చైతన్యంలో భాగంగా ప్రజల భాగ్యస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు విస్తృతంగా జిల్లా గ్రామీణ ప్రాంతంలో చెప్పడతామని అన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి గోపన్నపాలెం నాలుగు రోడ్ల సెంటర్ కూడలిలో మానవహారంగా ఏర్పడి పరిసరాలు పరిశుభ్రతపై, మరగుదొడ్లు వినియోగంపై పలు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ యన్.లీల నవకాంతం, ఎంపీటీసీలు అంజలి ప్రసాద్, ప్రభుదాస్, ఉపాధ్యక్షులు జితేంద్ర, ఎంపీడీఓ లక్ష్మీ, వైస్సార్ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి సత్యనారాయణ, విస్తరణ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పోరాటం



పోడూరు (అచంట ), అక్టోబర్ 15, ప్రభాత వార్త : ఆచంట నియోజకవర్గం లో వేమవరం గ్రామం జిల్లా ఎమ్మార్పీఎస్ మహిళ నాయకులు శెట్టిం ఝాన్సీ లక్ష్మి ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఆచంట సీనియర్ ,అలంపూర్ లో మొదలైన విశ్వరూప మహాసభ పాదయాత్ర సంఘీభావ కార్యక్రమాలు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7 తారీఖున మొదలైన విశ్వరూప మహాసభ పాదయాత్ర, మన రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు నెలరోజులు జరగబోయే ఈ విశ్వరూప మహాసభ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొలని కోరారు. నవంబర్ ఏడో తారీఖున తెలంగాణలో జరగబోయే విశ్వరూప మహాసభకి లక్షలదిగా కదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కనపాల పెద్దిరాజు ఎమ్.ఆర్పి.ఎస్ నాయకులు ఎమ్ఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో




పెనుమంట్ర, అక్టోబర్–15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు కూడలిలో .చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా న్యాయానికి సంకెళ్లు కార్యక్రమంలో మాజీ మంత్రి, మరియు టిడిపి పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు యువ నాయకులు పీతాని వెంకట్ ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# చంద్రబాబు అరెస్టు నిరసనగా ప్రదర్శన



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం మండలం వేముల దీవి లో నర్సాపురం పట్టణంలో నూ చంద్రబాబు అరెస్టు నిరసనగా ఆదివారం ప్రదర్శన జరిపారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా చంద్రబాబు బలాన్ని తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం అడ్డదారిలో అక్రమ అరెస్టు జరిగిందని ఒకదాని వెంట ఒకటి కేసులు వేయడంలోనే వారి కుట్ర ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొ త్తూరు రామరాజు అన్నారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో చేతులకు నల్ల దుస్తులతో కట్టుకునే నిరసన తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించారు. వేముల దీవిలో వాతాడి ఉమామహేశ్వరరావు నాయకత్వంలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అరెస్ట్ ఆ తరువాత దయనీయ పరిస్థితులపై ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమాల్లో జక్కం శివన్నారాయణ కె పెద్దిరాజు కౌన్సిలర్ బాబ్జి తెలుగు సిరిగి నీడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపురసుందరి దేవిగా వాసవి మాత దర్శనం



తాడేపల్లిగూడెం,అక్టోబర్15,ప్రభాతవార్త :స్థానిక ఏలూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో 56వ శ్రీ వాసవి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు ఆదివారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. వాసవి మాత బాలా త్రిపురసుందర దేవిగా విశేషాలంకరణలో భక్తులకు తొలి రోజు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తి అలంకారంలో శ్రీ ఆదిలక్ష్మిగా దర్శనమిచ్చారు. ముందుగా చెక్కా రమణమూర్తి దంపతులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో కొర్లేపర సత్యనారాయణ దంపతులు, తాతయ్య పండు దంపతులు, శశి పదంకుమార్ గుప్త దంపతులు, మండవల్లి చెన్నా నాగేంద్రరావు దంపతులు ఇలా 12 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గన్నారు. ఉదయాన్నే చెక్కా వెంకటరమణమూర్తి రాథ దంపతులు వేద ఘోషల మధ్య ఆర్యవైశ్య సంఘ సభ్యులతో శోభాయాత్రి వారి ఇంటి నుండి ప్రారంభమై ఆలయానికి చేరుకుంది. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, వివిధ కమిటీల సభ్యులు సహకారంతో నిర్వహించారు.

## ముత్యాలమ్మ వారిని దర్శించుకున్న ఉంగుటూరు ఎమ్మెల్యే వాసుబాబు



తాడేపల్లిగూడెం,అక్టోబర్15,ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెదతాడేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్యాలంబపురంలో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి దేవస్థానంలో ఆదివారం నుంచి దసరా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు అమ్మ వారి మృత్తిక విగ్రహ స్థాపన, 9.45 గంటలకు కలశ స్థాపన, 9.55 గంటలకు అఖండ దీపారాధన కార్యక్రమాలు, కుంకుమార్చన దేవస్థానం ఛైర్మన్ మాకా బాలాజీ దంపతులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం సూరపు సుబ్బయ్య దంపతులచే చండి పారాయణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ మాకా బాలాజీ, ధర్మకర్తల మండలి సభ్యులు, ఉప్పాకపాడు, ముత్యాలంబపురం గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గన్నారు.

# విదేశాలకు కొబ్బరిపాలు ఎగుమతి



సాధించగలమా అంటూ కూర్చోక.. వచ్చిన అవకాశాలను అందుకుంటే ఏదైనా సాధించొచ్చని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారామె. అదే ఆమెను ఉద్యోగిని నుంచి వ్యాపారవేత్తగా మార్చింది. విదేశాలకూ ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ ఎందరికో స్ఫూర్తి గా నిలిచిన సుమీలా జయరాజ్ మనోగతమిది.

మాది కేరళలోని చావక్కడ్. లిటరేచర్‌లో పిజి చేశాక వివాహమైంది. మావారు ముంబయిలో ఉద్యోగం చేస్తుండటంతో అక్కడికెళ్లా. కవలపిల్లలకు తల్లినయ్యా. ఆరేళ్లకు మావారు ఉద్యోగరీత్యా విదేశాలకెళ్లడంతో పిల్లలతో కేరళ వచ్చా. ఖాళీగా ఉండలేక ఎక్స్‌నరటా వర్జిన్ కొబ్బరి నూనె తయారుచేసే ఓ ప్రైవేటు సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా చేరా. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో ఈ సంస్థ పనిచేసేది. వినియోగదారుల నుంచి ఆర్డర్లు తీసుకొనే బాధ్యత నాదే. ప్రపంచ నలుమూలల నుంచి ఆర్డర్లు వచేనవి. ఓసారి లండన్, అమెరికా నుంచి పెదనద అర్డరు రావడం చేసి ఆశ్చర్యపోయా. మూడేళ్ల అనుభవంతో దేశవిదేశాల్లో ఈ నూనెకు ఉన్న డిమాండ్ అర్థమై, సొంతంగా తయారు చేయాలనుకున్నా.

**ఔషధంలా....** శుద్ధ కొబ్బరినూనెతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై మరింత అధ్యయనం చేశా. దీనిలో భాగంగా తిరువనంతపురం క్యాన్సర్ ఆసుపత్రిలో పనిచేస్తుననన ఓ అంకాలజిస్ట్‌ను కలిశా. అక్కడి 72 మంది క్యాన్సర్ బాధిత చిన్నారులకు కీమోథెరపీ చేసినప్పుడు కలిగే నోటి అల్సర్‌కు ఔషధంలా దీన్ని వాడుతున్నట్లు తెలిసింది. ఇలా బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని తెలిశాక ఉద్యోగానికి రాజీనామా చేసి 2012లో గ్రీన్‌నట్ ఇంటర్నేషనల్ ప్రారంభించా. మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్‌ఐ)లో శిక్షణ తీసుకొని, ఇంటి ఆవరణలో సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసెర్చ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్‌ఐ)లో శిక్షణ తీసుకొని, ఇంటి ఆవరణలో ఇద్దరు మహిళల సాయంతో తయారీ మొదలుపెట్టా. స్థానికంగా చిన్నచిన్న డెలివరీలు ఇచ్చేదాన్ని. ఒక కో ఆపరేటివ్ సంస్థ అధికారి మా యూనిట్‌కొచ్చి వారి మా యూనిట్‌కొచ్చి వారి బ్రాండ్ పేరుతో విక్రయిస్తామని అడిగితే సరేనన్నా. ఏడాదికల్లా ఆర్డర్లు పెరిగాయి. దీంతో ఒక పెద్ద యూనిట్ అద్దెకు తీసుకొని 2021లో సొంతంగా గ్రీనౌరా బ్రాండ్ ప్రారంభించా. శిక్షణ తీసుకొని రెండేళ్లలోనే కొబ్బరి నూనె, పాలు పొడి, చట్నీ, కోకోనట్ వాటర్ వెనిగర్, హెయిర్‌నరకీం, ఊరగాయ వంటి పదికిపైగా ఉత్పత్తులు తయారు చేసునతన్నా. ఇది రూ.18 కోట్ల ప్రాజెక్టు. వ్యాపారాభివృద్ధిలో సవాళ్లూ ఉన్నాయి. పెట్టుబడి, మెషినరీ కొనుగోళ్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగా. చివరకు రూ.70 లక్షల రుణం దొరికింది. కొవిడ్‌లో పూర్తిగా యూనిట్‌ను మూసేయాల్సి వచ్చింది. అయినా సిబ్బందికి జీతాలిచ్చా. ఏడాది తర్వాత తిరిగి ప్రారంభించా. ఫుడ్ సేఫ్టీతోపాటు ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ పొందాం. ఉత్పత్తులకు కావాల్సిన కొబ్బరి కాయలను స్థానిక రైతుల నుంచి తీసుకుంటాం. మా ఉత్పత్తులు దేశవ్యాప్తంగా సూపర్ మార్కెట్లలో, ఈ కామర్స్ వెబ్‌సైట్ ద్వారా విక్రయిస్తునాననం. లండన్, న్యూజీలాండ్, మలేషియా, సింగపూర్‌కూ ఎగుమతి చేస్తునాననం. 50 కుటుంబాలకు ఉపాధినిస్తూ కేరళ ప్రభుత్వం నుంచి ఉత్తమ వ్యాపారవేత్త బెస్ట్ ఎంటర్‌ప్రైజ్, బెస్ట్ ఉమన్ మేనేజ్డ్ ఎంటర్‌ప్రైజ్ వంటి పురస్కారాలు అందుకున్నా. ఇవన్నీ భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులు తయారు చేయాలనే స్ఫూర్తినిచ్చేవే. ❑



# దుర్గామాత మెచ్చే నైవేద్యాలు



**చిట్టిగారెలు :** తొమ్మిదిరోజులు దుర్గమ్మ.. మహిషా సురుడితో యుద్ధం చేస్తుంది. అలసట రాకుండా 'మాష చక్రములు' అంటే చిట్టిగారెల్ని పెడతారు. అమ్మవారికి ఇష్టమైన మిను ములతో వీటిని చేస్తారు.



**అప్పాలు :** అమ్మవారి క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి. ఆయన మెచ్చే అప్పాల్నే అమ్మవారికి నివేదిస్తారు. గోధుమ పిండి, బియ్యప్పిండి, బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి వాడి వీటిని చేస్తారు.





**కట్టెపొంగలి :** పెసరపప్పు, బియ్యం, జీలకర్ర, అల్లం, పిచ్చి మిర్చి వేసి.. తయారు చేసే కట్టె పొంగలిని భవానీ మాత ఎంతో ఇష్టంగా ఆరగిస్తుందట.



**నువ్వులన్నం :** నువ్వులు, కొబ్బరి ఉప్పు, కారం వేసి ఈ అన్నాన్ని వండు తారు. అసురులతో పోరాడే కాళికకు నువ్వుల్లో ఉండే విష్ణుశక్తి తోడవ్వాలని కోరుకుంటూ ప్రదంగా నివేదిస్తారు.



**దద్యోజనం :** శాంతి రూపాన్ని కోరు కుంటూ, అందరికీ చల్లని దీవెనలు అందించ మంటూ అన్నపూర్ణాదేవికి పెరుగుతో చేసిన దద్యోజనం ప్రసా దంగా నివేదిస్తారు.



**చిత్రాన్నం:** దుర్గమ్మ మెచ్చే ప్రసాదాల్లో నిమ్మకాయ పులిహోర కూడా ఒకటి. పోపు సామగ్రి వేసి రుచకరంగా చేసే దీన్ని అమ్మవారు ఇష్టంగా ఆరగి స్తార నేది నమ్మకం.



**గుడాన్నం :** లలితా సహస్రనామాల్లో 'గూడాన్నఃప్రీత మానస' అంటూ చదువు కుంటాం ఇది అమ్మవారికి ఎంతో ఇష్టమైన ప్రాసదం. పెసరపప్పు, బియ్యం, ఉడకబెట్టి బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి, నెయ్యి, ఎండు ఫలాలను వేసి తయారు చేస్తారు. సకల శుభాలూ అందించమని కోరుతారు.



**శాకాన్నం :** తొమ్మిది రకాల కూరగాయలు, తొమ్మిది రకాల సుగంధ ద్రవ్యాల పొడి వేసి నవశక్తికి నైవేద్యంగా అమ్మకు పెడతారు.

**కదంబర ప్రసాదం :** దశమిరోజున పదకొండు రకాల కూరగాయలు, పప్పు, బియ్యంతో చేసిన కదంబాన్ని అమ్మవారికి నైవేద్యంగా నివేదిస్తారు. ❑

నేటి అలంకరణ

# శ్రీ గాయత్రిదేవిగా దుర్గమ్మ



"ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ముఖైస్త్రీ క్షణైః
యుక్తామిందు నిబద్ధరత్న మకుటాం తత్త్వార్ధ వర్ణాత్మికామ్
గాయత్రీం వరదాభయాంకుశకశాశ్శుభ్రంకపాలం గదాం
శంఖం చక్రమధార వింద యుగళం హసైర్వహం తీం భజే"

**అలంకారం :** అమ్మవారిని ఆరెంజ్ లేదా తెలుపు వర్ణంతో ఉన్న పట్టుచీరతో అలంకరిస్తారు.
**మంత్రం:** "ఓం భూర్భువస్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యసధీమహి ధియో యోనః ప్రచోదయాత్" అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ అమ్మను ధ్యానించాలి.
**నైవేధ్యం:** అల్లపు గారె నివేదన చేసి, గాయత్రీ స్తోత్రాలు పారాయణ చేయాలి. అలాగే గాయత్రీ స్వరూపంగా వేదం చదువుకున్న బ్రాహ్మణులకు అర్చన చేయాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, **ప్రభాతవార్త, విజయవాడ**

# నేడు ముద్దపప్పు బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** శనగపప్పు, బెల్లం, పాలు

# ముఖ చర్మంపై మ్యాజిక్



ఏదైనా వేడుకకు హాజరు కావాలంటే అప్పటికప్పుడు ముఖాన్ని మెరిసేలా చేసేశక్తి ఆవిశగింజల జెల్‌లో ఉంది. ఇంట్లోనే నిమిషాల్లో తయారు చేసుకోగలిగే ఈ జెల్‌తో మ్యాజిక్ ఎలా చేయొచ్చో తెలుసుకుందాం.

**తయారీ :** పావుకప్పు అవిశగింజలకు రెండు కప్పుల నీటిని కలిపి పదినిమిషాలు ఉండికించాలి. చాల్లారాక చిక్కగా వచ్చిన జెల్‌ను విడిగా వడకట్టి పొడి సీసాలో భద్ర పరచుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని వారం పాటు వినియోగించుకోవచ్చు.

**మొదటి దశలో ..** ముఖాన్ని శుభ్రపరచుకున్నాక రెండు చెంచాల ఆవిశ జెల్‌ను తీసుకుని, చెంచా తేనె/పాలు వేసి, అప్లై చేసి, మర్దన చేయాలి. తర్వాత చల్లనినీటితో కడిగేయాలి. దీంతో చర్మంపై మురికి పోతుంది.

**రెండో దశలో..** స్క్రబ్బింగ్ కోసం రెండు చెంచాల అవిశగింజ లను మిక్సీలో మెత్తగా పొడిగా చేయాలి. ఇందులో జెల్‌ను రెండు చెంచాలు వేసి పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. మృదువుగా 5 నిమిషాలు మర్దనా చేసి కడిగేస్తే చాలు. చర్మ రంధ్రాల్లోని మురికి పోతుంది.

**మూడో దశలో ..** చర్మ రంధ్రాలను మూయడానికి ఓ గిన్నెలో చెంచా జెల్‌ను తీసుకోవాలి. దీనికి సమాన పరిమాణంలో గ్లిజరిన్/కలబంద గుజ్జు/రోజ్‌వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మృదువుగా రాసి మద్దన చేయాలి. దీంతో చర్మం బిగుతుగా మారుతుంది.

**నాలుగువ దశలో..** రెండు చెంచాల గోధుమపిండికి సరిపడినంత జెల్ వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి అయిదు నుంచి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను తడిచేసౌసుకుని మృదువుగా మర్దనా చేసి, చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే మెరిసే మోము మీ సొంతమవుతుంది. నలుగురిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ❑

# పిల్లలతో ఇలా ఆడేయండి..

ఆరోగ్య మనో, ఉత్సాహం నింపడానికనో.. పిల్లల్ని స్కూలు నుంచి వచ్చాక కొద్దిసేపు ఆడుకోనిస్తాం. బయటేమో వర్షాలు. తడిస్తే జలుబు, జ్వరాలంటూ ఇబ్బంది పడతా రని మన భయం. వాళ్లకేమో నీళ్లలో ఆడటమంటే సరదా. అలాగని ఇంట్లోకూర్చొని ఆడుకోమంటే బోర్ అనేస్తుంటారు. అలాంటప్పుడు ఈ మార్గాల్ని అనుసరించేయండి.



▸ ఎంత నచ్చి కొనుక్కున్నా ఒకే బొమ్మలతో రోజూ కూర్చొని ఆడమంటే వాళ్లకి మాత్రం ఏం ఉత్సాహముంటుంది? కాబట్టి, ఎక్కువసేపు కూర్చోబెట్టే ఆటలపై దృష్టిపెట్టండి. ఒక డబ్బాలో కొన్ని పదాలను రాసి చిన్న చీటిలుగా చేయండి. డ్యాన్స్, ఎక్సర్‌సైజ్, ఆలోచనకు పదునుపెట్టే ఏదైనా పని చేయడం, పొడుపు కథలు.. ఇలా భిన్న అంశాలకు ప్రాధాన్యమివ్వండి. వ్యాయామం, బుర్రకు పదును, చదవడం.. ఇలా బోలెదు విషయాలకు చోటిచ్చినట్టవుతుంది. అయితే మీరూ భాగస్వాముల వ్వడం తప్పనిసరి.

▸ జిగ్‌సా పజిల్స్.. ఒక ఫొటో లేదా పెయింట్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి ఉంటుంది. వాటన్నిటినీ ఒకచోట చేరిస్తే కానీ దాని అందం తెలీదు. సమయం తీసుకోవడమే కాదు. బోలెడు విషయాల్నీ నేర్పిస్తుంది. పూర్తిచేయడానికి ఏకాగ్రత, ఓపిక నిశిత పరిశీలన వంటి ఎన్నో లక్షణాలు కావాలి. అవన్నీ అలవడతాయి. మీరూ ఓ చేయి వేస్తే.. ఇంకాస్త ఉత్సాహంగా పూర్తిచేస్తారు.

▸ బొమ్మలతో కూడిన పజిల్స్ దొరుకుతున్నాయి. బొమ్మకు తగ్గ స్పెల్లింగ్ చేర్చడం, రంగులు వేయడం లాంటి భిన్న రకాలను ఎంచుకుంటే సరి. ఇద్దరు ముగ్గురుండి కలిసి పూర్తిచేస్తే బోలెడు కాలక్షేపం పైగా ఆలోచనతోపాటు భావప్రకటన నైపుణ్యాలూ మెరుగుపడ తాయి.

▸ రంగు రంగుల క్లేని తెచ్చి నచ్చిన వాటిని రూపొం దించమనండి. లేదూ మీరే పిండిలో రంగులు కలిపిచ్చినా సరే. ఆ చిన్న మెదళ్లలో ఎంత సృజనాత్మకత ఉందో తెలుస్తుంది. వాళ్లకు తెలియలేదా.. మీరే ఫలానా నువ్వు, పండు, జంతువును చేయమని చెప్పండి. ఉత్సాహంగా చేస్తేస్తారు. మీరూ వాళ్లతో పోటీపడి చేస్తే ఇంకా మంచిది. అయితే రసాయన రహితమైన వాటిని ఎంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు.

**చెలి చిట్కా**



మురుకులు కరకర లాడుతూ రుచిగా ఉండాలంటే.. శనగ పప్పు మర పట్టించే ముందు దోరగా వేయించండి. ❑

# పొట్ట తగ్గాలంటే..

కొందరు మహిళలకి పిల్లలు పుట్టాక పొట్ట రావడం చూస్తుంటాం. దెంతో భారంగా ఉంటుంది. దీని వల్ల అందం తగ్గుతోందని బాధ ఒక పక్కా.. చూపేవాళ్లు ఏమనుకుంటోరో అనిపించే న్యూనత మరో పక్క. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకపోయింది? అయితే దండ యోగా చేసి చూడండి, తప్పకుండా ఫలితం ఉంటుంది. పొట్ట, పిరుదుల దగ్గరున్న కొవ్వు తగ్గడానికి ఈ సాధన చేయండి.



కింద కూర్చుని మోకాళ్ల కింది భాగంలో కర్రను ఉంచి చేతులతో పట్టుకోవాలి. కాళ్లను కాస్త పైకి లేపాలి. మొదట మోకాళ్ల జాయింట్ల దగ్గర కాస్త దగ్గరగా మడిచి కాళ్లను కొంచెం ముందుకు జాపాలి. అనక కర్రను ఊతంగా పట్టుకుని మోకాళ్లను వెనక్కి తీసుకురావాలి. ఇందులో పాదాలను కింద పెట్టకూడదు. శరీర బరువంతా పిరుదుల మీదే ఉంచాలి. కర్ర సాయంతో మోకాళ్లను మెల్లగా ముందుకి. వెనక్కి జరుపుతుండాలి. ఇది కొంచెం నౌకాసనాన్ని తలపిస్తుంది. కర్ర వాడటం వల్ల ఎక్కువసార్లు చేయగలుగుతాం. పిరుదుల మీద బరువు మోపుతూ సాధన చేస్తాం కనుక పొట్ట, పిరుదుల వద్ద పేరుకున్న కొవ్వు వేగంగా కరిగిపోతుంది. ఈ యోగసాధనతో పదిహేను రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. ❑

# తలనొప్పిని తరిమేయండి ..

నిద్రలేమి, పిల్లల కోసమంటూ మధ్యలో లేస్తుండటం, ఉద్యోగినులైతే అదనంగా తెర సమయం, కనిపించని ఒత్తిడి.. ఎన్ని కారణాలో తలనొప్పికి! అందుకే మనలో చాలామందిలో ఈ సమస్య తరచూ కనిపిస్తుంటుంది. త్వరగా తగ్గించుకోవాలా? ఈ చిట్కాలు ప్రయత్నించేయండి.



▸ పనిలో బాగా నిమగ్నమైతే కళ్లు రెప్పకొట్టడం మర్చిపోతుం టాం. ముఖ్యంగా స్క్రీన్‌ని చూసేప్పుడు ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. కళ్లు పొడిబారి తలనొప్పికి దారి తీస్తాయి. కళ్లు మూసుకొని కనుగుడ్లను గుండ్రంగా క్లాక్, యాంటీ క్లాక్ పద్ధతిలో తిప్పాలి. తర్వాత రెంటినీ ఒక దగ్గరికి తీసుకురావడం నలు మూలలకీ తీసుకెళ్లడం లాంటి వ్యాయామాలు చేస్తే త్వరగా ఉపశమనం ఉంటుంది.

▸ కళ్లు మూసుకుని నుదుటి మీద నుంచి పక్కల వరకు మృదువుగా మసాజ్ చేసుకుంటే సరి. మజిల్ టెన్షన్ వల్ల వచ్చిందైతే ఈ మర్దనాతో దూరమవుతుంది.

▸ చాలాసార్లు వేడివేడి టీ లేదా కాఫీ తాగుతుంటాం కదా! ఏదైనా చల్లటి వస్తువునో, చన్నీటిలో ముంచి తీసిన కర్చీఫ్‌నో నుదుటి మీద పెట్టుకొని అలా కొద్దిసేపు కళ్లు మూసుకోండి. దెబ్బకు నొప్పి దూరమవుతుంది. బియ్యాన్ని వస్త్రంలో చుట్టి వేడి చేసి కాపడంలా పెట్టుకున్నా ఫలితం ఉంటుంది.

▸ సువాసనలూ కొన్నిసార్లు తలనొప్పిని దూరం చేస్తాయి. నొప్పి అనిపించినప్పుడు వాటి వాసన చూస్తే ఒత్తిడి దూరమై ఉపశమనం కలుగుతుంది. అల్లం లేదా చామంతి వంటి పూల టీలను తాగినా త్వరిత ప్రయాజనం కలుగుతుంది.

▸ ఒంట్లో నీటిశాతం తగ్గినా ఈ సమస్యకు దారితీస్తుందట. అలాంటప్పుడు కొబ్బరినీళ్లు కానీ గ్లూకోజ్ కలిపిన నీళ్లను కానీ తాగిచూడండి. పనిఒత్తిడి, ఆందోళన వల్ల వచ్చిన నొప్పి అయితే నెమ్మదిగా ఊపిరి పీల్చి వదలడం లాంటివి చేస్తే తగ్గిపోతుంది. రోజులో కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవడమూ తప్పనిసరే. ❑

# మూత్రపిండాల శుభ్రత కోసం..

**మూత్రపిండాలు శుభ్రపడాలంటే** కొత్తిమీరతో ఇంట్లోనే ఇలా చేస్తే..

ఏళ్ల తరబడి మన మూత్రపిండాలు నీరంతరంగా రక్తాన్ని వడగడుతూ, ఉప్పు, విషాలు, మలినాలను తొలగిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో మూత్రపిండాల పనితీరు కొంత మేరకు కుంటుపడుతూ ఉంటుంది. ఈ పరిస్థితిని సరిదిద్దాలంటే మూత్రపిండాలను శుభ్రం చేసుకోవాలి. ఇందుకోసం..

ఒక కొత్తిమీర కట్టను తీసుకుని, ఆకులను శుభ్రంగా నీళ్లతో కడగాలి. తర్వాత సన్నగా తరిగి, గిన్నెడు నీళ్లలో వేసి, 10 నిమిషాల పాటు మరిగించాలి. చల్లారిన తర్వాత వడగట్టి సీసాలో నింపి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. ఈ నీటిని ప్రతి రోజూ తాగుతూ ఉంటే, మూత్రపిండాలు శుభ్రపడతాయి. ఫలితంగా శరీరంలో చోటుచేసుకునే మార్పును ప్రత్యక్షంగా గ్రహించవచ్చు. శరీరం తేలికవడంతోపాటు, చలాకీగా తయారవుతుంది. మలబద్ధకం వదిలిపోతుంది. పేగుల కదలికలు మెరుగవుతాయి. ❑



# వన్డే ప్రపంచ కప్‌లో సంచలనం!



## డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను ఓడించిన పసికూన అఫ్ఘానిస్థాన్

## 69 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అఫ్ఘాన్

## అఫ్ఘాన్ 284 పరుగులు చేయగా.. ఇంగ్లాంగ్ 215 పరుగులకు ఆలౌట్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచకప్–2023లో సంచలనం నమోదయింది. 2019 డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను పసికూన ఆఫ్ఘనిస్తాన్ ఓడించింది. 69 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘన్ మట్టికరిపించింది. న్యూఢిల్లీ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్‌ను ఓడించింది. న్యూఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన ఆఫ్ఘనిస్తాన్ మొదట బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఆఫ్ఘన్ 49.5 ఓవర్లకు 284 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తరువాత 285 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలోనే కేవలం 215 పరుగులకే కుప్పకూలింది. దీంతో 69 పరుగులతో పసికూన ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘన్ ఓడించడంతో పాయింట్ల పట్టికలో ఇంగాండ్‌తో సమానంగా చేరింది. అయితే రన్‌రేట్‌లో ఇంగ్లాండ్ కంటే ఆఫ్ఘనిస్తానే ముందుండటం విశేషం. అలాగే ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘనిస్తాన్ ఓడించడంతో ఇప్పటి వరకు పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఆస్ట్రేలియా చివరి స్థానం(10వ స్థానం)కు పడిపోయింది. ఆస్ట్రేలియా గత వరల్డ్ కప్ టోర్నమెంట్లలో 5 సార్లు ప్రపంచ విజేతగా నిలిచింది. కానీ ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌ల వరకు పాయింట్లను పరిగణలోకి తీసుకుంటే ఆసీస్ చివరిస్థానానికి పడిపోయింది. 2015లో వరల్డ్ కప్ ద్వారా ఆరంగేట్రం చేసిన ఆఫ్ఘనిస్తాన్ ఆ ఎడిషన్‌లో 6 మ్యాచ్‌లు ఆడగా.. అందులో కేవలం ఒక్క మ్యాచ్‌లోనే గెలిచింది. ఆ తరువాత 2019 వరల్డ్ కప్‌లో 9 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క మ్యాచ్ కూడా గెలవని ఆఫ్ఘన్ .. ఇప్పుడు 2019 ప్రపంచ విజేతగా ఉన్న ఇంగ్లాండ్‌ను ఓడించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ రహ్మనుల్లా గుర్బాజ్ 80(57 బంతుల్లో.. 8ఫోర్లు, 4 సిక్సర్లు) ఇక్రమ్ అలీఃల్ 58(66 బంతులు), ఇబ్రహీం జద్రాన్(28), రషీద్ ఖాన్(23) ముజీబ్ ఉర్ రెహ్మాన్(28) రాణించడంతో 49.5 ఓవర్లలో 284 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ 4 వికెట్లు, మార్క్ వుడ్ 2 వికెట్లు, రీస్ టాప్లే ఒక వికెట్, జో రూట్ ఒక వికేట్ తీశారు. ఇక 285 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలోనే 215 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇంగ్లాండ్ ఇన్సింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 66 మినహా మిగతా ఆటగాళ్లు రాణించకపోవడంతో ఇంగ్లాండ్ ఓటమి పాలైంది. హ్యారీ బ్రూక్ తరువాత మలాన్ 32, ఆదిల్ రషీద్ 20, మార్క్‌వుడ్ 18, జో రూట్ 11, సామ్ కర్రన్ 10, లివింగ్ స్టోన్ 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్ చేయ గలిగారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో ముజీబ్ ఉర్ రెహ్మాన్ 3 వికెట్లు తీయగా, రషీద్ 3, నబీ 2, నవీన్ ఉల్ హక్ ఒకటి, ఫజల్ హక్ ఫారూఖీ ఒక వికెట్ తీసి ఇంగ్లాండ్‌ను 215 పరుగులకే ఆలౌట్ చేశారు.

# వన్డే ప్రపంచకప్‌లో రికార్డుల మోత



**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో రికార్డుల మోత మోగుతుంది. పరుగుల వరద పారుతోంది. సెంచరీల జోరు కొనసాగుతోంది. వికెట్ల వేట హోరెత్తిస్తోంది. ఈ మెగా టోర్నీ ఇప్పుడు కొత్త రికార్డులకు వేదికగా నిలుస్తోంది.ప్రపంచకప్ ఆరంభమై పదిరోజులు గడిచింది. 12 మ్యాచ్‌లు మాత్రమే పూర్తయ్యాయి. కాని రికార్డులు మాత్రం ఊహించని స్థాయిలో బద్దలవుతున్నాయి. ఆరంభ మ్యాచ్ మొదలు భారత్–పాక్ పోరువరకు దాదాపు అన్ని మ్యాచ్‌ల్లో ఏదో ఒక కొత్త రికార్డు నమోదైందనే చెప్పాలి. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక స్కోరు, అత్యధిక ఛేదన రికార్డులు ఇప్పటికే ఆవిష్కృతమయ్యాయి.

ఈ మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లో 2019 ఛాంపియన్ ఇంగ్లాడ్‌తో అప్పటి రన్నరప్‌న్యూజిలాండ్ తలపడింది. మొదట ఇంగ్లాండ్ 282/9 స్కోరుకే పరిమితమైంది. అయితే ఆ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లందరూ రెండంకెల స్కోరు సాధించారు. వన్డే చరిత్రలోనే ఓ ఇన్నింగ్స్‌లో 11 మంది ఆటగాళ్ల రెండంకెల స్కోర్లు చేయడం ఇదే తిఒలిసారి. ఛేదనలో కాన్వే, రచిన్ శతకాలతో చెలరేడంతో న్యూజిలాండ్ అలవోకగా విజయాన్ని అందుకుంది. అయితే ఈక్రమంలో అభేద్యమైన రెండో వికెట్‌కు 273 పరుగులు జోడించిన కాన్వేనరచిన్ నరపపంచకప్ చరిత్రలో న్యూజిలాండ్ తరఫున ఏ వికెట్‌కైనా అత్యుత్తమ భాగస్వామ్యం నమోదు చేశారు. అలాగే రచిన్ ప్రపంచకప్ ఆరంగేట్రంలో శతకం సాధించిన అతిప్ని వయస్సుడిగా కివీస్ ఆటగాడిగా నిలిచాడు. అంతే కాకుండా 82 బంతుల్లోనే సెంచరీ చేసిన అతను న్యూజిలాండ్ తరఫున ప్రపంచకప్‌లో అత్యంత వేగంగా శతకం చేసిన ఆటగాడిగానూ చరిత్ర సృష్టించాడు. అనంతరం శ్రీలంకపై దక్షిణాఫ్రికా కొత్త చరిత్ర సృష్టించింది. ఆ జట్టులో డికాక్, వాండర్‌డసెన్, మార్‌క్రమ్ సెంచరీలు బాదడంతో ఆ జట్టు ఏకంగా 428/5 స్కోరు చేసింది. ప్రపంచకప్ చరిత్రలోనే ఓ జట్టు చేసిన అత్యధిక స్కోరు ఇదే. అలాగే ఈ మెగా టోర్నీ చరిత్రలో ఒకే ఇనినంగ్స్‌లో మూడు శతకాలు నమోదు చేయడం కూడా ఇదే మొదటలిసారి. 49 బంతుల్లోనే సెంచరీ అందుకుననన మార్‌క్రమ్ ప్రపంచకప్‌ల్లో అత్యంత వేగవంతమైన శతకం రికార్డును ఖాతాలో వేసుకున్నాడు.

ఈ ప్రపంచకప్‌లో ఇప్పటివరకూ టీమ్ ఇండియా ఆటగాళ్లు కూడా కొన్ని రికార్డులు తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ టోర్నీలో ఆస్ట్రేలియాతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడింది అయితే ఈ మ్యాచ్‌లో వద్దనుకునే ఓ రికార్డును భారత్ సాధించింది. ఓ వన్డే మ్యాచ్‌లో భారత టాప్–4 ఆటగాళ్లలో ముగ్గు డకౌట్ కావడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో ఈషాన్, రోహిత్, శ్రేయస్ సున్నాకే వెనుదిగిన సంగతి తెలిసిందే. ఇక ఈ మ్యాచ్‌లోనే ఆసీస్ ఓపెనర్ వార్నర్.. ప్రపంచకప్‌లో తక్కువ ఇన్నింగ్స్ (19)ల్లో వెయ్యి పరుగులు సాధించిన ఆటగాడిగా సచిన్, డివిలియర్స్‌ను వెనక్కి నెట్టాడు. మరో వైపు పేసర్ స్టార్క్ ప్రంచకప్‌ల్లో తక్కువ ఇనినంగ్స్ (19)ల్లో 50 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇక అఫ్ఘాన్‌పై భారీ విజయంతో పాటు కొన్ని రికార్డులను భారత్ ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన రోహిత్‌శర్మ.. ప్రపంచకప్‌ల్లో అత్యధిక శతకాలు (7) చేసిన ఆటగాడిగా సచిన్ (6)ను వెనక్కి నెట్టాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా క్రిస్‌గెల్ (553)నూ రోహిత్ అధిగమించాడు.ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ (63 బంతుల్లో) రికార్డునూ సొంతం చేసుకున్నాడు. అలాగే ప్రపంచకప్‌ల్లో తక్కువ ఇన్నింగ్స్ (19)లోనే వెయ్యి పరుగులు పూర్తిచేసిన ఆటగాడిగా వార్నర్ సరసన రోహిత్ నిలిచాడు. ఇక పాక్‌తో జరిగిన మ్యాచ్‌తో వన్డేల్లో 300కు పైగా సిక్సర్లు కొట్టిన తొలి భారత బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. 157 వికెట్లతో ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్‌గా కుల్‌దీప్ ఘనత సాధించాడు. ఈ ప్రపంచకప్‌లో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో న్యూజిలాండ్ మ్యాచ్‌లో కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంటర్న్ ఓ రికార్డు అందుకున్నాడు. ఉప్పల్ స్టేడియంలో వన్డేలో అయిదు వికెట్లు తీసిన తలి బౌలర్‌గా లినిచాడు. ఇదే వేదికలో జరిగిన శ్రీలంక–పాక్ పోరులోనూ లంకపై పాక్ 345 పరుగుల ఛేదనతో ఐర్లాండ్ నెలకొల్పిన రికార్డును పాక్ తిరగరాసింది. ఈ మ్యాచ్‌లో శతకం చేసిన అబ్దుల్లా షఫీక్ ప్రపంచక్ ఆరంగేట్రం మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి పాక్ ఆటగాడిగా నిలిచాడు. ఇలా ఇపనపటికే ఎన్నో రికార్డులు బద్దలయ్యాయి.

# అప్పుడు నా బౌలింగ్ అర్థం చేసుకోవడం వారికి కష్టమే: కుల్‌దీప్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్ వేదికగా పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బౌలర్లకు సహకారం లభించలేదని.. 270 పరుగులైనా చేజ్ చేసేందుకు అవకాశం ఉందని భారత క్రికెటర్ కుల్‌దీప్ యాదవ్ తెలిపాడు. పాకిస్థాన్‌పై ఒకే ఓవర్‌లో రెండు కీలక వికెట్లు పడగొట్టిన కుల్‌దీప్ ఈ ప్రపంచకప్‌లో అద్భుత బౌలింగ్‌తో అలరిస్తున్నాడు. అతడిబౌలింగ్‌లో స్వీప్‌షాట్లకు యత్నించి మరీ బ్యాటర్లు పెవిలియన్‌కు చేరడం గమనార్హం. పాక్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్ కూడా ఇలానే స్వీప్ షాట్ కొట్టేందుకు యత్నించి బౌల్డయ్యాడు. ఇఫ్తికార్‌ను ఔట్ చేసేందుకు ఏదైనా ప్లాన్ చేశారు? అనే నరపశ్నకు కుల్‌దీప్ ఆసక్తిర సమాధానం ఇచ్చాడు. 'ఇఫ్తికార్ కోసం ఎలాంటి ప్రణాళికలు వేయలేదు. లెగ్ స్టంప్ మీదుగా బంతిని విసరాలని ప్రయత్నించా. అయితే గూగ్లీ పడింది. కానీ కాస్త దూరంగా పడిందనిపించింది. ఇలాంటి ఆల్‌ను స్వీప్ చేయాలంటే చాలా కష్టం. అయితే, ఇఫ్తికార్ వికెట్ లక్కీగా వచ్చింది. దీంతో మిగతా వారిపై ఒత్తిడి పెరిగిపోయింది. నా చేతి నుంచి బంతి విడుదలయ్యేటప్పుడు బ్యాటర్లు అర్థం చేసుకోవడం కష్టం. దానిని మామూలు షాట్‌గా ఆడదామా? స్వీప్ షాట్ కొడదామా? అనే సందిగ్ధత కలుగుతుంది. స్వీప్ షాట్‌కు నరపయత్నిస్తున్నారంటే వారికి ఆ షాట్ తెలిసి ఉంటుంది. అయితే ఎక్స్‌ట్రా బౌన్స్ అయిన బంతిని ఆడేందుకు వారు ఛాన్స్ తీసుకోరు. ఇదే విషయంపై నేను కెప్టెన్‌తో మాట్లాడా. అప్పుడే రెండు వికెట్లు ఒకే ఓవర్‌లో వచ్చాయి. సిరాజ్ బౌలింగ్‌లో బాబర్ వికెట్ రావడమే టర్నింగ్ పాయింట్. ఆ తర్వాత ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడంతో వారు కోలుకోలేకపోయారు. అయితే, ఇంత స్కోరుకే పరిమితంచేయాలని అనుకోలేదు. పిచ్‌ను బట్టి 270 పరుగులైనా ఛేదించవచ్చు. సింగిల్స్ చాలా సులువుగా వస్తాయి. వికెట్ తీయడమే చాలా కష్టం. ఫుల్లర్ డెలివరీలతో బ్యాటర్లు సులభంగా బౌండరీలు కొట్టేయగలరు. దీంతో లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశాం. మరీ ఎక్కువగా సీమ్‌కైనా, స్పిన్‌కైనా పిచ్ సహకారం లభిహించలేదు. అయితే, సింగిల్స్‌ను కట్టడి చేయడంతో ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెరిగిపోయింది. ఆ తర్వాత వికెట్లు వాటంతటవే వచ్చేశాయి' అని కుల్‌దీప్ తెలిపాడు.

# మా ఓటమికి అదే కారణం: బాబర్ ఆజం

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ టోర్నీలో పాకిస్థాన్‌కు మరోసారి టీమిండియా చేతిలో పరాభవం ఎదురైంది. ఈ ఐసిసి ఈవెంట్ చరిత్రలో చిరకాల నరపత్యర్థిపై గెలవాలన్న పాక్ ఇంకోసారి భంగపాటుకు గురైంది. భారత్ వేదికగా పటిష్ట రోహిత్ సేన ముందు బాబర్ ఆజం బృందం తలవంచక తప్పలేదు. ఈ నేపథ్యంలో ఓటమిపై స్పందించిన పాక్ కెప్టెన్ బాబర్ ఆజం స్పందిస్తూ మాకు శుభారంభమే లభించింది. నేను,ఇమామ్ కలిసి మెరుగైనభాగస్వామ్యం నమోదు చేశాం.ఇక రిజ్వాన్, నేనూ నార్మల్‌గా ఆడాలనుకున్నాం. కానీ అకస్మాత్తుగా మా బ్యాంటింగ్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. సరైన రీతిలో ఇన్నింగ్స్ ముగించలేక పోయాం. మేము ఇన్నింగ్స్ మొదలెట్టిన తీరుకు కనీసం 280–290 పరుగులు స్కోరు చేసేవాళ్లం. కొత్త బంతితో మా బౌలర్లు స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయారు అని పరాజయానికి కారణాలు విశ్లేషించారు. ఇక టీమిండియా సారథి అద్భుత రీతిలో బ్యాంగ్ చేశాడననన బాబర్.. సూపర్ ఇన్నింగ్స్ ఆడాడంటూ హిట్‌మ్యాన్‌ను ప్రశంసించాడు. కాగా ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజం 50 పరుగులు పూర్తిచేసుకోగానే సిరాజ్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు.

# ఇన్వెస్టర్ల కోసం 'ఫ్రేమ్‌వర్క్'ను తీసుకొచ్చిన సెబి

**ముంబై, అక్టోబరు 15:** జీవిత బీమా పథకాలు, ఎఫ్‌డి పెట్టుబడులు, షేర్ మార్కెట్లో పెట్టుబడులు ఇవన్నీ మన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం పెడుతూ ఉంటారు. అయితే ఈ పెట్టుబడుల నిర్వహణ, విత్‌డ్రా వంటి ఖాతాదారుడు బతికి ఉన్నంత వరకూ పర్లేదు కానీ, అనుకోని పరిస్థితుల్లో ఖాతాదారుడు మరణిస్తే వాటిని



ఉపసంహరించుకోవడం కష్టంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సెబి కెవైసి రిజిస్ట్రేషన్ ఏజెన్సీ ద్వారా పెట్టుబడిదారుడి మరణాన్ని నివేదించడానికి ఒక యంత్రాంగాన్ని ప్రవేశ పెట్టింది. కొత్త ఫ్రేమ్ వర్క్ జనవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి సహజ వ్యక్తులు అయిన పెట్టుబడిదారులు లేదా ఖాతాదారులతో ఇంటర్‌ఫేస్‌లను కలిగి ఉన్న నియంత్రిత సంస్థలు, సమోదిత మధ్యవర్తుల బాధ్యతలతో సహా కార్యాచరణ నిబంధనలను ఉంచింది. పెట్టుబడిదారుడి మరణాన్ని మరణించిన పెట్టుబడిదారుడి మరణ ధ్రువీకరణ పత్రం, పాన్‌తో పాటు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి ఏజెన్సీలకు నివేదించాలి. సెబి యొక్క తాజా నిబంధనల ప్రకారం పెట్టుబడిదారుడి మరణాన్ని జాయింట్ అకౌంట్ హోల్డర్లు, నామినీలు, న్యాయ ప్రతినిధి, కుటుంబసభ్యులు నివేదించవచ్చు. పెట్టుబడిదారుడి మరణం గురించి సమాచారం అందుకున్న తర్వాత సంబంధిత మధ్యవర్తి నోటిఫైయర్ లేదా నామినీ నుంచి పాన్‌తో పాటు మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ మోడ్ ద్వారా మరణ ధ్రువీకరణ పత్రాన్ని ధ్రువీకరించాలి. సంబంధిత మధ్యవర్తి నోటిఫైయర్ లేదా నామినీ నుంచి పెట్టుబడిదారుడి మరణం గురించి సమాచారాన్ని స్వీకరించిన తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం పొందే స్థితిలో లేకుంటే మరణించిన పెట్టుబడిదారుడికి సంబంధించి కెవైసి స్థితి ఫ్లాగ్ చేశారని, అది నామినీకి తెలియ చేయాలి. మరణ ధ్రువీకరణ పత్రం ధ్రువీకరణ తర్వాత కెఆర్ఎ కెవైసి రికార్డ్‌ను సిస్టమ్‌లో 'శాశ్వతంగా బ్లాక్ చేస్తుంది. అలాగే ఈ అప్ డేట్‌ను అన్ని లింక్ చేసిన మధ్యవర్తులకు తెలియ చేస్తుంది. కెఆర్ఎ బ్లాకింగ్‌కు సంబంధించిన ధ్రువీకరణ పొందాక అదే రోజున మరణించిన పెట్టుబడిదారుడి ఫోలియో ఖాతాలోని అన్ని డెబిట్ లావాదేవీల ను బ్లాక్ చేయాలి. షేర్ల బదలీ ప్రక్రియ గురించి కుటుంబ సభ్యుడు లేదా నామినీ ఏదైనా ఇతర నోటిఫైయర్‌కు 5రోజుల పాటు తెలియ చేస్తుంది. మరణ ధ్రువీకరణ పత్రం సమర్పణలో ఆలస్యమైతే సంబంధిత మధ్యవర్తి, సమా చారానికి సంబం ధించిన తదుపరి పని దినం నాటికి కెఆర్ఎ సిస్టమ్‌లో కెవైసి సవరణ అభ్యర్థనను సమర్పించాలి. పెట్టుబడిదారుడి మరణంపై సమాచారం స్వీకరించబడింది. నిర్ధారణ వేచి ఉంది అని వస్తుంది. తాజా సెబి సర్క్యులర్ ప్రకారం భౌతిక రూపంలో సెక్యూరిటీలను కలిగిఉన్న తమ పెట్టుబడిదారులకు అలాంటి కేంద్రీకృత యంత్రాంగానికి ప్రయోజనకరమైన ప్రాప్యతను అందించాలనుకునే లిస్టెడ్ కంపెనీలు తమ ఆర్‌టిఎల ద్వారా కెఆర్ఎతో కెనెక్టివిటీని ఏర్పాటు చేసుకోవచ్చు.

# మూడింతల రాబడినిచ్చిన 'ఫండ్స్'

**ముంబై, అక్టోబరు 15:** ప్రస్తుత కాలంలో చాలామంది స్టాక్ మార్కెట్‌లో తమ డబ్బును ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నప్పటికీ భయంతో వెనకడుగువేస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మ్యూచువల్ ఫండ్స్ ఎంచుకుంటున్నారు. చిన్న ఇన్వెస్టర్లు కూడా సిప్ రూపంలో పొదుపుకు అలవాటు పడుతున్నారు. పిల్లల చదువులు, సొంతింటి కల, వివాహం లేదా ఇతర అవసరాలకు డబ్బును దాచుకుంటున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చుల కారణంగా పిల్లల భవిష్యత్తు కోసం చాలా మంది మంచి ఫండ్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎస్‌బిఐ మాగ్నమ్ చిల్డ్రన్స్ బెనిఫిట్ ఫండ్ మూడేళ్లలోనే 3 రెట్లు రాబడిని అందించింది. ఇది లాక్ ఇన్ పిరియడ్ కలిగి ఉంటుంది. కనిష్టంగా 5 యేళ్లు దీనికి లాక్ ఇన్ పిరియడ్ ఉంటుంది. దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు మంచి రాబడులను అందించేందుకు ఫండ్ మొత్తాన్ని ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో పెట్టుబడి పెడుతోంది. దీని ఎక్స్‌పెన్స్ రేషియో డైరెక్ట్ ప్లాన్ కింద 0.94 శాతంగా ఉంది. యేడాదిలోపు ఫండ్ నుంచి నిష్క్రమిస్తే 3 శాతం ఎగ్జిట్ లోడ్ చెల్లించాల్సి





ఉంటుంది. ఎవరైనా ఇన్వెస్టర్ దీనిలో అత్యల్పంగా రూ.500 నుంచి తన సిప్‌ని ప్లాన్ చేసుకోవచ్చు. ఆగస్టు 31, 2023 నాటికి ఫండ్ కింద ఎసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ రూపంలో రూ.1,182.26 కోట్లను నిర్వహిస్తున్నారు. ఈ స్కీమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, కెమికల్, ఎఫ్ఎంసిజి, వాటి రంగాల్లో 29 కంపెనీల్లో పెట్టుబడులను కలిగి ఉంది. అలాగే 0.85శాతం డెట్ కింద ఇన్వెస్ట్ చేసింది. 16.28శాతం ఇతర అసెట్ క్లాస్‌లలో పెట్టుబడి పెట్టబడింది. ఫండ్ పనితీరును గమనిస్తే 29 సెప్టెంబరు 2020న స్కీమ్ ప్రారంభమైనప్పుడు ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ.10 లక్షలు పెట్టుబడిగా పెట్టినట్లయితే, ప్రస్తుతం దాని విలువ రూ.30.10 లక్షలుగా ఉంది. అలాగే సిప్ ద్వారా నెలకు రూ.10వేల పెట్టుబడి పెట్టిన వ్యక్తి మొత్తం రూ.3.60 లక్షల పెట్టుబడితో మూడేళ్లలో రూ.5.41 లక్షలు పొందేవారు.

# బ్యాంకు లాకర్‌లో ఇవి పెట్టడం నిషేధం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** మనలో చాలా మంది బ్యాంకు లాకర్లను వినియోగిస్తుంటారు. విలువైన బంగారం వస్తువులు, డాక్యుమెంట్ల కోసం ఎక్కువ మంది వీటిని తీసుకుంటూ ఉంటారు. కొందరు కరెన్సీ నోట్ల కట్టలను కూడా ఉంచుతారు. లాకర్ నిబంధనలను ఆర్‌బిఐ ఇటీవల సవరించింది. ఈ మేరకు కస్టమర్లతో నూతన లాకర్ ఒప్పందం చేసుకోవాలంటూ 2023 డిసెంబరు 31 వరకు గడువు ఇచ్చింది. చట్టబద్ధమైన వాటి నిల్వ కోసమే బ్యాంకు లాకర్ వినియోగించుకోవాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అందుకని లాకర్ వినియోగదారులు, నిబంధనల మేరకే నడుచుకోవాలి. నిబంధనల ప్రకారం, ఆభరణాలు, డాక్యుమెంట్లను లాకర్లలో పెట్టుకోవచ్చు. కానీ నగదును ఉంచకూడదు. అలాగే ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ వంటి వాటిని కూడా లాకర్లలో పెట్టకూడదు. లాకర్‌లో పెట్టడానికి అనుమతి ఉన్నవి కూడా జాగ్రత్తగా పదిల పరచుకోవాలని లాకర్ నిబంధనలు సూచిస్తున్నాయి. డాక్యుమెంట్లు అయితే లామినేట్ చేసి పెట్టుకోవాలి. జ్యుయెల్లరీ అయితే ప్లాస్టిక్ లేదా మెటల్ బ్యాక్సుల్లో పెట్టి ఉంచుకోవచ్చు. లాకర్‌లో ఉంచినవాటికి నష్టం ఏర్పడితే అన్ని సందర్భాల్లోనూ బాధ్యత బ్యాంకులపై వేయడానికి కుదరదు.



బ్యాంకు నిర్లక్ష్యం, ఉద్యోగుల మోసం వల్ల నష్టం ఏర్పడితే పరిహారం పొందొచ్చు. దోపిడీ, అగ్ని ప్రమాదాల వంటి వాటి కారణంగా లాకర్‌లో ఉంచిన వాటికి నష్టం జరిగితే పరిహారం పొందొచ్చు.

# వాణిజ్యం

# ఫ్యూయల్ క్రెడిట్ కార్డుతో డబ్బు ఆదా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఈ రోజుల్లో చాలా మంది ఉద్యోగులు చేస్తున్న తరుణంలో తమ బ్యాంకుల నుంచి క్రెడిట్ కార్డులను పొందుతున్నారు. వీటి ద్వారా బహుమతులు, తగ్గింపులను పొందుతున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది ఇంధన భారాన్ని తగ్గించుకునేందుకు ఫ్యూయెల్ కార్డులను ఎంపిక చేసుకుంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మారేంత వరకు కార్లు, టూవీలర్లకు తప్పకుండా పెట్రోల్, డీజిల్ కొనుగోలు తప్పనిసరి. అయితే మీరు ఇంధన క్రెడిట్ కార్డుని ఉపయోగించడం ద్వారా కచ్చితంగా ఇంధన ఖర్చులను తగ్గించుకోవచున. ఇవి తగ్గింపులు, ఉత్తేజకరమైన రివార్డులు, ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపులను పొందడంలో వాహనదారులకు సహాయపడతాయి. బిపిసిఎల్, ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం వంటి చమురు కంపెనీలు బ్యాంకుల భాగస్వామ్యంతో ఫ్యూయెల్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. ఫ్యూయల్ క్రెడిట్ కార్డుతో ప్రయాణ బీమా, రోడ్‌సైడ్ అసిస్టెన్స్, హోటల్ స్టే, డైనింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా కస్టమర్లు పొందవచ్చు. ఇంధన క్రెడిట్ కార్డులను పొందడానికి వేర్వేరు బ్యాంకులు వివిధ అర్హత ప్రమాణాలను కలిగి ఉన్నాయి. కాబట్టి ముందుగాబ్యాంకును సంప్రదించి మీరు అర్హులో కాదో తెలుసుకోవడం ఉత్తమం. వీటి ప్రయోజనాలను పరిశీలిస్తే, ఫ్యూయెల్ కార్డులు మీరు ఇంధనాన్ని కొనుగోలు చేసిన ప్రతిసారీ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఉచిత ఇంధనం, గిఫ్ట్ వోచర్‌లు, ట్రావెల్ రివార్డులు, క్యాష్‌బ్యాక్‌తో పాటు మరిన్నింటిని పొందడానికి రీడీమ్ చేయగల రివార్డ్ పాయింట్‌లను అందిస్తాయి. ఈకార్డులు సర్‌ఛార్జ్ మినహాయింపులను కూడా అందిస్తాయి. వీటిలో ప్రతి ఇంధన చెల్లింపులపై ఒకశాతం నుంచి 2.5శాతం వరకు ఆదా చేసుకోవచ్చు. ముందుగా ఆఫర్‌లు,ప్రయోజనాలు, వడ్డీరేటు, ఫీజులు అర్హత ప్రమాణాలను సరిపోల్చడం ఉత్తమ మార్గం.

# ఎన్ఆర్ఐలకు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలు!

**ముంబై, అక్టోబరు 15:** భారతీయ బీమా సంస్థలు ఏదైనా గ్లోబల్ లోకేషన్‌లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు ప్రత్యేక బీమా పథకాలను అందిస్తున్నాయి. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, భారతీయ మూలాల ప్రజలు వారి కుటుంబ అవసరాలను తీర్చడానికి బీమా పథకాలు పొందేందుకు అవకాశం ఇస్తుంది. ఫెమా చట్టం ప్రకారం భారతీయ జీవిత బీమా కంపెనీల్లో బీమా పొందిన వ్యక్తులు భారతదేశంలో నివసించాల్సిన అవసరం ఉండదు. ఎన్ఆర్ఐల కోసం భారతీయ జీవిత బీమా కంపెనీలు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలను పొందేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ పథకాల వల్ల పాలసీ ఫీచర్లతో పాటు ప్రీమియం రేట్లు ఇతర కంపెనీలతో బేరీజు వేయడానికి ఉపయోగపడతాయి. అయితే ఎన్ఆర్ఐ జీవిత బీమా పొందాలంటే వారి ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్యుమెంట్లు బీమా సంస్థకు అందించాల్సి ఉంటుంది. భారతదేశంలోని బీమా సంస్థల ద్వారా బీమా పొందిన ఎన్ఆర్ఐకు ప్రీమియం రేట్లు వారు నివసించే దేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి. ఒక్కోసారి నివసించే దేశాన్ని బట్టి బీమా సంస్థలు పాలసీను కూడా తిరస్కరించే అవకాశం ఉంటుంది. తక్కువ రిస్క్ ఉండే దేశాల్లో నివసించే ఎన్ఆర్ఐలు ఎలాంటి అడ్డంకులు లేకుండా పాలసీను పొందవచ్చు. ప్రమాదకర దేశాలు నిత్యం





రాజకీయ అస్థిరతతో ఉంటాయి. అందువల్ల నివాసితులను ప్రభావితం చేసేలా పౌర సంఘర్షణలతో పాటు హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం ఉంటుంది. ఎన్ఆర్ఐలు భారతీయ బీమా సంస్థల్లో పాలసీను తీసుకుంటే కొన్ని మినహాయింపులను పరిశీలించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా పన్ను మినహాయింపులను సరి చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే బీమా మెచ్యూర్ అయ్యాక పన్ను మినహాయింపుల కారణంగా గణనీయమైన రాబడిని పొందవచ్చు. అయితే ఈ పన్ను మినహాయింపులు వాళ్లు నివసించే దేశానికి అనుగుణంగా ఉంటుంది. ప్రీమియం చెల్లింపులను ఖాతాదారులు విదేశీ కరెన్సీలో లేదా నాన్ రెసిడెంట్ ఆర్డనీరి ఖాతా (ఎన్ఆర్ఒ), నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నెల్ (ఎన్ఆర్ఇ), ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ (ఎఫ్‌సిఎన్ఆర్) ఖాతాలతో సహా వివిధ భారతీయ బ్యాంకు ఖాతాల ద్వారా చేయవచ్చు. ముఖ్యంగా పాలసీ డాక్యుమెంట్లు మనం ప్రీమియాన్నిఎలా చెల్లించాలో నిర్ధారిస్తాయి. బీమా పాలసీ విదేశీ కరెన్సీలో నిర్ణయిస్తే ప్రీమియంలు ఎన్ఆర్ఐ ఖాతా ద్వారా సేకరిస్తారు. అలాగే డెత్ క్లెయిమ్ చేయాలంటే నామినీ పాలసీ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన తుది మెచ్యూరిటీలకు సంబంధించి అవి పేర్కొన్న కరెన్సీలో అందిస్తారు. డెత్ క్లెయిమ్‌కు సంబంధించి పేర్కొన్న అన్ని వివరాలను నామినీ అందించాలి. ముఖ్యంగా ఎన్ఆర్ఐ మరణించిన దేశంలోని భారత రాయబారి కార్యాలయం ధ్రువీకరించిన మరణ ధ్రువీకరణ పత్రం అందించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.